ఫాసిజం నా సంరక్షణాలపై ఆలోచన్స్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

6-2-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 6 పేజీలు: 12 వెల: 6.50

**లక్నో జైలులో 63 మందికి హెచ్ఐవి** 3లో

**హెచ్-4 వీసాదారులకు ఊరటనిచ్చే బిల్లు**






సోమవారం అసెంబ్లీలో ప్రసంగిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

# పరిపాలనలో వికేంద్రీకరణ

- దానికే ప్రభుత్వం కట్టుబడి ఉంది.. • విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం
- వ్యవసాయంలో అనూహ్య సంస్కరణలు • రాష్ట్రవ్యాప్తంగా 10,132 హెల్త్ క్లినిక్‌లు, 1142 పిహెచ్‌సిలు, 53 ఏరియా ఆస్పత్రుల ఏర్పాటు
- అసెంబ్లీ ఉభయసభల ప్రసంగంలో గవర్నర్ నజీర్

**విజయవాడ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి :** పరిపాలన వికేంద్రీకరణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ స్పష్టం చేసారు. జిల్లాలు, డివిజన్‌లు పునర్విభజన ద్వారా పాలన ప్రజల దగ్గరకు తీసుకుని వెళ్లామన్నారు.ప్రభుత్వం ప్రజల సౌలభ్యం కోసమే మార్పులు సంస్కరణలను చేపట్టిందన్నారు.విద్యకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. వైద్యం.వ్యవసాయంలో అనుహ్య మార్పులు చేసిందన్నారు.ఇంటి ముంగిటకు మౌలిక అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు. అసెంబ్లీ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభ మయ్యాయి,ఈ సమావేశాలకు హాజరైన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి, శాసనసభా స్పీకరు తమ్మినేని సీతారామ్, శాసన మండలి చైర్మన్ మోషెన్ రాజులు ఘనస్వాగతం పలికారు.

అనంతరం శాసనసభలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. అబ్దుల్ ప్రసంగం చేస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా సంస్కరణలు. పేద పిల్లలకు గ్లోబల్ ఎడ్యుకేషన్ అందిస్తున్నాం. మనబడి నాడు-నేడు ద్వారా స్కూల్స్ రూపురేఖలు మార్చాం. విద్యారంగంపై రూ.73,417 కోట్లు ఖర్చు చేశాం.

చదువుకు పేదరికం అడ్డుకాకూడదని అమ్మఒడి పథకం తెచ్చాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలే లక్ష్యంగా నాడు-నేడు కార్యక్రమం.విద్యార్థుల ఖాతాల్లో నేరుగా రూ15 వేలు జమ చేస్తున్నాం. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు జగనన్న గోరుముద్ద అమలు చేస్తున్నాం.ఇప్పటి వరకు గోరుముద్దకు రూ.4,417కోట్లు ఖర్చు చేశాం. జగనన్న గోరుముద్ద కోసం ఏటా రూ.1,910కోట్లు ఖర్చు చేస్తున్నాం. జగనన్న విద్యాకానుక కోసం ఇప్పటి వరకు రూ.3,367 కోట్లు ఖర్చు చేశాం. విద్యా సంస్కరణల్లో డిజిటల్ లెర్నింగ్ కీలకమైనది. 8,9 తరగతుల విద్యార్థులకు 9,52,925 ట్యాబ్స్ పంపిణీ చేశాం.వచ్చే ఏడాది జూన్ నుంచి ఒకటో తరగతి నుంచి ఐటీ విధానం.ప్రతీ ఏటా ఒక తరగతికి ఐబీ విధానం పెంచుకుంటూ వెళ్తాం. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా విద్యాబోధన.

విదేశాల్లో చదువుకునే విద్యార్థుల కోసం విదేశీ విద్యాదీవెన పథకం >>3



గవర్నర్ ప్రసంగాన్ని వింటున్న సిఎం జగన్



# హ్యాట్రిక్ ఖాయం

**ఎన్డీయేకు 400, బిజెపికి 370 సీట్లు గ్యారంటీ**

**వెయ్యేళ్ల అభివృద్ధి ప్రణాళిక మూడో టెర్మ్‌లో అందిస్తాం**

**ఆర్థిక శక్తిలో భారత్‌ను మూడో స్థానానికి తెస్తాం**

**లోక్‌సభలో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** భారతీయులు వెయ్యేళ్లు గుర్తుంచుకునేవిధంగా మూడో విడత ఎన్డీయే పాలన కొనసాగిస్తామని ప్రధానిమోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేతీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొన్న ప్రధాని లోక్‌సభలో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో 400 సీట్లు ఎన్డీయేకు ఖాయం అని అన్నారు. ఒక్క భారతీయ జనతాపార్టీకే 370కిపైగా స్థానాలు లభిస్తాయని, అభివృద్ధి అజెండాగా ముందుకు సాగిపోతామని మోడీ అన్నారు. 2014 మధ్యంతర బడ్జెట్‌నాటికి యుపిఎ ప్రభుత్వ హయాంలో దేశం ప్రపంచంలోనే 11వ ర్యాంకులో ఉందని, ఆర్థికవ్యవస్థపరంగారెండో విడత తాముఅధికారంలోకి వచ్చేసరికి ప్రపంచం >>2

**మరో పదేళ్లు విపక్షంలోనే కాంగ్రెస్** 2లో

## 8 దాకా అసెంబ్లీ సమావేశాలు

### బిఎసిలో నిర్ణయం

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం అనంతరం బిఎసి సమావేశం స్పీకరు తమ్మినేని సీతారామ్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి విపక్షాలు హాజరుకాలేదు. సిఎం జగన్ సమావేశానికి హాజరయ్యారు.ఈ సమావేశాల్లో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను 7వ తేదిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టే తీర్మానాలు, ఇతరంశాలపై బిఎసిలో చర్చించారు. సమావేశాలను 8వ తేది వరకు కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు.సభా వ్యవహారాల మంత్రి బుగ్గన,మంత్రు పెద్దిరామచంద్రరెడ్డి. జోగి రమేష్,శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు ఈ సమావేశంలో పాల్గొన్నారు. బిఎసి సమావేశాల అనంతరం శాసనసభలో సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.





సోమవారం అసెంబ్లీ బయట టిడిపి నేతలు ఆందోళన చేస్తున్న దృశ్యం

## మమ్మల్ని అడ్డుకుంటారా?

**పోలీసులకు ఆ హక్కు ఎక్కడిది?**

**ప్రశ్నించిన ఎమ్మెల్యే బాలకృష్ణ**

**ప్లకార్డులతో టిడిపి సభ్యుల ఆందోళన**

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ వెళ్లే సభ్యులను అడ్డుకునే హక్కు ఎక్కడిదని తెలుగుదేశం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ మండిపడ్డారు. సచివాలయం అగ్నిమాపక కేంద్రం వద్ద బైబై జగన్ అంటూ ప్లకార్డులు పట్టుకొని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు నిరసన తెలిపారు. బారికేడ్లు అడ్డుపెట్టి పోలీసులు వారిని అడ్డుకోవడంతో నేతలు వాగ్వాదానికి దిగారు.జాబ్ క్యాలెండర్ విడుదల ఎప్పుడు?,పోలవరం పూర్తి ఎక్కడా? అని నినాదాలు చేసారు.ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ పనైపోయిన వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గురించి చేప్పేందుకు ఏముంటుందని వ్యాఖ్యా నించారు.తమను చూసి సిఎం >>2

## యువతకు 20 లక్షల ఉద్యోగాలు

**అధికారంలోకి రాగానే అమలు చేస్తాం**

**జగన్ ఓ అక్రమార్జునుడు**

**చింతలపూడి సభతో గెలుపు క్లారిటీ**

**'రా కదలిరా' బహిరంగసభలో చంద్రబాబు**



సోమవారం చింతలపూడి సభలో అభిమానులిచ్చిన ఖడ్గంతో చంద్రబాబు

**చింతలపూడి,(లింగపాలెం), ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రాజకీయ బహిరంగ సభలో తనను తాను అర్జునుడుగా పోల్చుకుంటు జరగబోయే ఎన్నికలు యుద్ధంలో తాను అర్జునుడినని చెప్పుకుంటున్నారని అయితే జగన్ అక్రమార్జునుడు తప్ప అర్జునుడుకాదని మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం సాయింత్రం ఏలూరు జిల్లా చింతలపూడిలో జరిగిన రా కదిలి రా బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రజల ఖాతాల్లోకి తాను డబ్బుల వరద కురిసిస్తున్నానని అందువల్ల ప్రజలకు డబ్బులే డబ్బులని జగన్ చేబుతున్నారని కానీ ప్రజలకు ఈ ఐదేళ్లలో అనేక రకాలుగా దెబ్బలే మిగిలాయని యద్దేవా చేసారు. జగన్ మద్యంవల్ల ముప్పై లక్షల మంది అనారోగ్యం పాలయ్యారన్నారు. తొమ్మిదిసార్లు కరెంటు బిల్లులు పెంచారని,నిత్యావసర వస్తువులు దారుణంగా పెరిగాయన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే ఎలిజా గ్రాఫ్ పడిపోయి చీటి చిరిగిపోయిందన్నారు. జనం ఇచ్చే షాక్‌తో దెందులూరి ఎమ్మెల్యే అబ్బాయి చౌదరి తిరిగి అమెరికా పోవాలని చింతమనేనిపై ఆయన పెట్టని కేసులేదన్నారు. కైకులూరి ఎమ్మెల్యే చెరువులు దోపిడిలో నెంబర్ వన్‌గా నిలిచారన్నారు. చింతలపూడి సభ చూసాక తనకు కొండంతబలం వచ్చిందని గెలిచేది తెలుగుదేశం జనసేన అభ్యర్థులే అన్నారు. కోడి కత్తి కేసులోశ్రీను జైలులో వుంటే వివేకాను హత్యచేసినవ్యక్తి రోడ్లుమీద తిరుగుతున్నారన్నారు.రాష్ట్రంలో పులివెందుల మాదిరి పంచాయితీ రాకుండా ప్రజలే కళుల తెరవాలని లేకుంటే రాష్ట్రం మరింత నాశనం కాగలదన్నారు.

66 రోజుల్లో జగన్ పాలన ముగియబోతుందని ఆయనను దింపటానికి జనం సిద్ధంగా వున్నారన్నారు. రాష్ట్రాన్ని 12 లక్షల కోట్ల అప్పుల పాలు చేసారని తిరిగి ఇటుక ఇటుక పేర్చుకుంటు అభివృద్ధి చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సభలో చంద్రబాబు సూపర్ సిక్స్ ప్రణాళికను ప్రకటించారు. చితికిపోయిన కుటుంబాన్ని కాపాడుకోవాలని జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రం యొక్క బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బతీసాడని ఆయన ఓ విధ్వంసకారుడు,అవినీతిపరుడు,సైకో అని చంద్రబాబు ఆరోపించారు.ఆడబిడ్డలకు కల్పించే రాయితీలను వివరించారు. బిసిలకు ప్రత్యేక చట్టం తెస్తామని ఎన్నికలు మ్యానిపెస్టోల్లో బిసిలకోసం పూర్తి ప్రణాళిక అందిస్తామన్నారు. ఆడపిల్లల విద్యకు తెలుగుదేశం ఎన్‌టి.ఆర్ కాలం నుంచి ఎంతో ప్రాధాన్యత ఇస్తూ వచ్చిందని మగపిల్లల కన్నా ఆడపిల్లలు ఎంతోబాగా చదువుతున్నారని అందుకే వరకట్నం పోయి రివర్స్‌కట్నం వచ్చిందని అది నేను ఇచ్చిన ధైర్యమని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఆస్తిలో సమాన హక్కును తెలుగుదేశం కల్పించిందన్నారు. యువతకు ఏటా 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగం కల్పించే బాధ్యత >>2



## జార్ఖండ్‌లో గెలిచిన చంపై సోరెన్

### జెఎంఎంకు 47 మంది మద్దతు

**రాంచి, ఫిబ్రవరి 5:** జార్ఖండ్ సిఎంగా హేమంత్ సోరెన్ రాజీనామా అనంతరం ముఖ్యమంత్రిగా ఎంపికయిన చంపైసోరెన్ అసెంబ్లీలో తన మెజార్టీని నిరూపించుకున్నారు. మొత్తం 81 మంది సభ్యులున్న అసెంబ్లీలో చంపై సోరెన్‌కు 47 మంది ఓట్లు లభించాయి. మెజార్టీ మార్కు 41 కాగా చంపైసోరెన్‌కు 47 ఓట్లు వచ్చాయి. వ్యతిరేకంగా 29 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీనితో విశ్వాసపరీక్షలో సోరెన్ నెగ్గినట్లు గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ప్రకటించారు. అనంతరం చంపైసోరెన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. విశ్వాసపరీక్ష ముగిసిన తర్వాత అసెంబ్లీ మంగళవారానికి వాయిదాపడింది.81 స్థానాలున్న అసెంబ్లీలో జార్ఖండ్ ముక్తిమోర్చాకు 29 మంది ఎమ్మెల్యే >>2

## పోలవరం నిర్మాణాన్ని కేంద్రమే చేపట్టాలి

### రాజ్యసభలో బిజెపి ఎంపి జివిఎల్ డిమాండ్



**విశాఖసిటీ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** పోలవరం నిర్మాణాన్ని కేంద్రమే చేపట్టాలని రాజ్యసభలో బిజెపి ఎంపీ జివిఎల్ డిమాండ్ చేశారు. సోమవారం రాజ్యసభలో బిజెపి పార్లమెంటు సభ్యులు జివిఎల్ నరసింహా రావు ఆంధ్రప్రదేశ్‌లో గత రాష్ట్రా ప్రభుత్వాలు అనేక దశాబ్దాలుగా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి తగిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహించడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. పోలవరం జాతీయ ప్రాజెక్టుకు ప్రధాన మంత్రి పోలవరం సాగునీటి ప్రాజెక్టు అని పేరు పెట్టాలని కేంద్రాన్ని ఆయన కోరారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యవైఖరిని పార్లమెంటులో తీవ్రంగా ఆయన దుయ్యబట్టారు.

పోలవరం నీటిపారుదల ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టు గుర్తించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం పోలవరానికి విడుదల చేసిన నిధులను పార్లమెంట్ ద్వారా తెలుగు ప్రజలకు తెలియజేసి ప్రయత్నం చేశారు. కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ జీవీఎల్ ప్రశ్నకు సమాధానం ఇస్తూ పోలవరం నీటిపారుదల ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు రూ15.146 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు అమలులో >>2



## అభివృద్ధి వినలేక టిడిపి సభ్యులు పరార్

### -మంత్రి వేణుగోపాల కృష్ణ

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంలో విద్య, వైద్యం అంశాలపై గురించి ప్రస్తావించగానే టిడిపి ఎమ్మెల్యేలు పారిపోయారని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ(వేణు) అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ గతంలో రాజకీయ నాయకుల మీద నమ్మకం ఉండేదన్నారు.

ఎపిలో వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజ్యాంగంపై >>2

## పోటీ పరీక్షల్లో అవకతవకలపై కొరడా

### కోటి జరిమానా: లోక్‌సభలో బిల్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** పోటీ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడేవారిపై కేంద్రం కొరడా ఝుళిపించనుంది. అక్రమార్కులను అడ్డుకునేందుకు వీలుగా పబ్లిక్ ఎగ్జామినేషన్స్ బిల్లును సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. దీని కింద నేరం నిరూపణ అయితే గరిష్ఠంగా పదేళ్ల జైలుశిక్ష, రూ.కోటి వరకు జరిమానా విధించనుంది. కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లు వ్యవస్థీకృత ముఠాలు, మాఫియాపై ఉక్కుపాదం మోపనుంది. వారితో చేతులు కలిపిన ప్రభుత్వ అధికారులను కూడా శిక్షించనున్నారు. రాజాస్థాన్, హర్యానా, గుజరాత్, బీహార్ వంటి రాష్ట్రాల్లో ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా పలు పోటీ పరీక్షలు వాయిదా పడిన నేపథ్యంలో కేంద్రం ఈ చట్టాన్ని తీసుకువచ్చింది. కంప్యూటరైజ్డ్‌పరీక్షల ప్రక్రియను మరింత సురక్షితంగా మార్చే దిశగా సిఫార్సుల నిమిత్తం ఉన్నతస్థాయి జాతీయ సాంకేతికకమిటీని ఇందులో ప్రతిపాదించారు. పబ్లిక్ ఎగ్జామినేషన్ సిస్టమ్‌లో పారదర్శకత, విశ్వసనీయతను తీసుకువచ్చే లక్ష్యంతో కేంద్రం ఈ బిల్లును తీసుకువచ్చింది. అలాగే నిజాయతీతో చేసే ప్రయత్నాలకు తగిన ప్రతిఫలం లభిస్తుందని, తమ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని యువతకు భరోసా ఇవ్వడమే దీని ఉద్దేశం. జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముచేసిన ప్రసంగంలో ఈబిల్లు గురించి ప్రస్తావించారు. అవకతవకల విషయంలో యువత ఆందోళన ప్రభుత్వానికి తెలుసని, ఈ సమస్యపై కఠినంగా వ్యవహరించేందుకు ఒక కొత్త చట్టాన్ని రూపొందించాలని నిర్ణయించిందని వెల్లడించారు.

5-2pg2exHMNWJQE.qxd:5-2pg2exHMNWJQE.qxd 1/1/02 7:16 AM Page 1





సోమవారం చింతలపూడిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన చంద్రబాబు

# 20 లక్షల ఉద్యోగాలు

తనదన్నారు. మచిలీపట్నం ఎమ్మెల్యే నాని హోటల్‌లో సర్వర్‌గా కనబడుతూ యువతకు ఏ సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో రకరకాలు నానిలు పుట్టుకువస్తున్నారన్నారు. తాను ఐటి ఉద్యోగాలు కల్పిస్తే జగన్ వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. యువతను గంజాయి తాగే దిశకు దిగజార్చ వద్దన్నారు. యువతకు సరైన విద్యను ఉపాధిని కల్పిస్తే ప్రపంచాన్నే జయిస్తారన్నారు. తనను జైలులో పెట్టినప్పుడు 80,90 దేశాల నుండి యువత మద్దతుగా నిలిచారిని అందుకు తాను ఎంతో గర్వపడ్డానన్నారు. రాష్ట్రాన్ని బాగుచెయాలని కొత్త వెలుగులు తేవాలని తాను ఆలోచిస్తే తలనిమిరి ముద్దులు పెట్టి గోదావరిలో ముంచే నాయకులు పుట్టుకొచ్చారని యద్దేవా చేసారు. పామాయిల్ పరిశ్రమలను పునరుద్దరిస్తామని, అక్వా రంగాన్ని అభివృద్ధి చేస్తామని కరెంటు సబ్సిడి కల్పిస్తామని హామీ ఇచ్చారు. డ్వాక్రా సంఘాలకు ఉనికి కల్పించిన ఘనత టిడిపిదేనని మహిళలకు మరింత ఆర్థిక బరోసా కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తు న్నామన్నారు. 90 లక్షల డ్వాక్రా సంఘాలను వృద్ధిచేసినది తెలుగుదేశమే నన్నారు. అది తాను వేసిన పునాదని తెలిపారు. మాగంటి బాబు, మాజీ మంత్రులు జవహర్, పీతల సుజాత,చింతమనేని ప్రభాకర్, కొల్లు రవీంద్ర, కొళగళ్ళ నారాయణ, గంటా మురళి,రోషన్ కుమార్, బొమ్మాజి అనిల్, ఆకుమర్తి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్, హరీష్‌దే కుట్ర

## రూ. 95 వేల కోట్లు ఎలా ఖర్చుపెట్టారు?: తెలంగాణ మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ నేతలు కెసిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు కృష్ణానది ప్రాజెక్టులను కెఆర్‌ఎంబికి అప్పగించి కుట్రలు చేసి కాంగ్రెస్‌పై నిందలు వేస్తూ అసత్యాలను ప్రచారం చేసి రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నదని తెలంగాణ ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం సాయంత్రం తెలంగాణ సెక్రటేరియట్‌లోని మీడియా పాయింట్‌లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కన్నా తెలంగాణ ఏర్పడ్డాకే కృష్ణా నీటిలో తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగింది. బిఆర్‌ఎస్ అసమర్థత పరిపాలన వల్లనే కృష్ణా నది నీటిని మహబూబ్‌నగర్, జిల్లాలకు అన్యాయం జరిగిందని కృష్ణాజిల్లా రైతులకు న్యాయం జరిగిందని ఆరోపించారు. 2015లో తెలంగాణకు 299 టిఎంసిలు ఆంధ్రప్రదేశ్ 512టిఎంసిలు కేటాయించడంతో ఘోరమైన అన్యాయం జరిగిందని అన్నారు. ఏప్రాతిపదికన తీసుకున్న వీళ్ళు చేసింది తప్పు అని ఆయన అన్నారు. గత సంవత్సరం బడ్జెట్‌లోనే కెఆర్‌ఎంబి ప్రాజెక్టు అప్పగిస్తూ నిర్ణయంతీసుకొందని 200 కోట్లరూపాయలు కేటాయించారని ఆధారాలతో ఆయన ఎత్తి చూపారు. 56రోజుల పాలనలో మేం ఎక్కడ కూడా కృష్ణా నదిని కెఆర్‌ఎంబికి అప్పగించడానికి ఒప్పుకోలేదని తెలిపారు. 2020 మే 5న జివో 203 జారీచేసి ఎనిమిది టిఎంసిలు రాయసీమ ఎత్తిపోతల పథకం ద్వారా తీసుకెళ్ళడానికి జగన్ కసరత్తు చేస్తే దానికి పూర్తిగా సహకరించింది కెసిఆర్ అన్నారు.

# మరో పదేళ్లు విపక్షంలోనే కాంగ్రెస్

## భారతీయులను అవమానించిన నెహ్రూ, ఇందిర

## కుటుంబపాలన దేశానికి ప్రమాదకరం: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** దేశంలో విపక్షాలు మరికొంత సుదీర్ఘకాలం ప్రతిపక్షంలోనే ఉండాలని సంకల్పం తీసుకున్నాయని, వారి కోరికను భగవంతుడు నెరవేరుస్తాడని భావిస్తున్నట్లు ప్రధానిమోడీ ఛలోక్తులు వేసారు. దశాబ్దాల తరబడి అధికారంలో ఉన్నందున అంతే సమయం ప్రతిపక్షంలో ఉండాలని వారు కోరుకుంటున్నట్లు ఎద్దేవాచేసారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేతీర్మానంపై చర్చల సందర్భంగా మోడీ లోక్‌సభలో మాట్లాడారు. దేశప్రగతి ప్రస్థానాన్ని రాష్ట్రపతి వివరిస్తే దానిని కూడా ప్రతిపక్షాలు తప్పుపడుతున్నాయన్నారు.ఎన్నికల తర్వాత వారంతా ప్రేక్షకుల సీట్లకే పరిమితం అవుతారని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఓటమి కోసమే వారు తీవ్రంగాకష్టపడుతున్నారని చురకలు వేసారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌పై ప్రధానిమోడీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళలు,యువత పేదలు రైతులపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందని, మైనార్టీలపేరిట ఎంతకాలం రాజకీయాలుచేస్తారని ఎన్నికలను ఎలా ఎదుర్కొనాలో తెలియని స్థితిలో విపక్షాలున్నాయని, వారి తీరుపై దేశప్రజలు నిరాశతో ఉన్నారన్నారు. ఒకమంచి ప్రతిపక్షంగా కొనసాగడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయిందని, వారసత్వమే కాంగ్రెస్ దుకాణం మూసివేతకు కారణమవుతున్నదని మోడీ ఛలోక్తులు విసిరారు. దానికి మల్లిఖార్జున్ ఖర్గే, ఆజాద్‌లు బాధితులయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒకకుటుంబానికి మించి ఆలోచించలేక పోయిందని అందువల్లనే ప్రతిపక్ష బాధ్యతలు కూడా నెరవేర్చలేకపోయిందని మోడీ దుయ్యబట్టారు. మేంచేసిన అభివృద్ధిచేయాలంటే కాంగ్రెస్‌కు మరో వందేళ్లకాలం పడుతుందని, ఎవరేమనుకున్నా హ్యాట్రిక్ ఖాయమని, అబ్‌కీబార్ మోడీకి సర్కార్‌అని పేర్కొన్నారు. మేం అభివృద్ధి నినాదంచేస్తే కాంగ్రెస్ రద్దుల నినాదం తెస్తోందన్నారు. మేం ఎలాంటి అభివృద్ధిచేసినా క్యాన్సిల్ అని అంటున్నారని ఇంకా ఎంతకాలం ఈ విద్వేషం ఇలా దాచుకుంటారనిప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ దేశప్రజలను అవమానించిందని, దేశ సామర్థ్యం మీద కాంగ్రెస్‌కు నమ్మకంలేదని ఆపార్టీని నడిపించే కుటుంబం భారతీయుల్ని చిన్నచూపు చూసిందన్నారు. నెహ్రూ ఇందిరలు దేశప్రజలను అవమానించారని, భారతీయులు కష్టపడరని ఎర్రకోట సాక్షిగా నెహ్రూ అన్నారని, భారతీయులకు ఆత్మన్యూనతా భావం ఎక్కువని ఇందిరాగాంధీ స్వయంగాప్రకటించి అవమానించారన్నారు. యూరప్‌చైనాలతోపోలిస్తే భారతీయులు అంత కష్టపడరని నెహ్రూ అన్నారు. అమెరికా,జపాన్, చైనా పౌరులతోపోలిస్తే భారతీయుల నైపుణ్యం తక్కువని నెహ్రూ అన్నారనిగుర్తుచేసారు.

# మమ్మల్ని అడ్డుకుంటారా?

జగన్ భయపడుతున్నారన్నారు. అసెంబ్లీకి వచ్చే నేతలను అడ్డుకునే కొత్త సంప్రదాయానికి వైకాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అనంతరం బారికేడ్లను తోసుకుంటూ కాలినడకన అసెంబ్లీకి వెళ్లారు. అంతకు ముందు వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం ప్రజా ప్రతినిధులు, శాసనమండలి సభ్యులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైకాంగ్రెస్ పార్టీలా ఒక స్థానానికి ఉదయం ఒకరిని, రాత్రికి మరొకరని మార్చే పార్టీలు తెలుగుదేశం, జనసేన కావన్నారు. చివరి అసెంబ్లీ సమావేశాల్లోనైనా జగన్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. జగన్ ఒక అబద్దాల కోరని నేతలు మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. జగన్ ఇంటి వెళ్లడానికి సిద్దంగా ఉన్నారు. అందుకే సిద్ధం పేరుతో సభలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేసారు. పులివెందలలో గెలుపుపై జగన్ నమ్మకం కోల్పోయారని, వ్యక్తిగతంగా కుడా ఆయనకు అవే చివరి సమావేశాలన్నారు. డిఎస్సీ విషయంలో ఐదేళ్లు సిఎం తమని మోసం చేసారంటూ బాలకృష్ణకు నిరుద్యోగులు వినతి పత్రాలు అందజేసారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే తప్పక న్యాయం చేస్తామని వాగ్దానం ఇచ్చారు.

# భారత్ బ్రాండ్‌పై దాల్ విక్రయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** భారత్ దాల్ బ్రాండ్‌పేరిట రాష్ట్రంలో సాధారణ పప్పును విక్రయించారనే ఫిర్యాదుల రావడంతో తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్రం వివరణ కోరింది. సబ్సిడీపై విక్రయించాలని శనగపప్పును తెలంగాణకు పంపితే దాని బదులు సాధారణ పప్పును విక్రయించినట్లు వచ్చిన ఫిర్యాదుపై వివరాణ ఇవ్వాలని కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వం తరపున నోడల్ ఏజెన్సీగా ఉన్న హైదరాబాద్ అగ్రికల్చరల్ కోపరేటివ్ అసోసియేషన్ (హాకా)ను ఆదేశించింది. భారత్ దాల్ పథకం కింద కేంద్ర సర్కార్ తెలంగాణలో 50 వేల టన్నుల శనగపప్పును విక్రయించేందుకు హాకాను నోడల్ ఏజెన్సీగా ఎంపిక చేసింది. సబ్సిడీ ధరపై కిలో 60 రూపాయల చొప్పున విక్రయించేందుకు నిల్వలు పంపించింది. గత ఏడాది అక్టోబరు 1వ తేదీ నుండి హైదరాబాద్ వ్యవసాయ సహకార సంఘం విక్రయాలు ప్రారంభించింది.



సోమవారం మాడుగుల 'రా కదలిరా' బహిరంగ సభకు హాజరైన జనం-ప్రసంగిస్తున్న చంద్రబాబు

# త్వరలో ఎన్నికల తుఫాన్

## దానిలో వైఎస్సార్సీకొట్టుకుపోవడం ఖాయం

## ధనదాహంతో ఉత్తరాంధ్రను ఊడ్చేసిన జగన్ : చంద్రబాబు

**విశాఖసిటీ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** రా... కదిలిరా.. అనే పిలుపునిస్తే అదేజోరుతో ముందుకు వస్తున్న తెలుగు తమ్ముళ్లను చూస్తే తనకు పూర్తి నమ్మకంకలిగిందని రానున్న 64 రోజుల్లో వైఎస్సార్సీ ఇంటికి వెళ్లి టిడిపి , జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. మాడుగులలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు రా..కదలిరా.. బహిరంగ సభలో పాల్గొనేందుకు సోమవారం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ తొరలో ఎన్నికల తుఫాన్ వస్తూందని ఆ తుఫాన్‌లో వైఎస్సార్సీ కొట్టుకొని పోతుందని ఈ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకోసం ప్రధాన ఎన్నికలు జరుగుతున్నాయని ఈ ఎన్నికలలో రాష్ట్రం , ప్రజలు గెలవాలని మీ బిడ్డల భవిష్యత్తుకోసం ఆలోచనలు చేయ్యాలని ఆయన సూచించారు. సైకోను రాష్టాం నుండి తరిమైయ్యాలని సైకోపోతే తప్పా రాష్టానికి విముక్తిలేదని ఇప్పటికీ బటన్ నొక్కుతున్నానని గొప్పగా చెప్పుతూ 120 సార్లు ఇప్పటికీ బటన్‌నొక్కేనని చెప్పుతున్నా నీవు బటన్ నొక్కుడు కాదని నీ బుక్కుడు సంగతి ఏమిటని ఆయన ప్రశ్నించారు. బటన్ నోక్కుడు మాటున ఎంత సోమ్ము నొక్కిన వ్యక్తి ఈ జగన్ మోహన్ రెడ్డి అని ఆయన చెప్పారు. ఈ బటన్ నొక్కుడు వలన 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగాయని దీంతో ప్రతీ కుటుంబం నష్టాపోయిందని 64 వేల కోట్లు రూపాయల భారంవేసారని టిడిపి హాయాంలో ఒక్కరోజుకూడా విద్యుత్ ఛార్జీలు కూడా పెరగకుండా ప్రతీ రోజు విదు్యత్ ఇచ్చామని గుర్తుచేసారు. బటన్ నొక్కడం వలన ఆర్‌టీసీ ఛార్జీలు పెరిగాయని, నీ చేతకాని పరిపాలన వలన చెత్తపన్ను వచ్చిందని ఆస్తీ పను్న , పెట్రోల్ ,డీజీల్ ధరలు పెరిగాయని , నిత్యవసర వస్తూవుల ధరలు పెరిగాయాని చెప్పారు. ఈ నాలుగున్నర ఏళ్లలో ఒక్కొక్క కుటుంబంపై 8 లక్షల రూపాయల భారం పడిందని ఇన్ని బటన్‌లు నొక్కిన జగన్ జాబ్ క్యాలండర్‌కు ఎందుకు బటన్ నొక్కలేదని ఆయన ప్రశ్నించారు. ప్రతీ ఏడాది జాబ్ క్యాలండర్ వస్తూందని చెప్పి 5 యేళ్లు ఏమిచేశారని ఆయన ఎద్దేవా చేసారు. ప్రతీ ఒక్కరికీ అండగా ఉంటా మీ భవిష్యత్తు బంగారు భవిష్యత్తు చేసే బాధ్యత నాది హామీ ఇచ్చారు. మధ్యనిషేదంకు ఎందుకు బటన్ నొక్కలేదని చెప్పి మాటతప్పాలేదా అని మద్యం నిషేదించి ఓటు అడుగుతామని చెప్పి ఇప్పుడు ఎలా ఓటు అడుగుతావని ప్రశ్నించారు. సిపిఎల్ రద్దుకు ఎందుకు బటన్ నొక్కలేదని అన్నారు. రోడ్లు అంతా గుంటలు అయ్యిపోయాయని వాటని కనీసం పూడ్చలేదని రైతులు ఆత్మహత్యలకోసం ఏ బటన్ నొక్కావని డిఎస్సీ కోసం బటన్ నొక్కావా అని ప్రశ్నించారు. కానీ మైనింగ్ బటన్‌నొక్కి భూగర్భ జలాలు, ఇసుక బటన్‌నొక్కి సాయంత్రానికి వందల కోట్లు తాడేపల్లి ప్యాలస్‌కి పంపడానికి అని ఆయన ఎద్దేవా చేసారు.

# టిడిపి సభ్యులు పరార్

నమ్మకం వచ్చిందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి అనుగుణంగా వైకాంగ్రెస్ మేనిఫెస్టోను సిఎం జగన్ అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు మంచిచేస్తేనే తనకు ఓటు వేయాలని జగన్ అన్నారంటే, ప్రజలపై ఆయనకు ఎంత చిత్తశుద్ధిఉందో తెలుస్తుందన్నారు..జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎపిలో పేదరికం తగ్గిందన్నారు. కొంత మంది నేతలు ధన దాహానికి అసత్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. పేదవారికి మంచి చేసే వారిని ఓడిస్తానని ఆ నేతలు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి కనపడదని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ అన్నారు. అసెంబ్లీలో నిలబడితే దేనికైనా బదులుంటుందన్నారు. టిడిపి నేతలు రాష్ట్ర ప్రజలకు చెసిన మంచి లేదన్నారు. మంచి గురించి వినే ఓపిక వారికి లేదన్నారు.

## కేంద్రమే చేపట్టాలి

రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రాజెక్టు నిర్మాణాన్ని కేంద్రమే చేపట్టాలని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్‌నుకోరారు. ప్రాజెక్టుకు ఖర్చు చేసే ప్రతి రూపాయి కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నందున ఆ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి మోడీ పేరు పెట్టాలని కోరారు.

## వారం - వర్జ్యం

తేది:06-02-2024, మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
ఏకాదశి సా.4.08, జ్యేష్ఠ ఉ.7.34
మూల తె.6.27, వ.మ.3.12-4.43
దు.ఉ.9.04-9.50,
2) రా.10.06-11.32, ధనిష్ట కార్తె
శుభసమయం ఉ.7.00-8.00
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక విషయాలకు సంబంధించిన అంశాలు ఆలోచింపచేస్తాయి. వాహనయోగం

**వృషభం :** ఆర్థిక వనరులు పెంచుకునే విషయంపైనే దృష్టిని కేంద్రీకరిస్తారు. శుభకార్యాల చర్చలు ఫలిస్తాయి.

**మిథునం :** గౌరవ మర్యాదలకు లోటు లేకపోయినప్పటికీ ఏదో సాధించాలన్న తపన కలిగి ఉంటారు.

**కర్కాటకం :** ప్రతి విషయాన్ని కీడెంచి, మేలెంచమన్న విధంగా ఆలోచిస్తారు. వస్తు లాభాలు.

**సింహం :** ఋణాల మీద వడ్డీలు తగ్గించుకునే యత్నాలు ఫలిస్తాయి. నూతన వస్త్రాల కొనుగోలు.

**కన్య :** చాలా విషయాలలో మీ అంచనాలు, మీ అభిప్రాయాలు ఊహలకే పరిమితమవుతాయి.

**తుల :** కీలక సమయంలో సహోదరీ వర్గం యొక్క సహకారం లభిస్తుంది. సభలలో పాల్గొంటారు.

**వృశ్చికం :** బహుమతులు, కానుకలు ఇచ్చి కొన్ని వ్యవహారాలను చక్కబెట్టుకుంటారు. దైవదర్శనం.

**ధనుస్సు :** ఉమ్మడిగా చేసే కార్యక్రమాలలో భాగస్వాములను ఓ కంట కనిపెట్టి ఉండడం చెప్పదగినది.

**మకరం :** స్థిరాస్తి కొనుగోలు వ్యవహారాలు క్రమవృద్ధిలో ఉంటాయి. ఋణాలు ఫలిస్తాయి.

**కుంభం :** రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలోని వారికి అనుకూలం. రాజకీయాలలో రాణిస్తారు.

**మీనం :** ఎవరినీ నమ్ముకుండా కేవలం మీ శక్తి సామర్థ్యాలపైనే ఆధారపడి ఉంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# హ్యాట్రిక్ ఖాయం

లోనే ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మార్చామన్నారు. మూడో విడత తమ పాలనలో భారత్‌ను ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అభివృద్ధిచేస్తామని ఇది మోడీ ఇస్తున్న గ్యారంటీ అని పేర్కొన్నారు. దేశప్రజల తలసరి ఆదాయం కూడాపెరిగిందని, జిడిపి వృద్ధికి అనుగుణంగానే మా కార్యాచరణ అమలుచేసామని ప్రధాని పేర్కొన్నారు. మూడో విడత మాదే సర్కార్ అని, హ్యాట్రిక్‌ప్రభుత్వం ఖాయమని మోడీ ఘంటాపథంగా చెప్పారు. మూడో విడతలో వికసిత్‌భారత్ లక్ష్యాలకోసమే పనిచేస్తామని ఆయన అన్నారు. మూడో విడత పాలనలో పెద్దపెద్ద నిర్ణయాలు ప్రకటిస్తామని, సంచలన నిర్ణయాలు ఉంటాయన్నారు. వెయ్యేళ్ల అభివృద్ధికి అనువైన పునాదులు వేస్తామని, దేశప్రజలు మా పాలనను వెయ్యేళ్లపాటు గుర్తుంచుకునేలా ఉంటుందని ప్రధానిమోడీ అన్నారు. బ్రిటిష్‌కాలం నాటి బూజుపట్టిన చట్టాలను రద్దుచేసామని, పన్నుల్లో పారదర్శకతను పెంచామని, చంద్రాయన్-3తో విజయం సాధించామని, ఒలింపిక్స్‌లో భారత్ సత్తా చాటిచెప్పామన్నారు. అన్ని రంగాల్లో మహిళలకు మొదటిప్రాధాన్యత ఇచ్చామని, మహిళా రిజర్వేషన్ బిల్లును చట్టంగా మార్చామని బడ్జెట్‌లో రైతులకు ఎక్కువ నిధులిచ్చామన్నారు. 11కోట్లమంది రైతులకు పిఎంకిసాన్‌నిధి అమలుచేసామని, 80 కోట్లమందికి ఉచితంగా రేషన్ ఇచ్చామన్నారు. భగవాన్ రాముడు తమ హయాంలోనే తన సొంత ఇంటికి వచ్చాడని, అన్నిప్రాంతాలను సమానంగాచూసి అభివృద్ధిచేసామనిప్రధాని ఏకరువుపెట్టారు. ఖాదీనిచేనేతను కాంగ్రెస్ దూరంచేస్తే మేం చేరువచేసామని గుర్తుచేసారు.

**దర్యాప్తుసంస్థలపై ఆరోపణలు అర్థరహితం**

కేసులపై తీర్పులు కోర్టులు ఇస్తాయని, దర్యాప్తు సంస్థలపై విపక్షాలు ఆరోపణలు అర్థరహితమని పేర్కొన్నారు. ఇడి దాడులతో విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని, అవినీతి నేతలకు విపక్షాలు మద్దతిస్తున్నాయని, కాంగ్రెస్ హాంలో దర్యాప్తుసంస్థలను రాజకీయావసరాలకోసం వాడుకున్నారని, యుపిఎ హయాంలో ఈడీ కేవలం ఐదు వేల కోట్లు స్వాధీనంచేసుకుంటే తమ హయాంలో లక్షకోట్ల అవినీతిసొమ్మును వెలికితీసామన్నారు. విచారణజరపడం దర్యాప్తుసంస్థల పనిఅని దర్యాప్తు ఏజెన్సీలు తమపని తాము చేసుకుంటూ పోతున్నాయని, అవి స్వతంత్రంగా ఉంటాయని,అవినీతిని అంతంచేసేంతవరకూ విశ్రమించేదిలేదని ప్రధానిప్రకటించారు. పార్లమెంటు ఔన్నత్యానికిప్రతీకగానే రాజదండాన్ని జోడించామని గుర్తుచేసారు.

# జార్ఖండ్‌లో గెలిచిన చంపై సోరెన్

లున్నారు. కాంగ్రెస్ సిపిఎంతో కలిసి జెఎంఎం ప్రభుత్వం ఏర్పాటుచేసింది. జెఎంఎం మిత్రపక్షాలైన కాంగ్రెస్‌కు 17 స్థానాలు, సిపిఎంకు ఒక ఎమ్మెల్యే ఉన్నారు. విపక్షబిజెపికి 26 మంది ఎమ్మెల్యేలతోపాటు ఆపార్టీ మిత్రపక్షాలకు ముగ్గురు ఎమ్మెల్యేలున్నారు. విశ్వాస పరీక్ష ఓటింగ్‌లో మాజీ సిఎం ఇడి అధికారుల బందోబస్తుమధ్య ఓటింగ్‌కు వచ్చారు. కోర్టు అనుమతితోపటిష్టమైన భద్రత మధ్య సెరెన్‌ను పోలీసులు అసెంబ్లీకి తీసుకొచ్చారు. జనవరి 31వ తేదీ ఇడి అధికారులు సోరెన్‌ను అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. దాంతో హేమంత్ సిఎం పదవికి రాజీనామాచేసారు. అనంతరం చంపైసోరెన్ సీఎంగానప్రమాణంచేసి తన బలం నిరూపించుకున్నారు. జెఎంఎం వ్యవస్థాపకుడు శిబుసోరెన్‌కు దీర్ఘకాలిక విధేయుడయిన చంపైసోరెన్‌కు ముఖ్యమంత్రి అవకాశం వచ్చింది. విశ్వాసపరీక్ష తర్వాత ముఖ్యమంత్రి మాట్లాడుతూ తన ప్రభుత్వాన్ని హేమంత్‌సోరెన్ పార్ట్2గా నడిపిస్తానని చెప్పారు.

**కేబినెట్ విస్తరిస్తా: సీఎం చెంపై**

జార్ఖండ్ కేబినెట్‌ను మరో రెండుమూడురోజుల్లోవిస్తరించనున్నట్లు రాష్ట్రముఖ్యమంత్రి ప్రకటించారు. అసెంబ్లీలో బలపరీక్ష నెగ్గిన తర్వాత మీడియాతోమాట్లాడుతూ రెండుమూడురోజుల్లోనే కేబినెట్ విస్తరణ ఉంటుందన్నారు. మాజీ సిఎం హేమంత్‌సోరెన్ తయారుచేసిన సంక్షేమపథకాల బ్లూప్రింట్ వేగంగా పనిచేస్తోందని అన్నారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందనిచెప్పారు. కొందరు జెఎంఎం ఎమ్మెల్యేలు పార్టీని వీడనున్నట్లు బిజెపి నేతలు చెపుతున్నారన్న ప్రశ్నలపై మాట్లాడుతూ అది వారికి అలవాటని అన్నారు. మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో వారు ఆవిధంగానే ప్రభుత్వాలను కూల్చారని చంపై ఎద్దేవాచేసారు. అలాంటిసంస్కృతి సంప్రదాయాలకు తాము చాలాదూరమని చెప్పారు. జెంఎంఎం నుంచి ఏ ఒక్క ఎమ్మెల్యే బయటికిపోరని స్పష్టంచేసారు.

## SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:05/02/24

DAY - SINGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 269965
2nd Prize Rs.7000/- 32489
3rd Prize Rs.3500/-
05685 23776 23946 29295 47250
53630 55309 58888 67954 77971
4th Prize Rs.200/-
0280 0748 0979 1238 2251 2266 2618
5427 7503 9159
5th Prize Rs.100/-
1938 3008 3551 3950 4178 4334 6772
9215 9426 9567
6th Prize Rs.50/-
0025 1992 3304 4759 6670 7658 8720
0050 2056 3317 5213 6711 7679 8887
0398 2064 3494 5342 6776 7781 8960
0476 2278 3719 5421 6919 7990 9066
0492 2358 3824 5514 6987 8056 9083
0746 2508 3917 5530 7011 8063 9800
0767 2530 3996 5631 7044 8076 9808
0847 2603 4041 5689 7099 8197 9809
1013 2749 4186 5870 7107 8226 9911
1358 2793 4223 5897 7137 8230 9982
1409 2820 4470 5971 7176 8273
1576 2998 4474 6042 7293 8381
1629 3057 4504 6275 7370 8629
1745 3118 4580 6316 7494 8644
1965 3252 4668 6377 7509 8681

DAY - KUIL SERIES Dr No:225
1st Prize Rs.100000/- 494866
2nd Prize Rs.7000/- 34998
3rd Prize Rs.3500/-
02843 21619 35287 42950 44793
46811 62352 63420 84238 94990
4th Prize Rs.200/-
0097 1115 2005 2610 4250 5509 6162
6332 9495 9502
5th Prize Rs.100/-
1976 2340 3495 3530 3734 6703 6715
6899 7946 9759
6th Prize Rs.50/-
0092 0795 2382 3822 5531 7694 9006
0115 1102 2434 3979 6112 7703 9103
0207 1161 2597 4131 6211 7756 9109
0241 1250 2659 4276 6328 7839 9435
0257 1410 2723 4606 6387 7852 9483
0319 1535 2788 4664 6680 7930 9492
0478 1616 2808 4715 6733 7981 9586
0537 1690 2834 4802 6771 8152 9770
0570 1811 2861 4810 6836 8162 9854
0603 1992 2981 4835 6902 8381 9884
0626 2097 2982 5075 7022 8541
0694 2115 3031 5278 7220 8776
0745 2159 3075 5317 7264 8804
0775 2162 3207 5455 7334 8837
0783 2305 3761 5519 7550 8899

## ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:05/02/24

DAY - ROSA SERIES Dr No:225
1st Prize Rs.100000/- 788502
2nd Prize Rs.7000/- 40662
3rd Prize Rs.3500/-
05556 11304 14440 29585 36796
41101 54546 71892 95047 96307
4th Prize Rs.200/-
0148 0681 1116 1863 3996 4642 7659
7667 8613 9043
5th Prize Rs.100/-
0146 1825 2620 3438 3748 4224 4412
5302 7528 9563
6th Prize Rs.50/-
0014 1644 3486 4933 6318 7697 9170
0297 1691 3559 5002 6691 7711 9295
0485 1724 3580 5098 6739 7726 9326
0530 1850 3823 5240 6740 7826 9376
0558 1853 3879 5388 6936 7853 9438
0614 1865 3965 5392 6947 7993 9459
0669 1876 4286 5393 7103 8125 9612
0783 1939 4352 5503 7108 8417 9646
0956 2427 4381 5602 7148 8486 9737
1206 2505 4602 5626 7382 8605 9986
1362 2643 4655 5746 7407 8609
1393 2689 4709 5844 7408 8684
1433 2789 4818 6077 7427 8710
1436 3286 4890 6112 7437 8743
1584 3332 4911 6204 7550 9158

DAY - DEAR SERIES Dr No:225
1st Prize Rs.100000/- 821498
2nd Prize Rs.7000/- 00195
3rd Prize Rs.3500/-
03795 17198 32005 35317 46517
47525 59457 61247 68600 92935
4th Prize Rs.200/-
0124 0877 1142 1731 3291 7908 8365
8632 9203 9772
5th Prize Rs.100/-
0180 0224 0470 0740 2038 4118 5903
6171 7556 9274
6th Prize Rs.50/-
0159 1846 2754 3932 5293 7363 9295
0292 1984 2793 3966 5345 7415 9435
0319 1990 2863 3997 5446 7431 9458
0401 2033 3068 4009 5859 7712 9514
0508 2039 3132 4035 5902 7767 9548
0576 2080 3287 4252 6272 7782 9627
1101 2120 3347 4363 6501 7876 9639
1204 2167 3373 4658 6520 8093 9685
1333 2172 3415 4672 6673 8098 9872
1401 2212 3443 4743 6777 8172 9981
1451 2217 3685 4795 6791 8631
1458 2458 3691 4882 6830 8684
1576 2502 3760 4908 6887 8834
1622 2590 3853 5058 7166 8870
1742 2596 3914 5275 7202 8958

## THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:05/02/24

DAY - THANGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 546384
2nd Prize Rs.7000/- 07941
3rd Prize Rs.3500/-
27988 35838 36493 43807 54432
55940 56404 63056 76061 94232
4th Prize Rs.200/-
0522 0920 3407 3438 7303 7983 8616
8673 9224 9385
5th Prize Rs.100/-
0588 3040 4336 5970 8203 8219 8394
8606 9655 9823
6th Prize Rs.50/-
0105 2325 3296 4470 6185 7613 9059
0289 2411 3367 4578 6189 7746 9272
0812 2438 3427 4679 6251 7930 9344
0845 2445 3479 4746 6298 8085 9520
0850 2586 3571 4823 6321 8187 9583
1101 2646 3580 4909 6354 8414 9643
1111 2659 3722 5104 6482 8439 9690
1501 2678 3943 5124 6526 8458 9711
1607 2804 3959 5532 6557 8550 9835
1703 2851 3962 5559 6765 8689 9965
1708 2897 4016 5584 6849 8690
1780 2937 4030 5678 6949 8717
1831 3050 4240 5743 7084 8831
2237 3095 4376 5893 7555 8857
2308 3213 4415 5948 7587 8860

DAY - VAIRAM SERIES Dr No:84
1st Prize Rs.50000/- 139647
2nd Prize Rs.7000/- 97813
3rd Prize Rs.3500/-
06334 14468 34180 64991 69631
85530 95105 96247 96329 98183
4th Prize Rs.200/-
0280 0579 0846 1736 3532 4149 4476
5053 6432 9956
5th Prize Rs.100/-
0420 1902 2840 3132 5045 5731 7525
7691 8106 8665
6th Prize Rs.50/-
0073 1217 2945 4444 5492 7560 9032
0189 1281 2982 4493 5621 7573 9079
0271 1523 3072 4512 5920 7586 9353
0381 1588 3108 4663 6017 7692 9387
0394 1606 3203 4698 6218 7715 9406
0507 1921 3270 4870 6273 7809 9423
0549 1930 3282 4973 6649 7903 9498
0624 2455 3351 5067 6775 8136 9603
0710 2494 3375 5147 6790 8370 9638
0788 2660 3418 5255 7017 8429 9883
0852 2682 3515 5298 7037 8430
0892 2835 3729 5363 7049 8591
0912 2884 3764 5465 7197 8645
0962 2888 4201 5479 7241 8743
1027 2939 4320 5480 7409 8850

## NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:05/02/24

DAY - NALLANERAM SERIES Dr No:225
1st Prize Rs.50000/- 321622
2nd Prize Rs.7000/- 88719
3rd Prize Rs.3500/-
03783 27858 39942 41797 51499
53418 58982 69900 81704 89305
4th Prize Rs.200/-
2207 2208 5031 5871 5943 6384 6912
8896 9114 9996
5th Prize Rs.100/-
0531 1977 2120 5062 5930 7238 8012
8418 8522 9745
6th Prize Rs.50/-
0158 1650 2847 4713 5950 7559 8709
0168 1688 2995 4754 5973 7580 8767
0213 2121 3181 4818 6143 7583 8880
0408 2150 3193 4966 6155 7610 9205
0467 2220 3377 5029 6228 7840 9259
0593 2236 3389 5109 6277 7866 9537
0645 2272 3434 5187 6412 7982 9604
0843 2302 3523 5208 6478 8094 9650
0982 2319 3546 5314 6542 8131 9711
1161 2396 3685 5417 6551 8353 9980
1167 2555 3838 5522 6609 8365
1251 2559 3948 5645 6895 8370
1306 2614 4473 5703 6907 8486
1312 2744 4530 5739 7004 8550
1551 2775 4613 5851 7243 8552

DAY - MANI SERIES Dr No:84
1st Prize Rs.50000/- 952573
2nd Prize Rs.7000/- 05595
3rd Prize Rs.3500/-
06489 20142 21801 25147 48658
50408 50590 52597 55300 58073
4th Prize Rs.200/-
1892 2320 2427 5061 6585 6727 7404
7883 8559 8994
5th Prize Rs.100/-
0703 1713 2242 2471 4612 5313 7769
8305 8337 8401
6th Prize Rs.50/-
0026 1353 2889 4356 5815 6836 8633
0099 1369 2905 4417 5874 7230 8813
0109 1375 3204 4537 5918 7349 8874
0132 1633 3362 4608 5952 7496 8948
0138 1648 3390 4804 6034 7598 8975
0426 1752 3401 4956 6041 7686 9018
0491 1842 3781 4988 6074 7823 9087
0536 2310 3787 5103 6246 8106 9241
0540 2430 3930 5175 6281 8253 9758
0871 2441 3987 5228 6312 8365 9935
0922 2781 3991 5399 6338 8379
1010 2813 4032 5405 6359 8480
1075 2860 4205 5477 6538 8482
1096 2866 4219 5512 6541 8490
1110 2871 4347 5762 6610 8537

## KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:05/02/24

DAY - KUMARAN SERIES Dr No:225
1st Prize Rs.50000/- 645912
2nd Prize Rs.7000/- 32885
3rd Prize Rs.3500/-
10512 13916 27486 29827 30000
31637 37362 39702 59589 96294
4th Prize Rs.200/-
1147 1850 2074 5329 5742 6400 7116
7260 8957 9359
5th Prize Rs.100/-
1319 1393 2349 3226 5356 6031 6828
6942 9477 9986
6th Prize Rs.50/-
0152 2455 3748 4791 6495 7806 9022
0168 2600 3850 4911 6502 7903 9041
0333 2631 3879 4997 6550 8107 9094
0462 2782 3945 5062 6638 8151 9109
0568 2846 3991 5134 6639 8279 9204
0888 2850 4172 5212 6840 8300 9372
0894 2879 4226 5382 6914 8370 9437
1191 2912 4239 5397 6985 8371 9463
1284 3013 4540 5456 7014 8546 9828
1353 3066 4545 5636 7259 8629 9949
1355 3166 4546 5724 7511 8653
1629 3208 4592 5869 7536 8669
1789 3314 4611 6039 7540 8698
1952 3321 4631 6233 7609 8713
2176 3450 4659 6414 7679 8735

DAY - VISHNU SERIES Dr No:225
1st Prize Rs.50000/- 764307
2nd Prize Rs.7000/- 53468
3rd Prize Rs.3500/-
12866 15650 25911 28375 33778
62468 74864 81643 98407 99464
4th Prize Rs.200/-
0978 2520 3665 4557 5267 7110 7157
7808 9481 9668
5th Prize Rs.100/-
0175 2298 3066 5673 7422 7995 8321
8499 8946 9103
6th Prize Rs.50/-
0057 1206 2647 4763 7119 8308 9214
0214 1250 2696 4855 7137 8332 9298
0421 1382 2732 4943 7148 8346 9372
0470 1408 2815 5247 7220 8450 9386
0770 1588 2817 5265 7321 8474 9465
0868 1618 2845 5340 7349 8495 9587
0898 1819 2937 5386 7364 8522 9629
0961 1881 3340 5805 7493 8606 9654
1002 2230 3989 6111 7565 8609 9671
1041 2302 4116 6272 7574 8616 9799
1042 2307 4227 6369 7741 8618
1063 2318 4283 6623 7806 9076
1132 2545 4369 6904 7903 9138
1176 2597 4635 7002 8115 9169
1195 2643 4676 7097 8157 9211

## SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:05/02/24

DAY - SWARNALAXMI SERIES Dr No:225
1st Prize Rs.50000/- 831544
2nd Prize Rs.7000/- 53851
3rd Prize Rs.3500/-
18234 29434 29848 42177 42690
53399 64608 75292 86758 97501
4th Prize Rs.200/-
4628 4696 6240 6765 7980 8024 8421
9185 9463 9766
5th Prize Rs.100/-
0839 1385 3324 4654 4760 6371 6882
7184 8561 9368
6th Prize Rs.50/-
0007 1591 3097 4348 5754 7118 8941
0045 1602 3099 4693 5822 7164 8968
0117 1629 3168 4877 5948 7246 9048
0362 1689 3415 4915 5991 7304 9079
0429 1732 3572 4989 6006 7627 9272
0448 1963 3662 5027 6187 7962 9420
0479 2155 3802 5121 6191 8017 9717
0641 2360 3983 5203 6276 8156 9775
0829 2456 4006 5286 6306 8266 9931
1034 2539 4062 5340 6404 8495 9977
1311 2614 4090 5364 6573 8636
1369 2777 4221 5423 6582 8671
1463 2920 4222 5532 6645 8779
1487 2969 4260 5724 6785 8782
1558 2978 4331 5749 6993 8938

DAY - LION SERIES Dr No:84
1st Prize Rs.50000/- 863973
2nd Prize Rs.7000/- 96852
3rd Prize Rs.3500/-
17168 17814 28182 39773 41869
52414 52885 63387 74128 85546
4th Prize Rs.200/-
0531 1431 3722 4060 4124 4835 6005
6081 6785 9222
5th Prize Rs.100/-
1939 2552 4064 5900 6901 7970 8075
9341 9401 9860
6th Prize Rs.50/-
0186 1638 2467 3718 5385 7805 9053
0284 1673 2539 3753 5513 7926 9291
0301 1713 2630 3935 5859 8046 9316
0367 1727 2685 3974 5957 8131 9340
0399 1766 2736 4176 5979 8209 9344
0458 1788 2874 4218 6353 8329 9345
0546 1815 3023 4254 6361 8379 9348
0739 1961 3163 4313 6496 8519 9519
1059 2200 3171 4487 6540 8543 9645
1131 2214 3184 4752 6887 8565 9722
1161 2227 3296 4767 7188 8593
1242 2310 3467 4976 7459 8594
1326 2326 3499 5049 7509 8671
1531 2357 3695 5223 7788 8732
1629 2391 3696 5246 7800 8948

# శ్రీసిటీ పారిశ్రామికవాడలో సుస్థిర పర్యావరణ అభివృద్ధి ప్రశంసనీయం


శ్రీసిటీ అభివృద్ధి తెలుసుకుంటున్న పర్యావరణ ఉన్నతాధికారులు

**తడ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలో విస్తరించిన శ్రీ సిటీ పారిశ్రామిక వాడలో సుస్థిర పర్యా వరణ అభివృద్ధి చర్యలు ప్రశం సనీయమైనవని కేంద్ర పర్యావరణ, అటవీశాఖ ఉన్నతాధి కారులు ప్రశంసించారు. చెన్నై లోని పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ అధికారులు సోమవారం తడకు సమీపంలోని శ్రీసిటీని సందర్శించారు. అక్కడి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ వి.జార్జి జన్నర్‌తో కూడిన ఈ బృందంలో యువరాజ్, బాలాజీ, పి.ప్రతాప్‌రెడ్డి తదితరులు ఉన్నారు. శ్రీసిటీ వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వీరికి ఘనస్వాగతం పలికి బిజినెస్ సిటీ ముఖ్య అంశాలను వివరించారు. పారిశ్రామిక పార్కు యొక్క కార్బన్ శూన్యత స్థితిని అందుకోవడానికి అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. పారిశ్రామిక అభివృద్ధితో పాటు సుస్థిరత మధ్య సంపూర్ణ సమన్వయంతో ప్రపంచ స్థాయి వ్యాపార కేంద్రాన్ని నిరినమంచడమే తమ లక్ష్యంగా రవీంద్ర సన్నారెడ్డి చెప్పారు. పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంలో దేశ విదేశాలకు చెందిన వివిధ పరిశ్రమలకు అవసరమైన అన్ని సదుపాయాలను ఏర్పరచి వేలాదిమంది స్థానికులకు శ్రీసిటీ జీవనోపాధిని కల్పించడం ఎంతో స్ఫూర్తిదాయకమని డాక్టర్ జార్జి జర్నర్ ప్రశంసించారు. చెన్నైకి అత్యంత సమీపంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో ఇటువంటి పారిశ్రామిక నగరాన్ని చూడటం ఆశ్చర్యంగా ఉందని ఇందుకు డాక్టర్ సన్నారెడ్డి కృషిని అభినందించకుండా ఉండలేకపోతున్నామన్నారు. ఈ బృందం శ్రీసిటీలోని వివిధ ప్రదేశాలలో పర్యటించారు. ఇసుజు మోటార్స్ ఉత్పత్తి యూనిట్‌ను సందర్శించారు.

# పరిపాలనలో వికేంద్రీకరణ

>> అమలు.అత్యున్నత 50 విద్యా సంస్థల్లో గుర్తించిన 20 ఫ్యాకల్టీలలో ఏ విభాగంలోనైనా విదేశీ విద్యను అభ్యసించవచ్చు. ఇప్పటి వరకు రూ.1.25 కోట్ల వరకు మొత్తం రీయింబర్స్ చేస్తున్నాం.ప్రభుత్వ కృషితో స్కూల్స్‌లో డ్రాప్‌ఔట్‌లు గణనీయంగా తగ్గాయి. రాష్ట్రవ్యాప్తంగా 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు. 1142 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 177 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు. 53 ఏరియా ఆసుపత్రులు తొమ్మిది జిల్లా ఆసుపత్రుల్లో వసతులు అభివృద్ధి.నాడు-నేడు ద్వారా ఆసుపత్రుల్లో సౌకర్యాలు మెరుగు.ఇప్పటి వరకు 53,126 మంది వైద్య సిబ్బందిని నియమించాం.ఫ్యామిలీ డాక్టర్ కింద 3.03 కోట్ల ఓపీ సేవలు అందించాం. ఇప్పటి వరకు 1.3 కోట్ల గ్రామీణ రోగులకు ఇంటి వద్దే వైద్య సేవలు.ఆరోగ్యశ్రీ సేవలను మరింత విస్తృతం చేశాం. ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 12 మంది పారామెడికల్ సిబ్బందిని నియమించాం. ఇప్పటి వరకు 1.32 కోట్ల ప్రత్యేక రోగుల సేవలు ఆందించాం. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యం దిశగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం.వ్యవసాయ రంగంలోరైతులు రాష్ట్రానికి వెన్నముక.62 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు.10,778 రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు. ఇప్పటి వరకు 53.53లక్షల కోట్లు రైతులకు రైతు భరోసా ఇచ్చాం.రైతు భరోసా కింద రూ.33,300 కోట్లు పంపిణీ.రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తున్నాం. ఉచిత పంట బీమా కింద 54.75 లక్షల మంది రైతులకు రూ.7802 కోట్ల క్లెయిమ్‌లు. మిచాంగ్ తుఫాన్‌తో నష్టపోయిన రైతులకు రూ.347.55 కోట్లు విడుదల.జీఎస్‌డీపీలో వ్యవసాయం వాటా ఏపీలో 36 శాతం కాగా, జాతీయ సగటు 18 శాతమే.ఆక్వా రంగంలో రూ.50.30 కోట్లతో 35 ఆక్వాల్యాబ్‌లు ఏర్పాటు. ఆక్వా రైతులకు రూ.1.50 కే యూనిట్ విద్యుత్ సరఫరా.ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రతీ కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. దేశంలో మొత్తం చేపల ఉత్పత్తిలో 30 శాతం వాటాతో ఏపీ మొదటి స్థానం.వేటకు వెళ్లి మత్స్యకారులు చనిపోతే రూ.10 లక్షల పరిహారం 20 వేల ఫిషింగ్ బోట్లకు డీజిల్ సబ్సిడీ కింద రూ.128 కోట్లు. 61 వేల మంది ఆక్వా రైతులకు విద్యుత్ ఛార్జీ రాయితీ రూ.3186కోట్లు. 2.12 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఆక్వా కల్చర్. రొయ్యల ఉత్పత్తిలో 75 శాతం వాటాతో ఆక్వా హాబ్ ఆఫ్ ఇండాయి ఏపీమహిళా సాధికారతలో మహిళా సాధికారత, శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ. వైఎస్సార్ ఆసరా ద్వారా మహిళా గ్రూపులకు ఆర్థిక సాయం. 78.84 లక్షల మంది మహిళలకు రూ.25,571 కోట్లు. రాష్ట్రంలో 55,607 మెయిన్, మినీ అంగన్‌వాడీ కేంద్రాలు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా 6.4 లక్షల మంది గర్భిణీలు, 28.62 లక్షల మంది పిల్లలకు లబ్ధి. పౌష్టికాహార పథకాలకు రూ.6688 కోట్లు ఖర్చు అంగన్‌వాడీ కేంద్రాలకు రూ21.82 కోట్లు విలువైన గ్రోత్ మానిటరింగ్ పరికరాలు.వైఎస్సార్ పెన్షన్ కానుక కింద 66.34 లక్ష మందికి పెన్షన్ అందిస్తున్నాం.రాష్ట్రంలో దిశయాప్ ద్వారా 3040 కేసులు.పెన్షన్ కానుక. 2024 జనవరి ఒకటో తేదీ నుంచి మూడు వేల పెన్షన్ అందిస్తున్నాం.నెలవారీ పెన్షన్ బడ్జెట్ రూ.1961 కోట్లు పెరిగింది. వైఎస్సార్ సున్నావడ్డీ పథకం కోసం రూ.4,969.05 కోట్లు కేటాయింపు.వైఎస్సార్ చేయూత ద్వారా రూ.14,129 కోట్ల పంపిణీ.వైఎస్సార్ కాపునేస్తం కింద రూ.2,029 కోట్లు జమ. వైఎస్సార్ ఇబిసి నేస్తం కింద రూ.1,257.04 కోట్లు జమ. ఐదేళ్లలో రూ.75 వేలు ఆర్థిక సాయం అందజేస్తున్నాం. 3,57,844 మంది అర్హుల ఖాతాల్లో రూ.2,029 కోట్లు జమ. రూ.71 కోట్ల వ్యయంతో 500 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాల కొనుగోలు. దీని ద్వారా 3,27,289 మంది తల్లులకు లబ్ధి. ఆటో ట్యాక్సీ, మ్యాక్సీ, క్యాబ్ మొబైల్ డిస్పెన్సింగ్ ఓనర్లకు 10 వేలు ఆర్థిక సాయం. జగనన్న చేదోడు ద్వారా దుకాణాలు, నాయిబ్రహ్మణులు, దర్జీలకు ప్రభుత్వం 10 వేలు అందిస్తోంది. జగనన్న తోడు ద్వారా వీధి వ్యాపారులు, చిరు వ్యాపారులకు రూ.10 వేలు వడ్డీలేని రుణం అందిస్తున్నాం. వైఎస్సార్ కళ్యాణమస్తు షాదీ తోఫా ద్వారా రూ.350.89కోట్లు అందిస్తున్నాం. నాన్ డిబిటి కింద 4.23 లక్షల కోట్ల సంక్షేమ ఫలాలు అందించాం. నవరత్నాల ద్వారా పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి.పోలవరం పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడానికి అధిక ప్రాధాన్యత. పిడిఎఫ్ కుటుంబాలకు సానుభూతితో పునరావాసం కల్పించాం.పోలవరం ప్రాజెక్ట్‌లో ఇప్పటి వరకు 74.01 శాతం పనులు పూర్తి.ఎల్ఏ అండ్ ఆర్ పనిలో 22.42 శాతం పూర్తి. రూ.280 కోట్లతో 10 టీఎంసీల చిత్రావతి ప్రాజెక్ట్‌ను పూర్తి చేశాం.అవుకు ప్రాజెక్ట్ రెండో టన్నెల్‌ను పూర్తి చేశాం. కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేశాం. పులిచింతల నిర్వాసితులకు రూ.142 కోట్లు చెల్లించాం.24 గంటల త్రీఫేజ్ కరెంట్‌ను అందిస్తున్నాం అన్నారు. విద్యుత్ నష్టాలను తగ్గించేందుకు వ్యవసాయ ఫీడర్లు, గ్రామీణ ప్రాంతాలకు 24 గంటల త్రీఫేజ్ కరెంట్ ఇస్తున్నామన్నారు. ఇంధన రంగంలో సబ్సిడీలు, రాయితీలను ప్రభుత్వం కల్పిస్తోంది. రాష్ట్రంలో 19.41 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు పగటి పూట కరెంట్. తొమ్మిది గంటల ఉచిత్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. 1221 కి.మీల రోడ్ల మరమ్మతులకు రూ.490 కోట్లతో పనులు. ఆర్టీసీలో అద్దె ప్రాతిపదికన 880 బస్సులు.జగనన్న టౌన్‌షిప్‌ల కోసం ప్రతీ నియోజకవర్గంలో రెండు ఎంఐజీలేఅవుట్లు. 12,042 ప్లాట్లతో 30 ప్రాజెక్ట్‌లు చేపట్టాం.ఐటీ, విమానయన, పర్యాటక రంగంలో భోగాపురంలో మే మూడో తేదీన నిర్మాణ పనులు ప్రారంభించాం.మరో 30 నెలల్లో ఎయిర్‌పోర్టు ప్రారంభించేందుకు సిద్ధం. ఐటీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఐటీ పాలసీ 2021-24 ప్రవేశపెట్టాం.ఐటీ ఫలాలు చివరి మైలురాయి వరకు చేరేలా కృషి. 200 ఎండబ్ల్యూ డేటా సెంటర్ కోసం రూ.14,694కోట్ల పెట్టుబడి. మధురవాడలో ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ ఏర్పాటు. పర్యాటక రంగం అభివృద్ధికి ఏపీ టూరిజం పాలసీ 2020-2025 అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడంపై ఫోకస్ పెట్టామన్నారు.7,290 మందికి ఉపాధి కల్పించేలా రూ.3,685 కోట్ల పెట్టుబడి.వికేంద్రీకరణ విషయంలో వికేంద్రీకరణకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. 13 కొత్త జిల్లాలు ఏర్పాటు కావడంతో పరిపాలన ప్రజలకు మరింత చేరువైంది.2.6 లక్షల మంది వలంటీర్ల ద్వారా ప్రజలకు నేరుగా ప్రభుత్వ సేవలు. జగనన్న సురక్ష ద్వారా కోటి ధృవీకరణ పత్రాలను ఇంటి వద్దకే అందించాం. 35,44,866 ఎకరాల భూమి పేదలకు పంపిణీ, హక్కులు కల్పించాం. 20,24,709 మంది భూమి లేని నిరు పేదలకు ప్రయోజనం. మా ప్రభుత్వంలో పేదరికం 11.52 శాతం నుంచి 4.1 శాతానికి తగ్గింది.రాష్ట్రంలో వివిధ వర్గాల సంక్షేమానికి అమలు చేస్తున్న వైఎస్ఆర్ రైతు భరోసా,జగనన్న గోరు ముద్ద, విద్యా కానుక, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, డాక్టర్ వైఎస్సాఆర్ ఆరోగ్యశ్రీ,పెన్షన్ కానుక,కంటివెలుగు,నాడు,నేడు,వైఎస్సాఆర్ చేయూత,ఆసరా,మత్స్యకార భరోసా, వైఎస్సాఆర్ బీమా.జగనన్నతోడు తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు తీరును వివరించారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు.ఇతర రాష్ట్రాల ను ఆదర్శంగా మన రా ష్ట్రం నిలుస్తొందన్నారు.జగనన్న అమ్మఒడి పథకం ద్వారా సుమారు 46లక్షమందికిపైగా తల్లులకు ప్రయోజనం కలిగించామన్నారు,తద్వారా వారి బిడ్డలు మధ్యలో చదువు నిలిపివేయకుండా ఆయా బిడ్డల అమ్మలు చర్యలు తీసుకుంటారని భావిస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో నూరుశాతం సాక్షరతను సాధించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు.ఈ పథకం ద్వారా 1వ తరగతి నుంచి ఇంటరు చదువుకునే విద్యార్థులున్న తల్లులకు ఏడాది రూ.15వేల చొప్పున రూ.19,617 కోట్లు నేరుగా అమ్మఒడి ఖాతాల్లో వేసామన్నారు. మనబడి,నాడు,నేడు కార్యక్రమంలో 45వేల పాఠశాలలు,471 జూనియర్ కళాశాలలు,151 డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్లువివరించారు.సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి, 55607 అంగన్‌వాడీల అభివృద్ధికి మూడు విడుతల్లో రూ.17,805 కోట్లు కేటాయించామన్నారు.కొత్తగా 17వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికి అయిదు వైద్యకళాశాలల్లో తరగతులు జరుగుతున్నాయన్నారు.వచ్చే విద్యా సంవత్సరం మరో అయిదు కళాశాలల్లో తరగతులు ఆరంభమవుతాయన్నారు. సంక్షేమం అందరికి అందాలన్న ఉద్దేశంతో గడప,గడపకు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.జగనన్న విద్యాకానుక ద్వారా విద్యార్థులకు రూ.3700లు ఖరీదు చేసే విద్యాకిట్‌ను ఇస్తున్నామన్నారు.

# సీమ మీదుగా తిరిగే బెళగావి ఎక్స్‌ప్రెస్ భద్రాద్రి వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా బెళగావి-ఖాజీపేట-బెళగావీల మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం భద్రాచలం వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తె లిపాయి. బెళగావి నుంచి భద్రాచలం వెళ్లే నెంబర్07335 ప్రత్యేక డైలీ ఎక్స్‌ప్రెస్ రైలు ఖాజీపేటలో ప్రతిరోజూ ఉదయం 7:33/35, వరంగల్లు 7:48/50, కేసముద్రం 8:45/46, మహబూబాబాద్ 08:59/09:00, డోర్నకల్ 9:18/20, భద్రాచలంకు 11:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో భద్రాచలం నుంచి బెళగావి వెళ్లే నెంబర్ 07336 ప్రతిరోజు సాయంత్రం 4:35 గంటలకు భద్రాచలం నుంచి బయల్దేరి, డోర్నకల్ 5:43/45, మహబూబాబాద్ 05:58/6:00 కేసముద్రం 6:12/14, వరంగల్లు 6:53/55, ఖాజీపేట 7:18/20కు బయల్దేరుతుంది. కాగా బెళగావీ-జనగాం- బెళగావీల మధ్య రైళ్ల రాకపోకల వేళల్లో ఎలాంటి మార్పు లేదని సంబంధిత అధికారులు తెలిపారు.

# ప్రతి గ్రామంలో వారానికి ఓసారి ప్రవచనాలు జరగాలి

## అన్ని గ్రామాల్లో దేవాలయాలు నిర్మించాలి

### ధార్మిక సదస్సుముగింపులో స్వామీజీలు

**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ సనాతనధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు దేశంలోని పీఠాధిపతులు,మఠాదిపతులు ఏకం కావాలని పలువురు తమతమ అభిప్రాయాలు వెల్లడించారు. ఇందుకు టిటిడి ముందు వరుసలో ఉంటుందని స్వామీజీలు తెలిపారు. తిరుమల ఆస్థానమండపంలో మూడురోజులపాటు జరిగిన ధార్మికసదస్సు సోమవారం విజయవంతంగా ముగిసింది. చివరిరోజు పలువురు మఠాధిపతులు, పీఠాధిపతులు తమతమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రతి ఊరిలో వారానికి ఒకసారి ప్రవచనాలు, ప్రార్థన గురించి తెలపాలని, చిన్నపిల్లలకు భగవంతుని పట్ల అవగాహన కల్పించాలని ఉడిపి మఠం వేదవర్ధనస్వామి తెలిపారు. ప్రార్థన గురించి తెలిపి యువతను సన్మార్గంలో నడిపించడానికి కృషి చేయాలి. తిరుమల తిరుపతిదేవస్థానం చేస్తున్న ధార్మిక కార్యక్రమాలు చాలా బాగున్నాయని, సంతోషంగా ఉందన్నారు. వేదాలను భారతదేశం అంతటా ప్రచారం చేయాలని శ్రీరంగం పండరీకపురం ఆశ్రమం శ్రీనివాస గోపాల మహాదేశికన్‌స్వామి తెలిపారు. టిటిడి ఇప్పటికే భక్తులకు అద్భుతంగా సేవలందిస్తోందని, సప్తగిరి పత్రిక ద్వారా మరింతగా వివరాలు తెలియవస్తున్నాయి. శ్రీనివాసకల్యాణం ద్వారా అందరికీ భక్తిని చాటేలా చేస్తున్నారు. సమాజానికి సేవచేయడం వల్ల మనకు పుణ్యంకలుగుతుందని కర్నాటక చిత్రాపూర్‌మఠం విద్యేంద్రతీర్థస్వామి తెలిపారు. ధర్మాన్ని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుందని, హిందూ సనాతన ధర్మాన్ని అన్ని చోట్లా ప్రచారం చేయాలన్నారు. ఇలాంటి ధార్మికసదస్సులు నిర్వహిస్తున్న టిటిడి పాలకమండలి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సేవాకార్యక్రమాలను అంతర్జాతీయస్థాయికి వివరించాల్సిన అవసరం ఉందని వారణాసి శృంగేరి బ్రహ్మానందమఠం సదాశివ ఆశ్రమస్వామి అన్నారు.



# లక్నో జైలులో 63 మందికి హెచ్ఐవి!

**లక్నో, ఫిబ్రవరి 5:** ఉత్తరప్రదేశ్‌లోని లక్నో జిల్లా జైలులో కలకలం రేగింది. శిక్ష అనుభవిసునతన్న 63 మంది ఖైదీలకు హెచ్ఐవి పాజిటివ్అని నిర్ధారణ అయింది. డిసెంబరులో నిర్వహించిన పరీక్షల్లో 36 మందికి ఈ వైరస్‌సోకినట్లు తేలగా తాజాగా ఆ సంఖ్య మరింతపెరిగినట్లు అధికారులు వెల్లడించారు. అయితే వైరస్ వ్యాప్తికి గల కారణాలపై స్పష్టత కొరవడిందని వీరిలో చాలామందికిడ్రగ్స్ తీసుకునే అలవాటు ఉందని, వాటిని శరీరంలోకి ఎక్కించుకునే క్రమంలో ఒకరు ఉపయోగించిన సిరంజిని మరొకరు వాడటంవల్లే ఈవైరస్ వ్యాపించిందని ప్రాథమిక అంచనావేసారు. వీరందరికి ముందే హెచ్ఐవి ఉందని, ఈజైలులోకి వచ్చిన తర్వాత ఎవరికీ సంక్రమించలేదన్నారు. బాధితులందరికీ లక్నోలోని ఒక ఆసుపత్రిలో చికిత్స అందిస్తు న్నట్లు జైలు అధికారులు తెలిపారు. వారి ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు ఆరాతీస్తున్నా మన్నారు. గత ఐదేళ్లలో ఈజైలులో ఇంతపెద్ద మొత్తంలో హెచ్ఐవికేసులు బయటపడటం ఇదే తొలిసారి. దీనికి గల కారణాలనుగుర్తించేందుకు ప్రత్యేకంగా దర్యాప్తుచేపడుతున్నట్లు తెలిపారు. ఒక్కసారిగా భారీ సంఖ్యలోకేసులు నమోదు కావడంతో ఇక్కడ మిగిలినఖైదీల ఆరోగ్యభద్రతపై ఆందోళన వ్యక్తం అవుతోంది. కేసుల సంఖ్య పెరగకుండా వైద్య ఆరోగ్యశాఖ సూచనమేరకు నియంత్రణ చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

# మంత్రి పెద్దిరెడ్డి తల్లిపాలు తాగి రొమ్ముగుద్దే రకం : కామన ప్రభాకరరావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తల్లి పాలు తాగి రొమ్మును గుద్దినట్లు మాట్లాడుతున్నాడని కోనసీమ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభాకరరావు వైసిపి మంత్రులపై ధ్వజమెత్తారు. నిన్న కాంగ్రెస్ పార్టీను ఒక శవంతో పోల్చిన మంత్రి పెద్దిరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ పెద్దిరెడ్డి మీ రాజకీయ జీవితం ఎక్కడి నుండి ప్రారంభమైంది తెలుసుకుని మాట్లాడటం మంచిదని, నీకు రాజకీయ భిక్ష పెట్టిన తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం నీ దిగజారుడు తనానికి నిదర్శనమని కామన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నీవు శవంగా పోల్చడం నీవు మీ ప్రభుత్వం వైఎస్ షర్మిల బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి మీ నాయకుడు మీరు అభద్రతకు లోనై ఏం మాట్లాడాలో తెలియకుండా పిచ్చపిచ్చగా మాట్లాడుతూ అధికారం కోల్పోతున్నాం అన్న భయంతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మీరు చేస్తున్న విమర్శలు ప్రజలు గమనిస్తున్నారని తొందరలోనే నీకు ప్రజలు గుణపాటం చెబుతారని, ఇప్పటికైనా మంచిగా మీరు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని కాంగ్రెస్ పార్టీకి క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంటెద్దు బాబి, మహమ్మద్ ఇస్మాయిల్ ఆరిఫ్, కుడిపూడి శ్రీను, వడ్డీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాకాణీ.. చంద్రబాబు కాళ్లు పట్టుకున్న నువ్వు విచారణకు పిలవమంటావా?

## టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నెల్లూరు ఫిబ్రవరి 5, ప్రభాతవార్త-వైద్యం తనపై నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన కేసులో నువ్వు 7ఏళ్ళు కటకటాపాలు అవడం ఖాయమని, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పష్టంచేశాడు. సోమవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని గాంధీనగర్‌రోడ్డులో ఉన్న సోమిరెడ్డి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులో జరిగిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఫైళ్ళ దొంగతనం కేసులో కుక్కే గెలిచిందన్నాడు. పాత ఇనుముకోసం ఇద్దరు దొంగలు కోర్టు ఆవరణలోకి వెళితే కుక్క అరిచిందని, 17కోర్టులున్న సముదాయంలో కాకాణి కేసుకు సంబంధించిన ఫైళ్ళు ఉన్న కోర్టులోకే దొంగలు వెళ్ళేలా కుక్క మొరిగిందని, ఆనాటి ఎస్పీ విజయరావు చెప్పడం సిగ్గుచేటన్నాడు. విజయరావు చెప్పిన మాటనే నేడు సీబిఐ చెప్పడం దారుణమన్నారు. అయితే ఆ ఫైళ్ళ దొంగతనం కేసులో చివరిగా లబ్ధి పొందింది మాత్రం గోవర్ధన్‌రెడ్డేనన్నారు.

# హెచ్-4 వీసాదారులకు శుభవార్త

## 'వర్క్ ఆథరైజేషన్' బిల్లు ఆమోదానికి గ్రీన్ సిగ్నల్!




**వాషింగ్టన్, ఫిబ్రవరి 5:** అమెరికాలో హెచ్-4 వీసా కలిగిన వారికి ఊరటనిచ్చే కీలక బిల్లును త్వరలో సెనెట్ ఆమోదించనుంది. దీంతో సుమారు లక్ష మందికి లబ్ధి చేకూరనుంది. ఆదివారం అమెరికన్ సెనెట్‌లో రిపబ్లికన్‌లు, డెమోక్రాట్‌ల మధ్య జరిగిన సుదీర్ఘ చర్చల్లో 'జాతీయ భద్రతా ఒప్పందానికి' ఆమోదం తెలిపేందుకు ఇరు వర్గాలు అంగీకరించాయి. హెచ్-1బి వీసాదారులు జీవిత భాగస్వాములు, 21 యేళ్లలోపు వయసున్న వారి పిల్లలు ఉద్యోగం చేసుకోవడానికి వీలుగా హెచ్-4 వీసాలు జారీచేస్తుంటారు. హెచ్-4 వీసాదారులు అమెరికాలో ఉద్యోగం చేయాలంటే తప్పనిసరిగా ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్, ఐ-765 కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తు ప్రక్రియ పూర్తయి ఆథరైజేషన్ వస్తేనే వారు ఉద్యోగం చేసేందుకు అవకాశం లభిస్తుంది. అయితే ఇది పూర్తవడానికి యేడాది సమయం పడుతుంది. దీనివల్ల హెచ్-4 వీసాదారులు ఉద్యోగావకాశాలు కోల్పోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతమున్న నిబంధనలు మార్చి హెచ్-4 వీసాలు జారీ చేస్తుంటారు. హెచ్-4 వీసాదారులు అమెరికాలో ఉద్యోగం చేయాలంటే తప్పనిసరిగా ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్, ఐ-765 కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తు ప్రక్రియ పూర్తయి ఆథరైజేషన్ వస్తేనే వారు ఉద్యోగం చేసేందుకు అవకాశం లభిస్తుంది. అయితే ఇది పూర్తవడానికి యేడాది సమయం పడుతుంది. దీని వల్ల హెచ్-4 వీసాదారులు ఉద్యోగావకాశాలు కోల్పోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతమున్న నిబంధనలు మార్చి హెచ్-4 వీసాదారులకు 'ఆటోమేటిక్‌గా వర్క్ ఆథరైజేషన్' కల్పించేలా రూపొందించిన బిల్లుకు ఆమోదం తెలపనున్నట్లు వైట్‌హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్తగా తీసుకొస్తున్న బిల్లు మన దేశాన్ని బలోపేతం చేయడంతో పాటు సరిహద్దులను సురక్షితం చేస్తుంది. చట్టబద్ధంగా వలసలకు అవకాశం కల్పిస్తుంది' అని బైడెన్ తెలిపారు. 'ఈ విధానం కింద యేటా 18 వేల మందికి ఉపాధి ఆధారిత గ్రీన్ కార్డులను జారీచేస్తారు. ఐదేళ్లలో సుమారు 1,58,000 మందికి లబ్ధి కలుగుతుంది. అలాగే యేడాదికి 25వేల మంది కె-1, కె-2, కె-3 వలసేతర వీసా ఉన్నవారితో పాటు, లక్ష మంది హెచ్-4 వీసాదారులకు తమ జీవిత భాగస్వామి పనిచేసే ప్రాంతంలో ఉద్యోగం చేసే అవకాశం లభిస్తుంది' అని వైట్‌హౌస్ వెల్లడించింది. హెచ్-4 వీసా కలిగిన వారు ఉద్యోగాలు చేసుకొనే అవకాశాన్ని కల్పిస్తూ 2015లో ఒబామా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందఇ. దీంతో శాస్త్ర సాంకేతిక రంగాల్లో నైపుణ్యం కలిగి ఉద్యోగం కోసం అమెరికా వెళ్లిన వారికి ఆర్థికంగా కొంత ఊరట లభించింది. ఈ వీసాలు పొందిన వారిలో ఎక్కువగా భారతీయ మహిళలే ఉన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత వీటిపై ఆంక్షలు విధించారు. దీంతో వివిధ రంగాల్లో నిపుణులైన భారతీయులు ఉద్యోగావకాశాలు కోల్పోయారు.


శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకుంటున్న రష్యాదేశస్తులు

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో శివరాత్రికి సన్నాహాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని పంచభూత లింగాల్లో వాయులింగే శ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు సిద్దమౌతుంది. ఓ వైపు పాలకుల ఆదేశాలతో అధికారులు పరుగులు తీస్తున్నారు. పనుల నిర్వహణలో తలమునకలై ఉన్నారు. వచ్చేనెల 3 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు ప్రారంభం కానున్నాయి. అయితే ఇక్కడి ఆలయానికి నియమించిన ఇఒ నాగేశ్వరరావు ఇంకా బాధ్యతలు చేపట్టలేదు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో అత్యధిక ప్రాధాన్యత కల్గిన ఉత్సవం మహాశివరాత్రి.ఈ ఉత్సవాలను 13రోజుల పాటు బ్రహ్మోత్సవాలుగా నిర్వహించటం ఆనవాయితిగా వస్తుంది.ఈ నేపథ్యంలో ఈ నెలంతా ఆలయంలో ఉత్సవాల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు.ఈ నెల 9న శ్రీకాళహస్తీశ్వ రాలయంలో తై అమావాస్య సందర్భంగా భక్తుల సందడి అధికంగా ఉంటుంది. ఈ నేల 9 వ తేది శుక్రవారం వస్తుంది. ఆ రోజు భరద్వాజ మహాముని తపస్సు చేసిన భరద్వాజ తీర్థంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు, పూజలు నిర్వహిస్తారు.ఈ ఉత్సవాన్ని స్థానికుల అత్యధిక సంఖ్యలో పాల్గొంటారు. ఏడాదిలో ఒకే ఒక రోజు లోబావిలో స్వామి అమ్మవార్లను తరలించి అక్కడ సేవలందిస్తారు. ఈ మేరకు భరద్వాజ మహర్షి పూజలు నిర్వహించిన 'భరద్వాజేశ్వరుని లింగానికి' విశేష పూజలు నిర్వహిస్తారు. తరువాత గ్రామోత్సవం నిర్వహిస్తారు. కాగా ఈనెల 16న రథ సప్తమి. ఈ ఉత్సవానికి కూడా అత్యంత ప్రాధాన్యత ఉంది. సూర్యప్రభవాహనంపై స్వామి అమ్మవార్లను గ్రామోత్సవం నిర్వహిస్తారు. కాగా 20న భీష్మఏకాదశిని నిర్వహిస్తారు. 24న పవిత్ర స్వర్ణముఖిలో ఏటి ఉత్సవాన్ని నిర్వహిస్తారు.ఇక్కడ పంచమూర్తులను తీసుకెళ్ళి పూజలు నిర్వహిస్తారు. త్రిశూల స్నానాన్ని నిర్వహిస్తారు. ఉత్సవం ప్రాధాన్యతను వివరిస్తారు.ఈ ఉత్సవానికి పట్టణం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు, మహిళా భక్తులు హాజరౌతారు. ఈ నెల 25న తెప్పోత్సవం నిర్వహిస్తారు.ఈ మేరకు ఏర్పాట్లు ను అధికారులు చేపట్టారు. శివయ్య సేవలో రష్యా భక్తుల పూజలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇటీవల కాలంలో విదేశీ భక్తులు పూజలు జరుపుకుంటున్నారు.ఈ నేపథ్యంలో సోమవారం స్వామి అమ్మవార్లకు ప్రతిపాత్రమైన రోజు.సాధారణంగా భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. అలాగే రాహుకేతు నివారణ పూజలు జరుపుకోటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో రష్యా దేశస్థులు రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకున్నారు.

# మృత్యుంజయస్వామికి అభిషేకం

**శ్రీకాళహస్తి, జనవరి 5 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభి షేకాలతో పునీతమౌతుంది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల వినరగహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్య క్రమూలు నిర్వహించారు. శ్రీ కాళహస్తీశ్వ రాల యంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమ వారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వ హించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆన వాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షా భావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్న పుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించేవారు.

# భీమవరం మావుళ్లమ్మకు దుర్గమ్మ సారె

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 5, ప్రభాత'వార్త' :** ప్రపంచ ప్రసిద్ది గాంచిన బీమవరం మావుళ్ళమ్మ అమ్మవారికి ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మ సోమవారం సారెను పంపింది. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు ఆదేశాల మేరకు వైదిక పండితులు సారెను మావుళ్ళమ్మ దేవస్థానంఅధికారులకు అందజేయగా అక్కడ దుర్గమ్మ సమర్పించిన సారెకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మావుళ్ళమ్మ దేవస్థానం వేదపండితులు తదుపరి మావుళ్ళమ్మ అమ్మవారికి ఆ సారెను సమర్పించారు. వైదిక పండితులు ఉండి శ్రీనివాస్ శాస్త్రి, కుందుర్తి శేఖర్‌శర్మ, దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు వెంకట రాజు, ఫెస్టివల్ సెక్షన్ కె శ్రీనివాస్ రెడ్డిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ కు అలంకరణ నిమిత్తం 25 గ్రాముల బరువైన 3 బంగారు నాణేలను సోమవారం వైజాగ్‌కు చెందిన శ్రీకాంత్ వర్మ సాగి, ఆయన కుటుంబ సభ్యులు ఆలయ అధికారులకు అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం పలికి దుర్గమ్మ చిత్రపటాన్ని అందజేశారు. దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రాలను బహుకరించారు. ధర్మ పథంలో భాగంగా దుర్గమ్మ ఆలయంలో శ్రీ అమ్మవారిని కీర్తిస్తూ సాగిన కీర్తనలకు కళాకారిణులు అందించిన నృత్య ప్రదర్శనలు భక్తులను అలరించాయి. మహాగణపతి ం అంటూ ప్రారంభమైన ఈ నృత్యరీతులు నారాయణాచ్యుత, కొండలలో నెలకొన్న, ముద్దుగారే యశోద, చక్కని తల్లికి చాంగుభళా అంటూ కొనసాగి అటుపై నందగోపాల, జయజనార్ధన వంటి కీర్తనలతో ఆబాల గోపాలన్ని భక్తితన్మయత్వంలో ఓలలాడించాయి. శ్రీ నాట్యతరంగిణి డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన లితిక, లోహిత, వైష్ణవి, రిత్విక, మణిపూజిత, లాస్య, హర్షవర్ధిని, వేదాన్సి, అక్షయ, చందన, పూర్విక, హరిణి, దుర్గాదేవిశ్రీ లు తమ నత్యాలతో అలరించారు.



## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంపై అవగాహన :డా.కుప్పిలి సురేష్‌బాబు



పీఎం పాలెం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

క్యాన్సర్ వచ్చిన రోగం కంటే ఆరోగ్యం మీద భయమే మనిషిని మరింత కుంగదీస్తుంది, ప్రపంచ కేన్సర్ దినం ఒక ముఖ్య ఉద్దేశం క్యాన్సర్‌పై అపోహలను తొలగించి, ప్రజలకు అవగాహన కలిగించి, సరైన చికిత్స, అందించి, మరణాలను నివారించడం, ఒకసారి శరీరంలో క్యాన్సర్ వస్తే జీవితాంతము నరకమే. ప్రారంభంలో క్యాన్సర్ను గుర్తిస్తే చికిత్స సాధ్యమే, క్యాన్సర్ అంటే ఏమనగా సాధారణంగా మన శరీరంలో కణ విభజనలు ఒక క్రమ పద్ధతిలో నియంత్రించబడుతుంది. కొన్ని సందర్భాలలో కణాల పెరుగుదలలో నియంత్రణ లేనందువల్ల చాలా వేగంగా అస్తవ్యస్తంగా విభజన చెంది ఏర్పరిచే కణ సమూహాలను ట్యూమర్ లేదా కనితి అని అంటారు. ఈ రకమైన పెరుగుదలకు ఒక స్పష్టమైన విధి ఉండదు. ఈ కేన్సర్ ప్రపంచంలో అత్యంత ఖరీదైన వ్యాధి, మూడింట రెండు వంతుల మరణాలు క్యాన్సర్ మరణాలు, పేద మధ్యతరగతి దేశాల్లోనే సంభవిస్తాయి. క్యాన్సరు శరీరంలో ఏ భాగానికైనా రావచ్చు అనగా నోరు, గొంతు, ఎముకలు, చర్మము, థైరాయిడ్, గర్భాశయం, మొదల గునవి. దీనికి లింగ భేదం గాని వయోభేదం గాని లేదు. కారణాలు ఏమనగా వైరస్ ఆంకో జన్యువుల ప్రభావం వలన, ట్యూమర్ అణచివేత జన్యువులను కోల్పోవడం, వాటిలో ఉత్పరివర్తనాలు కలగటం, క్రోమోజోములు అరుదుగా స్థానభ్రంశం చెందడం, కొన్ని రకాల కాలుష్యం, రేడియేషన్, రసాయనాలు, మద్యం, పొగ త్రాగడం, ఆహార పదార్థంలో రంగులు, రసాయనాలు, వాడడం హార్మోన్ లు అధికంగా వాడడం, అధిక బరువు, కాలుష్యం, క్రిమిసంహారకాలు, తరచూ వేధించే ఇన్ఫెక్షన్స్, గర్భాశయ ముఖ ద్వారం మనకు వచ్చే క్యాన్సర్ కారణమైన హెచ్పీవీ వైరస్ కాబట్టి దీనికి వ్యాక్సిన్ ద్వారా నివారించవచ్చు, లక్షణాలు ఏమనగా శరీరం మీద మానని పుండు, అసహజ రక్తస్రావము, కనితి పెరుగుతుండడం, తగ్గని వేధించే దగ్గు, గొంతు బొంగురు పోవడం, మింగడం కష్టంగా ఉండడం, మలంలో రక్తం పడడం, మలవిసర్జనలో మార్పు రావడం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఏమనగా క్యాన్సర్ నివారణకు భౌతిక, శారీరక పరీక్ష, వ్యాధి సంబంధిత పరీక్షలు, ఎండోస్కోపీ, లారెంజ్ స్కోపీ, బ్రాంకో స్కోపీ, వ్యాధి దశను తెలుసు కొనుటకు జీవాణు పరీక్ష లేదా బయాప్సి, పెట్ స్కాన్, ఎంఆర్ఐ, సిటి స్కాన్, ఎక్రే తదితర పరీక్షలు. చికిత్స ఏమనగా శస్త్ర చికిత్స, కీమోథెరపీ, రేడియోథెరపీ, ఇమ్యునో థెరపీ, మొదలగు చికిత్సలు ఆరోగ్యకరమైన జీవన శైలి, మార్పులు చేసుకోవడం. క్యాన్సర్ ఏదో ఒక శరీర భాగానికి పరిమితమై ఉంటే దానిని బెనిన్ ట్యూమర్ అంటారు. అలా కాకుండా ఒక కనితి చుట్టుపక్కల అవయవాలను కూడా ప్రభావితం చేస్తే దానిని మాలిగ్నెంట్ ట్యూమర్లు అంటారు. దేహంలో ఏర్పడిన ప్రాంతం నుంచి వేరొక ప్రాంతంలోకి చేరి ద్వితీయ ట్యూమర్లను ఏర్పడడాన్ని మేటస్టాసిస్ అంటారు, ప్రారంభంలోనే క్యాన్సర్‌ను గుర్తించి తగిన చికిత్స చేస్తే క్యాన్సర్‌ను నివారించడం పెద్ద కష్టమేమీ కాదు... పై విధంగా క్యాన్సర్ పై అవగాహనను లక్షణాలను చికిత్సను సమాజ సేవలో భాగంగా ది పి ఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్‌బాబు తెలిపారు.

## రంపచోడవరం నూతన తహశీల్దారుగా కృష్ణ జ్యోతి



రంపచోడవరం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

రంపచోడవరం నూతన తహశీల్దారుగా ఎ.కృష్ణ జ్యోతి పదవి బాధ్యతలు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో చేపట్టడం జరిగింది, ఈ సందర్భంగా తహశీల్దార్ ఎ.కృష్ణజ్యోతి మాట్లాడుతూ ఏలూరు జిల్లా చింతలపూడి మండలంలో తహశీల్దారుగా కొంతకాలం పనిచేయడం జరిగిందని అదేవిధంగా చింతలపూడి మండలం నుండి రంపచోడవరం మండల తహశీల్దారుగా ప్రభుత్వం నియమించడం జరిగిందని ఈరోజు పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ మండలానికి సంబంధించిన రెవెన్యూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండడం జరుగుతుందని ఆమె తెలిపారు. నూతన తహశీల్దార్‌గా పదవ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ బి.రాజు, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ఎం.విఘ్నేష్, సీనియర్ అసిస్టెంట్లు ఎన్. చెల్లాయమ్మ, డి.ఇందిరా బాయ్, సాయి, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది తదితరులు నూతన తహశీల్దార్ వారికి స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

## మారుమూల గిరిజన గ్రామాలకు కరెంటు సదుపాయం



రంపచోడవరం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో ఏడు మండలాల కొండరెడ్డి పివిటీజీల గ్రామాలకు కరెంటు సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని రంప చోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్మన్ పథకం ద్వారా ఏజెన్సీలోని పివిటిజీలు నివసిస్తున్న గ్రామాలకు రూ.14.96 కోట్ల వ్యయంతో కరెంటు సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రంపచోడవరం మండలంలోని 45 గ్రామాలకు 45 కుటుంబాలకు, అడ్డతీగల మండలంలోని 40 గ్రామాలకు 253 కుటుంబాలకు, దేవీపట్నం మండలంలోని 14 గ్రామాలకు 48 కుటుంబాలకు, గంగవరం మండలంలోని 12 గ్రామాలకు 57 కుటుంబాలకు, మారేడుమిల్లి మండలంలోని 67 గ్రామాలకు 894 కుటుంబాలకు, రాజవొమ్మంగి మండలంలో 47 గ్రామాలకు 253 కుటుంబాలకు, వై.రామవరం మండలంలోని 87 గ్రామాలకు 1269 కుటుంబాలకు కరెంటు సౌకర్యంతో పాటు కరెంట్ మీటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా మొత్తం ఏడు మండలాలలోని 314 గ్రామాలకు 3229 కుటుంబాలకు 144 కరెంటు ట్రాన్స్‌ఫార్మర్లతో 189 కిలోమీటర్లలో 3800 కరెంటు స్తంభాలు ఏర్పాటుతో ఫిబ్రవరి చివరినాటికి ప్రతి పివిటీజి ఇంటికి కరెంటు మీటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఇప్పటివరకు 930 కుటుంబాలకు కరెంట్ సౌకర్యంతో పాటు కరెంటు మీటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పైన ఉదహరించిన పనులన్నీ రంపచోడవరం ఏపీఈపి డీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.డి యూసఫ్ ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## తత్కాల్ పథకం ద్వారా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫీజు చెల్లించాలి...



హుకుంపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫీజు చెల్లించని విద్యార్థులకు తత్కాల్ పథకం ద్వారా అదనపు రుసుముతో ఈనెల 10వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా చెల్లించడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే.సింహాద్రి నాయుడు తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు పరీక్ష ఫీజు చెల్లించని ఇంటర్మీడియట్ రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## 7న మెగా రక్తదాన శిబిరం...



హుకుంపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, చైర్మన్‌ల అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ పిఓ అభిషేక్‌ల ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 7న మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్టు స్థానిక ఎంపీడీవో వెంకటరావు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో పలువురు గర్భిణులు, బాలింతలు, రక్తహీనతతో బాధపడుతున్నారని, వారిని దృష్టిలో పెట్టుకుని ఈ శిబిరం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. శిబిరంలో మండలంలోని 33 పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గిరిజన యువతీ, యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాలని ఆయన కోరారు. శిబిరానికి జిల్లా కలెక్టర్, పీవో హాజరుకానున్నారని ఆయన తెలిపారు.

## నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు



హుకుంపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

16 లీటర్లు నాటుసారా విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్టు స్థానిక ఎస్ఐ బి.సతీష్ పేర్కొన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో కొట్నాపల్లి పంచాయితీ మత్స్యపురం గ్రామానికి చెందిన బురిడీ బొజ్జన్న వద్ద 16 లీటర్లు నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ గ్రామంలో నాటుసారా అమ్ముతున్నారనే సమాచారంతో తనిఖీలు చేపట్టగా బొజ్జన్న విక్రయిస్తున్నట్టు సమాచారం మేరకు పట్టుకున్నామని ఉన్నారు. ఈవ్యక్తిపై కేసు నమోదు చేసి సోమవారం రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ తెలిపారు. గ్రామాల్లో నాటుసారా, బెల్టు షాపులు, విక్రయాలు నిర్వహించిన వారిపై కేసులు పెడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ముండ్రో, దాస్, జయకుమార్ పాల్గొన్నారు.

### టిడిపి సీనియర్ నాయకుడు కొట్టగుల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో
## రాకదలిరా బహిరంగ సభలో వాటర్ ప్యాకెట్లు, బాటిల్స్ పంపిణీ

పాడేరు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త



రా కదలిరా కార్యక్రమంలో వద్దాది మాడుగుల నియోజకవర్గంలో కోటపాడు మండలం కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గం విశాఖ ఉమ్మడి జిల్లా కొట్టగుల్లి సుబ్బారావు, పాడేరు నియోజకవర్గానికి చెందిన ఐదు మండలాల టిడిపి సీనియర్ నాయకులతో తరలి వెళ్లారు. ఈ రా కదలి రా బహిరంగ సభలో విశాఖ ఉమ్మడి కొట్టగుల్లి సుబ్బారావు ఉచిత మంచినీటి వాటర్ ప్యాకెట్లు.. వాటర్ బాటిల్ ప్రజలకు అందజేస్తూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు 2024లో ముఖ్యమంత్రి చేసుకోవాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ పిన్నయ్య దొర, టిడిపి నాయకులు నారాయణ, చింతగొంది, భీమరాజు, చించే సూర్యనారాయణ, టిఎన్ఎస్ఎఫ్ వినోద్, మాజీ సర్పంచ్ బాకూరు బాలరాజు, రమణ, ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు పూసర్ల గోపి, వర్తక సంఘం నాయకులు సత్యవరపు మోహన్ (బుజ్జి) బీసీ సెల్ సెక్రటరీ ప్రశాంత్, పాడేరు నియోజకవర్గం నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యం
### రెండు కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి నేటి వరకు గిరిజన ప్రాంతాల్లో మౌలికవస్తుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్న విషయాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మరోసారి పునరుద్ఘాటించారు. ముంచంగిపుట్టు మండలం మాలగుమ్మి నుంచి బి.బాదిపుట్టు వరకు రెండు కోట్ల రూపాయలతో నిర్మించిన బీటీ రోడ్డు పనులకు సుభద్ర కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ఇదివరకు ఏలిన ప్రభుత్వాలు గిరిజన ప్రాంతాల్లో మౌలిక వస్తువుల కల్పనకు కనీసం కృషి కూడా చేయలేకపోవడం దురదృష్టకరమన్నారు. ఈరోజు గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక అవసరాలైన విద్య, వైద్యం, రహదారులు, త్రాగునీరు వీటికి ప్రథమ ప్రాధాన్యం ఇచ్చినటువంటి ప్రభుత్వం తమదన్నారు. ఇదివరకు ఎప్పుడూ చూడని విధంగా విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పులతో నాడు-నేడుతో చేపట్టిన పాఠశాలల నిర్మాణాలు కొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉన్నామన్నారు. ఇంతకుముందు మాదిరిగా కాకుండా గ్రామాలకే వైద్యులు వెళ్లి ఇంటి వద్ద వైద్య సేవలు అందించేటటువంటి పరిస్థితిని జగన్మోహన్ రెడ్డి తీసుకురావడం జరిగిందని ఆమె తెలిపారు. గిరిజన పక్షాన జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారనేందుకు ఇంతకన్నా సాక్ష్యం ఇంకేం కావాలన్నారు. గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాలని నిరంతరం తపిస్తున్నారని ఆయన తెలిపారు. గిరిజనులు ఎప్పటి నుంచో ఎదుర్కొంటున్న వైద్య సమస్యకు శాశ్వత పరిష్కారం పాడేరులో మెడికల్ కాలేజ్ ఏర్పాటేనని ఆమె పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి మండలాలను అనుసంధానం చేస్తూ రహదారుల నిర్మాణం చాలా వేగవంతంగా జరుగుతుందన్నారు. పేదల ఆర్థిక పురోభివృద్ధికి సంక్షేమ పథకాల రూపంలో ఆర్థిక సహకారం అందిస్తూనే మరోపక్క అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని ఆమె కోరారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితే గిరిజన ప్రాంతంలో జరుగుతున్న మెడికల్ కాలేజ్ నిర్మాణం, విద్యావ్యవస్థలో మార్పులు, వైద్య వ్యవస్థలో మార్పులు మరింత ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుందని అందువల్లే జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, అరకు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజా రమేష్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, స్థానిక ఎంపీటీసీ కొండమ్మ, స్థానిక సర్పంచ్ వి.రత్నాలమ్మ, సుజనకోట ఎంపిటిసి సుబ్బలక్ష్మి, జేసిఎస్ జిల్లా కన్వీనర్ జగబంధు, వైఎస్ఆర్సిపి నాయకులు జయదేవ్, జేసీఎస్ మండల కన్వీనర్ కొండలరావు, దేవా, తిరుపతి, మోహన్, గణేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## విడివికె ఉత్పత్తులతో మెరుగైన జీవనోపాధి: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త



వన్ ధన్ వికాస కేంద్రాలతో గిరిజన మహిళలకు జీవనోపాదులు మెరుగు పడతాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక జిసిసి కార్యాలయం ఎదురుగా విస్తర్ల తయారీ విడివికెను ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, డి.ఆర్.డి.ఏ, ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.మురళితో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడివికె ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విడివికె ఏర్పాటుతో 20 గిరిజన కుటుంబాలకు ఉపాధి మెరుగుపడుతుందన్నారు. విడివికెలకు అడ్డాకుల సేకరణ, చెల్లింపులపై అడిగి తెలుసుకున్నారు. వన్‌ధన వికాస కేంద్రాలను సక్రమంగా నిర్వహించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, పాడేరు వి.డి. వి.కె.సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### పాడేరు ఘాట్‌లో ఆర్టీసీ బస్సు రోడ్డు ప్రమాద బాధితులకు
## నేటికీ పరిహారము ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం
### ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ



పాడేరు, ఫిబ్రవరి5, ప్రభాతవార్త

పాడేరు ఘాటిలో ఆర్టీసీ బస్సు బోల్తా పడి కొంత మందికి ఎముకలు విరిగి మరి కొంతమంది స్వల్ప గాయాలు పాలైన బాధితులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం 2023 ఆగస్టు 20న విశాఖపట్నం వైపు నుండి వస్తున్న ఆర్టీసీ బస్సు పాడేరు ఘాటిలో బోల్తా పడి ఇద్దరు వ్యక్తులు చనిపోగా మరి కొంతమందికి ఎముకలు విరిగిపోయింది. మరి కొద్ది మందికి స్వల్ప గాయాలు పాలైన పరిస్థితి ఉంది. ప్రమాదం జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చనిపోయిన ఒక్కొక్క కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం ఎముకలు విరిగిపోయిన ఒక్కొక్క బాధితులకు రూ.5 లక్షల స్వల్ప గాయాలు అయిన ఒక్కొక్కరికి రూ.1 లక్ష ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం విధితమే. ప్రమాదం జరిగిన వెంటనే రాష్ట్ర మంత్రి, జిల్లా అధికారులు ఘటన స్థలానికి చేరుకొని బాధితులందరికీ మెరుగైన చికిత్స ప్రమాదంలో గాయపడిన వారికి నష్ట పరిహారం ఇస్తామని ప్రకటించారు కానీ నేటిక ఐదు నెలలు గడుస్తున్న ప్రమాదా బాధితులకు పరిహారం అందించకపోవడం చాలా దుర్మార్గమని వారు అన్నారు. ప్రమాద బాధితులు జిల్లా అధికారుల చుట్టూ తిరిగిన ప్రయోజనం శూన్యంగా కనిపిస్తుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన రెండు కుటుంబాలకి మాత్రమే పరిహారం అందింది. మిగతా బాధితులకు ఎముకలు విరిగి స్వల్పగల గాయాలు పాలైన వారికి ఇప్పటివరకు ఎటువంటి పరిహారం అందించకపోవడం ఇంతకన్నా దుర్మార్గమైన పరిస్థితి ఇంకేమీ లేదని తక్షణమే రోడ్డు ప్రమాద బాధితులకు పరిహారం అందించాలని లేనిపక్షంలో రోడ్డు ప్రమాద బాధితులతో ఆందోళన చేయడానికి కూడా వెనకాడబోమని వారన్నారు. రోడ్డు ప్రమాద బాధితులు కుంబిడి సుబ్బలక్ష్మణరావు, బోయిన నాగేశ్వరరావు, కిలో బోడరాజు, కుర్ర బుంజుబాబు, వంతల కోటి బాబు, పాంగి సింహాద్రి, పర్లాబు ప్రభ, గేమేలి నాగేష్, తాంగుల జ్యోతి పాల్గొన్నారు.

## 33 టన్నుల చెర్రీ కాఫీ వేలం ద్వారా విక్రయం

పాడేరు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త



చింతపల్లి ఎకో పల్పింగ్ యూనిట్, మాక్స్ సంస్థ సేకరించిన 33 మెట్రిక్ టన్నుల చెర్రీ కాఫీ నిల్వలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ పీవో వి.అభిషేక్‌తో కలిసి వేలం ద్వారా విక్రయించారు. ముందుగా ప్రకటించిన మేరకు కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో 150 మెట్రిక్ టన్నుల పార్చిమెంట్ కాఫీ నిల్వలకు, 33 మెట్రిక్ టన్నుల చెర్రీ కాఫీ నిల్వలకు సోమవారం వేలం నిర్వహించారు. 33 మెట్రిక్ టన్నుల చెర్రీ కాఫీ నిల్వలను పాడేరు పట్టణానికి చెందిన మోదమాంబ ట్రేడర్స్ సయ్యపు రెడ్డి శ్రీనివాస్ కిలో చెర్రీని రూ.140లకు కొనుగోలు చేయడానికి వేలంలో ముందుకు రావడంతో ఆయనకు విక్రయించడానికి జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. పార్చిమెంట్ కాఫీ కిలో రూ.200లు వరకు వేలంలో ధర పలికింది. రూ.305లకు తక్కువకు విక్రయించేది లేదని పార్చిమెంట్ కాఫీ విక్రయాలను నిలుపుదల చేశారు. కాఫీని విక్రయించగా వచ్చిన లాభాలను కాఫీ రైతులకు బోనస్‌గా చెల్లించవలసి ఉందని మంచి ధర వచ్చే వరకు వేసి ఉంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాఫీ సహాయ సంచాలకులు ఎన్.అశోక్, కాఫీ బోర్డు డి.డి.రమేష్, ఎకో పల్పింగ్ యూనిట్ అకౌంటెంట్ సత్యనారాయణ, బెంగుళూరుకు చెందిన పలువురు ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల ధ్వంసం కేసులో 21 మందిపై బైండోవర్ కేసు నమోదు



పాడేరు, ఫిబ్రవరి5,ప్రభాతవార్త

పెదబయలు మండలం ఎర్రబయలులో జరిగిన ఇళ్ల ధ్వంసం కేసులో 21 మందిపై మండల తహ శీల్దార్ కార్యాలయంలో వద్దకు పిలిచి బైండోవర్ కేసు నమోదు చేశారు. వీరంతా సత్ప్రవర్తన కలిగి వుండాలని ప్రజలతో మంచి సంబంధాలు కలగా లని ఇరువై మందికి బైండోవర్ చేయడం జరిగింది. ఈ విషయంపై ఎస్ఐ మనోజ్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ రంగారావు మాట్లాడుతూ ఇకపై ఎటువంటి నేరాలకు పాల్పడిన ప్రభుత్వానికి జరిమాన కట్టవల్సి ఉంటుందని వారు స్పష్టం చేశారు. వారందరిని మంచి ప్రవర్తనతో ఉండమని చెప్పడంతో పాటు అలా లేని యెడల జైలు పాలయ్యే అవకాశం ఉందని ఎస్ఐ, డిప్యూటీ డిప్యూటీ తహశీల్దార్ హెచ్చరించారు.

## ప్రియుడి విష ప్రయోగంతో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ మృతి

నర్సీపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



ప్రియుడి విష ప్రయోగంతో నర్సీపట్నంకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మాధరి సోమవారం తెల్లవారుజామున విశాఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. ప్రియుడు శేఖర్ తన కుమార్తె పై విష ప్రయోగం చేశాడని మృతురాలి తల్లి అమ్మాజీ ఫిర్యాదు మేరకు రెండు రోజుల క్రితం పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మాధురి మరణించడం ఆమె కుటుంబంలో విషాదం నెలకొంది. నర్సీపట్నంకు చెందిన మాధురి నాతవరం మండలం వెన్నెలపాలెంకు చెందిన వాసిరెడ్డి చంద్రశేఖర్ హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా పని చేస్తున్నారు. ఒకే ప్రాంతానికి చెందిన వారు కావడంతో వీరి మధ్య పరిచయం ప్రేమగా మారింది. ఆరేళ్లుగా ప్రేమించుకుంటున్న వీరు వారంరోజుల క్రితం విశాఖకు వచ్చారు. ఈ క్రమంలో వారి మధ్య పెళ్లి ప్రస్తావన రావడంతో మాధురిని వదిలించుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రియుడు శేఖర్ విశాఖపట్నం హోటల్లోనే విష ప్రయోగం చేసి అర్ధరాత్రి వేళ ఇంటికి తీసుకువచ్చి వదిలేశాడని మృతురాలి తల్లి ఫిర్యాదులో పేర్కొంది. విష ప్రయోగంతో అనారోగ్యానికి గురైన మాధురిని కుటుంబ సభ్యులు విశాఖ ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్య సేవలు అందించారు. అయితే ఆరోగ్యం విషమించడంతో ఆమె మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## దరఖాస్తు తిరస్కరణకు గల కారణాలు తెలపాలి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి
### ఈరోజు స్పందనకు 380 అర్జీలు



అనకాపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

స్పందన కార్యక్రమంలో వచ్చిన, దరఖాస్తులలో తిరస్కరించిన వాటికి గల కారణాలను అర్జీదారునకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ స్పందన దరఖాస్తుల పరిష్కారం వేగంగా చేయాలన్నారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, డిఆర్ఓ బి.దయానిధి డిఆర్డిఏ పిడి శచీదేవి స్పందన అర్జీలను స్వీకరించారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి 380 అర్జీలు వచ్చాయి. స్పందన కార్యక్రమంలో అందరు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతుల సాగు భూములకు నష్టం కలిగించే చేపలు చెరువుల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నక్కపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా, ఎస్.రాయవరం మండలం ఉప్పరాపల్లి, చిన ఉప్పలం రెవెన్యూ పరిధిలోని సిపి అనే సంస్థ వారు గత ఏడు సంవత్సరాల క్రితం వంద ఎకరాలకు పైగా చేపలు, రొయ్యల చెరువులు తీయడం జరిగింది. ఆనాటి నుండి ఈ చెరువులకు చుట్టూ ఉన్న కర్రివానిపాలెం, వెంకటాపురం, పిట్లపాలెం గ్రామాలకు చెందిన రైతుల పంట పొలాల్లోకి ఈ చెరువుల ద్వారా నీరు ఊరడం, కాలువలు ద్వారా పంట పొలాల్లోకి ఉప్పు నీరు రావడం వలన పంట పొలాలు చౌడు దేరి పంటలు పండక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈ విషయాన్ని చేపలు చెరువుల యాజమాని దృష్టికి అనేక పర్యాయాల్లో తీసుకొని వెళ్ళినా చెరువులు యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఈ సమస్యపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం దృష్టికి తీసుకుని రావడం జరిగిందని దీనిపై స్పందించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఎం.రాజేష్‌లు రైతులతో కలిసి చేపలు చెరువుల ఉప్పు నీరు ద్వారా నష్టపోతున్న రైతుల పంట భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ చెరువుల కారణంగా రైతులు గత ఏడు సంవత్సరాలుగా తీవ్రంగా నష్ట పోతున్నారని దీనికి పూర్తి బాధ్యత సిపి చేపలు, రొయ్యల చెరువులు యాజమాన్యాదేనని ఈ యాజ మాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో నష్టం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఈ సిపి యాజ మాన్యం అక్రమంగా ప్రభుత్వ భూములు ఆక్రమించి చెరువులు తీసినట్లుగా ఆరోపణలు ఉన్నాయని వెంటనే రెవెన్యూ అధికారులు ఈ చెరువులపై సమగ్ర సర్వే చేసి, ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకుని ఆ భూములను పేదలకు పంపిణీ చేయాలని కోరారు. రైతులు పి.సూర్య నాగేశ్వరరావు, జీ.సూరిబాబు, పి.అప్పారావు, ఎ.బాబూజీ, పి.గోవింద్, పి.దివాణం, పి.వీర వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

## సర్వర్లు మొరాయింపుతో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు ...



నక్కపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

స్థానిక రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సర్వర్లు మొరాయింపుతో సోమవారం రిజిస్ట్రేషన్‌కి తీవ్ర అంతరాయం ఏర్పడింది. సోమవారం దశమి కావడంతో అధిక సంఖ్యలో కొనుగోలు అమ్మకం దారులు కార్యాలయానికి చేరుకుని దస్తావేజు తయారుచేసి కార్యాలయంలో దాఖలు చేశారు. దస్తావేజు పరిశీలన ఈ కేవైసీ చలానా సబ్మిట్ వరకు కార్యక్రమాలు పూర్తి అవ్వగా రెండవసారి ఈ సైన్ అవ్వక కంప్యూటర్ల నెంబర్లు లోడింగ్ అవ్వక రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ముందుకు జరగలేక పోవడం చోటు చేసుకుంది. దీంతో అమ్మకం దారులు, కొనుగోలు దారులు కార్యాలయం వెలుపల లోపల కూడా వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సోమవారం రాత్రి వరకు వేచి చూసినప్పటికీ ఒక్క రిజిస్ట్రేషన్ కూడా కాకపోవడంతో అసహనానికి గురయ్యారు. తరచూ సర్వర్లు మొరాయింపుతో ఈ విధమైన సమస్యలు తలెత్తడం వలన అమ్మకం, కొనుగోలుదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ విషయమై అధికారులు సంప్రదించగా రాష్ట్రం మొత్తం ఇదే పరిస్థితి ఉందని సర్వర్లు మొరాయింపుతో ఏ విధమైన కార్యక్రమం జరగడం లేదని తెలిపారు. తక్షణం ప్రభుత్వం కలుగజేసుకొని ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## వి.ఆర్.పురం తహశీల్దార్‌గా మౌలానా ఫాజిల్ బాధ్యతలు

వి.ఆర్.పురం, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త



వి.ఆర్.పురం తహశీల్దార్‌గా సయ్యద్ మౌలానా ఫాజిల్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యాలయంలోని ఫైళ్ళను పరిశీలించారు. శాఖ పరంగా ఉన్న సమస్యలు, సిబ్బంది పనితీరును ఆర్ఐ మడకం వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నియమావళిలో భాగంగా, ఎన్నికల విధుల కోసమే ప్రత్యేకంగా వచ్చిన ఆయన వచ్చీ రావడంతోనే మండలంలోని గ్రామ పంచాయితీల వారీగా ఉన్న పోలింగ్ బూత్‌లు, సమస్యాత్మక ప్రదేశాల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఆర్.రామయ్య, జూనియర్ అసిస్టెంట్ ఎ.కన్నారావు, వి.ఆర్.ఓలు అప్పారావు, దూలయ్య, హైమావతి, రమాదేవి, గంగాభవాని, దినేష్, రామిరెడ్డి, వినోద్‌లు పాల్గొన్నారు.

### తహశీల్దార్‌కు ప్రముఖుల అభినంధనలు....

వి.ఆర్.పురం తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మౌలానా ఫాజిల్‌కు, ఎంపిపి కారం లక్ష్మీ, జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, ఎంపిటిసి వాళ్ళ వేంకటేశ్వర రెడ్డి, స్దానిక సర్పంచ్ పూనెం సరోజిని, సిపిఎం నాయకులు పూనెం సత్యనారాయణ, సోయం చిన్నబాబు, పంకు సత్తిబాబు, వైసిపి నాయకులు మాదిరెడ్డి సత్తిబాబు, చిక్కాల బాలు, బొడ్డు సత్యనారాయణ, టిడిపి నాయకులు ముత్యాల రామారావు, ఆచంట శ్రీనివాస్ రావు, బరకా కన్నారావు, బీరకా సూర్యప్రకాష్ రావు, బొర్రా నరేష్, జనసేన నాయకులు ములకాల సాయికృష్ణ, కాంగ్రెస్ నాయకులు లీలాకృష్ణ, సయ్యద్ సర్ఫారాజ్, రమేష్ తదితర పుర ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్నికల నేపథ్యంలో సిపిఎం శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాలి




వి.ఆర్.పురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ఎన్నికల సమయం ఆసన్నమైనందున సిపిఎం శ్రేణులు అప్రమత్తంగా ఉంటు, పార్టీ అభివృద్ధి కోసం సైనికుల్లా పనిచేయాలని, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ ఆ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేంద్రం రేఖపల్లిలోని ఆ పార్టీ కార్యాలయంలో పంకు సత్తిబాబు అధ్యక్షతన పార్టీ మండల కమిటి సమావేశం జరిగింది. సమావేశంలో సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. త్వరలో జరుగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ వ్యవహరించాల్సిన తీరు తెన్నెలపై ఆయన ప్రస్తావించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు. ప్రజా శ్రయస్సు కోసం సిపిఎం నిర్వహించిన పాదయాత్రలు, పోరాటాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళీ, ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో ఎంపిపి కారం లక్ష్మి, సర్పంచ్ పూనెం సరోజిని, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు, నాయకులు కుంజ నాగిరెడ్డి, కారం సుందరయ్య, తోడం రాజు, వడ్లది రమేష్, లక్ష్మణరావు, ఖాదర్, కాంతారావు, నాల్లారపు ప్రకాష్, సీరపు తాతబాబు, సోడి మల్లయ్య, దారయ్య, చల్లా హాజరత్, బంగారు బాబు, సిహెచ్ సుబ్బారావు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతంలో సోలార్ పీవీ సిస్టమ్స్ రూపకల్పనపై కార్యశాల

మాధవధార, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజినీరింగ్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం డిజైన్ ఆఫ్ సోలార్ ఎనర్జీ పివి సిస్టమ్స్ రూప కల్పనపైహొరెండు రోజుల కార్యశాలని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీస్ సంస్థ మేనేజర్ బి.పురుషోత్తం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు వివిధ అంశాలపై నేర్చుకునే అవకాశం ఉందని ఆలాగే పునరుత్పాదక ఇంధన వనరుల మధ్య తేడాను శక్తి, శక్తి గణనను, లోడ్ విశ్లేషణ, కాంపోనెంట్ ఎంపిక, బ్యాటరీ భద్రత, వోల్టేజ్‌హొ కమీషన్ ప్రక్రియలను మౌంటు పీవీ శ్రేణులకు సంబంధించిన గణనలను కోసం విద్యార్థులకి అర్థమయ్యే రీతిలో తెలిపారు.హొసౌర, పవనశక్తిల ద్వారా విద్యుదుత్పత్తిని సాధించడం వల్ల సహజ వనరులు మరింత సద్వినియోగం అవుతాయని వెల్లడించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పురుషోత్తం మాట్లాడుతూ సౌర, పవనశక్తిల ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేయడం రానున్న కాలంలో అధికం కానుందన్నారు. దీంతో దేశంలోని సహజ వనరులు తరిగి పోకుండా ఉంటాయన్నారు. విద్యుత్తు శక్తిని వివిధ రూపాల్లో వినియోగించుకోవడం వల్ల భూమిలో హాని కారక క్రియలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వీటిని నిలువరించడానికి ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని పవన, సౌర కెరటాలను విద్యుత్తుహొ వినియోగించడం ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేయవచ్చన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఈ రంగంలో మంచి ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉంటాయన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో సీతం విద్యాసంస్థల డైరక్టర్ డా.మజ్జి శశిభూషణం వర్క్ షాప్ కోసం ఉద్దేశిస్తూ విద్యార్థులకి సోలార్ విద్యుత్, డిజైన్ ఆఫ్ సోలార్ ప్యానెల్స్ పద్ధతుల కోసం తెలుసుకోవడం ఎంతో అవసరం అని రానున్న రోజుల్లో సోలార్ ఎనర్జీ సహాయంతోహొభవిష్యత్ తరాల వారికి ప్రకృతి వనరులను అందించ గలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి. రామమూర్తి మాట్లాడుతూహొఇటువంటి వర్క్‌షాప్ హ్యాండ్స్ ఆన్ ఎక్స్‌పిరియన్స్ ద్వారా విద్యార్థులకు నైపుణ్యం రావడం ముఖ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి సీహెచ్ వెంకటలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిసిసి సబ్బుల పరిశ్రమ తెరిపించండి : సిఐటియు డిమాండ్



అరకులోయ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

అరకులోయలో మూతబడిన సబ్బుల తయారీ పరిశ్రమను తక్షణమే తెరిపించాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం సబ్బుల తయారీ కేంద్రం వద్ద కార్మికులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిసిసి సోప్ యూనిట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పాంగి సింహాద్రి మాట్లాడుతూ అరకులోయలో నిర్వహిస్తున్న జిసిసి సబ్బుల పరిశ్రమ మూతపడడంతో అక్కడ పనిచేస్తున్న 24 మంది కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పరిశ్రమని తెరిపించి గిరిజన కార్మికుల ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమ్మ ఒడి పేరుతో హాస్టల్లో విద్యార్థులకు అందించే జిసిసి సబ్బుల సరఫరా నిలిపివేశారని, దీంతో ఉత్పత్తి చేసిన సబ్బులు నిల్వ ఉండిపోయాయని అన్నారు. సబ్బుల తయారీ కేంద్రం మూత పడడంతో 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులు రోడ్డున పడే అవకాశం ఉందని అన్నారు. గిరిజన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయవలసిన జిసిసి, ఉన్న పరిశ్రమను మూసి వేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. తక్షణమే పరిశ్రమను తెరిపించి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాసుబాబు, కామందు, పద్మ, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి స్మారక ప్రాంతాల విద్యార్థుల సందర్శన



గొలుగొండ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

రాష్ట్ర అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఉపాధ్యక్షురాలు, తుని మండలం డి.పోలవరం ఎంపీపీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు వాడపల్లి వెంకటరమణమ్మ స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు చరిత్రను విద్యార్థులకు అవగాహన కల్పించే నిమిత్తం సోమవారం విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆమె సొంత ఖర్చులతో బస్సు ఏర్పాటు చేసి కృష్ణదేవిపేట అల్లూరి స్మారక పార్కు, నర్సీపట్నంలో ఉన్న కవర్సు, హైటర్ సమాధులను సందర్శించారు. ఈ సందర్భంగా వాడపల్లి వెంకటరమణమ్మ విద్యార్థులకు కృష్ణదేవిపేటలో ఉన్న అల్లూరి స్మారక పార్కులో ఉన్న అల్లూరి, గిరిజన యోధుడు గంటం దొర సమాధులకు నివాళులు అర్పించి, నర్సీపట్నం-చింతపల్లి ఘాట్ రోడ్ లో జరిగిన భీకర యుద్ధంలో అల్లూరి సేనలచే నేల కూల్చబడిన నర్సీపట్నంలో ఉన్న కవర్సు, హైటర్ సమాధులను చూపించి, వారి చరిత్రల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారి త్యాగ ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని, నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని, పాఠ్యపుస్తకాలతో పాటు అటువంటి త్యాగధనుల చరిత్రలను మననం చేసుకుని ఉన్నత చదువులు అభ్యసించి, దేశ అభివృద్ధికి పాటుపడాలని వాడపల్లి వెంకట రమణమ్మ విద్యార్థులకు వివరించారు.

## 10న ఛలో పాయకరావుపేట

### పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు



గొలుగొండ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం దళితవాడ పంచాయతీ సాధన సంకల్ప సభ ఈ నెల 10న పాయకరావుపేటలో జరుగుతున్న నేపథ్యంలో సభను జయప్రదం చేయాలంటూ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు, ఏఎల్ పురం సర్పంచ్ లోచల సుజాత పోస్టర్ ఆవిష్కరించారు. అనకాపల్లి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం.అప్పలరాజు, దళిత సేవ పరిరక్షణ (డీఎస్‌పి) జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లవరపు సతీష్‌కుమార్ తదితరులు జోగంపేటలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానిక సర్పంచ్ జువ్వల దేవుడు ఆదేవిధంగా జోగంపేట గ్రామంలోని యువత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎయిమ్స్ వ్యవస్థాపకులు పీవీ సునీల్ కుమార్ చేస్తున్న ఈ దళిత వాడ పంచాయతీ సాధన సంకల్ప సభకు దళితులు తరలి రావాలని పిలుపునిచ్చారు.

## వీఎస్ఎస్ భూముల్లో కక్ష దారుని పాట పూర్తి

### అయినా మరలా తనే సాగు చేసేందుకు సిద్ధపడుతున్నా పట్టించుకోని అటవీశాఖ అధికారులు



యలమంచిలి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

యలమంచిలి అటవీ రేంజ్ పరిధిలోగల నక్కపల్లి మండలం చిన్న తేళ్ళ గ్రామ సమీపంలో లోగల 50 ఎకరాల జీడితోట వన సంరక్షణ సమితి ఆధ్వర్యంలో గత ఏడాది పాట నిర్వహించగా పది లక్షల 5 వేలకు పాట పాడుకున్న కక్షదారుడు సొగసుకాలం పూర్తయిన సగం డబ్బులే అటవీ శాఖకు కట్టి మిగిలిన డబ్బులు కట్టకుండానే ఈసారి నేనే సాగు చేస్తానంటూ సాగులోకి దిగాడు. ఈ విషయం అటవీశాఖ రేంజ్ అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేదని చిన్నతేళ్ళ మత్స్యకార అటవీ కుంబాల అమ్మోరయ్య యలమంచిలి రేంజ్ కార్యాలయంలో అటవీశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. గతంలో పాట పాడిన వ్యక్తి వద్ద పూర్తిగా నగదు వసూలు చేయాలని, ఏదాది పాట పెట్టకుండా సాగు చేస్తున్న వ్యక్తిపై చర్య చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అనకాపల్లి రేంజ్ ఆఫీస్‌లోను నర్సీపట్నం ఫారెస్ట్ జోనల్ కార్యాలయంలోను వినతిపత్రం ఇవ్వనున్నామన్నారు. ఈ విషయంపై ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అనిల్ కుమార్‌ని వివరణ అడగగా వారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ రెండు రోజుల్లో మేము దర్యాప్తు చేస్తామని, నిజనిర్ధారణ అయితే చర్యలు చేపడతామని అనిల్ కుమార్ తెలిపారు.

## ఘనంగా ఘంటసాల వెంకటేశ్వరరావు వర్ధంతి

యలమంచిలి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

శ్రీ ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ యలమంచిలి వారి ఆధ్వర్యంలో ఘంటసాల వెంకటేశ్వరరావు 50వ వర్ధంతి మహోత్సవ సందర్భంగా ఈ నెల 11న ఆదివారం ఉదయం 9గంటల నుండి రాష్ట్ర స్థాయి ఘంటసాల పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా 16సం.లు పైబడిన సీనియర్స్ 16సం.లలోపు జూనియర్ విభాగాలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు ఘంటసాల పాటలను ఘంటసాల సంగీత సారధ్యంలో పాడిన పాటలు మాత్రమే అనుమతించబడునని తెలియజేశారు ఈ పోటీల్లో పాల్గొనే వారికి సీనియర్ జూనియర్ విభాగాల నుండి ప్రథమ ద్వితీయ తృతీయ కన్సోలేషన్ బహుమతులు అందజేయబడతాయని తెలిపారు. పట్టణంలో గల ఘంటసాల కల్చర్ అసోసియేషన్ ఎమ్మార్వో ఆఫీస్ పక్కన ఉన్న కార్యాలయం వద్ద ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## చంద్రన్న సభకు తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



చోడవరం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం కె.కోటపాడు మండలం గొండుపాలెం లో జరిగిన రా కదలి రా భారీ బహిరంగ సభకు తెలుగు తమ్ముళ్లు చోడవరం నియోజకవర్గం నాలుగు మండలాల నుండి అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. చోడవరం మాజీ ఎమ్మెల్యే రాజు నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తుల తాతయ్య బాబు తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్ల నాయుడు పిలుపుమేరకు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. చోడవరంలో శివాలయం వద్ద మల్లు నాయుడు జండా ఊపి ప్రారంభించారు వందలాది వాహనాలలో బయలుదేరారు. అలాగే మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ నాగ గంగాధర్, వేగి శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి కనిసెట్టి సన్యాసిరాజు, జెట్టి మాణిక్యం, ఏడువాక లక్ష్మణ కుమార్ ఆధ్వర్యంలో కూడా అధిక సంఖ్యలో ద్విచక్ర వాహనాలలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో చోడవరం పట్టణ టిడిపి అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, ఎంపీటీసీ కొట్యాడ చిన్న, వార్డు మెంబర్లు పట్నాల సంతోష్, టి.శ్రీనివాస్, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, బాబిపోయిన దేవుళ్లు, విస్సు, అధిక సంఖ్యలో కార్యకర్తలు ద్విచక్ర వాహనాలు ఆటోలు కార్లలో బయలుదేరి వెళ్లారు.

## ఓటిఎస్ లబ్ధిదారులకు న్యాయం చేయండి...

### జిల్లా కలెక్టర్‌కు వినతిని అందజేసిన వీసం నానాజీ...



నక్కపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మండలంలోని 33 గ్రామపంచాయితీలలో గల 22 గ్రామసచివాలయం నందు పత్రాలు లేని గృహ నిర్మాణాలకు ఓటీఎస్ ద్వారా పూర్తి హక్కు కల్పించే పత్రాలను డబ్బు చెల్లించినప్పటికీ నేటికీ అందజేయలేదని తక్షణమే ఆ లబ్ధిదారులకు శాశ్వత హక్కు పత్రం అందజేయాలని సోమవారం స్పందన ద్వారా జిల్లా కలెక్టర్‌కు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ తెలిపారు. గత రెండు సంవత్సరముల క్రితం జగనన్న వన్ టైమ్ సెటిల్మెంట్ పథకం ద్వారా అనేకమంది అవగాహనతో ముందుకు వచ్చారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ వారి ద్వారా గృహ నిర్మాణం పథకం క్రింద పొందిన ఋణములు అప్పటివరకు తిరిగి ప్రభుత్వం వారికి బకాయిల మొత్తములు చెల్లించలేని, ఋణము పొంది తిరిగి చెల్లించిన లబ్దిదారులకు వన్ టైమ్ సెటిల్మెంట్ పథకం ద్వారా నిర్దేశించిన మొత్తములు లబ్ధిదారుల నుండి జమకాబడిన తదుపరి తహశీల్దారు నక్కపల్లి వారిద్వారా సదరు ఇండ్లకు గల ఋణ బకాయిలను పూర్తిగా చెలయించబడినవని నో డ్యూస్ సర్టిఫికెట్స్ మంజూరు చేస్తూ సదరు స్థలమును లబ్ధిదారుల పేరున ఓటిఎస్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసి హక్కు పత్రములు మంజూరు చేసి ఉన్నారని తెలియజేశారు. పేద మద్యతరగతి కుటుంథముల వారికి శాశ్విత నివాస గృహములు కల్పించు సదుద్దేశముతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు నిర్దేశించిన మొత్తములు పూర్తిగా చెల్లించినప్పటికి సదరు 22 గ్రామసచివాలయముల పరిదిలో ఇంకనూ షుమారు 500 మంది లబ్దిదారులు నోడ్యూస్ సర్టిఫికెట్స్ పొందియున్నప్పటికి సదరు నోడ్యూస్ పొందిన లబ్ధిదారులకు నేటి వరకు జగనన్న వన్ టైమ్ లబ్ధిదారులకు న్యాయం జరగలేదని తెలిపారు. తక్షణమే నక్కపల్లి తహశీల్దార్ వారు రిజిస్ట్రేషన్ చేసి హక్కు పత్రములు మంజూరు చేయాలని. అలా చేస్తే నక్కపల్లి మండలం పరిదిలో పైన పేర్కొనిన షుమారు 500 మంది లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తారని నానాజీ తెలిపారు.

## బడి బియ్యం పంపిణీలో జాప్యంపై విచారణ చేపట్టిన సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి

### గోదాము సూపరింటెండెంట్, బియ్యం పంపిణీదారుల తొలగింపుకు ఆదేశాలు

### -రెండు రోజులలో పాఠశాలలకు బియ్యం పంపిణీ చేస్తామని వెల్లడి



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మండలంలో 12 పాఠశాలలకు గత రెండు నెలలుగా బియ్యం పంపిణీ జాప్యంపై సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి విచారణ చేపట్టారు. పాఠశాలలకు బియ్యం పంపిణీ లో ఆలస్యంపై పలు పత్రికలలో వచ్చిన కథనాలకు స్పందించిన సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి సోమవారం జీకేవీధి పర్యటించి జిసిసి గోదాము, రేషన్ డిపోలను పరిశీలించారు. సంబంధిత శాఖ అధికారులకు విచారణ చేపట్టి పాఠశాలలలో బియ్యం పంపిన నిర్లక్ష్యం పై సంబంధిత అధికారులపై మండిపడ్డారు. బియ్యం పంపిణీలో నిర్లక్ష్యానికి పాల్పడిన ఇద్దరిని విధుల నుండి తొలగించి, మరో ఇద్దరికీ షోకాజ్ నోటీసులు జారీచేసి తక్షణమే డిపోను సీజ్ చేసి సేల్స్‌మెన్ తొలగించాలని అధికారులను ఆదేశించారు. స్థానిక వీఆర్వోకు బాధ్యతలు అప్పగించి రెండు రోజులలో బియ్యం పంపిణీ జరిగేలాగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఎంపియుపి పాఠశాలకు వెళ్లి విద్యార్థు లకు పెట్టే భోజనంపై ఆరా తీశారు. అప్పులు చేసి మరి విద్యార్థులకు భోజనాలు పెడుతున్నామని స్థానిక ఉపాధ్యాయులు తెలిపారు. గోదామును సందర్శించి రికార్డులను పరిశీలించారు. పాఠశాలలకు, అంగ న్వాడీలకు, డిపోలకు సకాలంలో బియ్యం పంపిణీ చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక గోదాము సూపరింటెండెంట్ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆమె తక్షణమే ఆయనను తొలగించి మరొకరిని నియమించాలని జిసిసి డిఎం దేవరాజుని ఆదేశించారు. గోదాముకు తాళాలు వేసి పౌరసర ఫరాల అధికారులు ఆధీనంలో తీసుకున్నారు. ఈ బియ్యం పంపిన వ్యవహారంలో నిర్లక్ష్యం చేసిన డిప్యూటీ తహశీల్దార్ జిసిసి డిపో మేనేజర్‌కు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. బియ్యం పంపిణీ జాప్యంపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదే శించారు. పాఠశాలలకు బియ్యం సరఫరలో నిర్లక్ష్యం జరిగితే తక్షణమే తమకు సమాచారం అందించా లని విద్యా శాఖ అధికారులకు సూచించారు. ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకే విచారణ చేపట్టామని తెలిపారు. మండలంలో అన్ని పాఠశాలలకు సక్రమంగా బియ్యం అందినట్లు ప్రాథమికంగా గుర్తించామని అందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తప్ప అన్నారు. బియ్యం పంపిణీ కానీ పాఠశాలలలో రెండు రోజులలో బియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పౌరాసరఫరాల శాఖ అధికారులు, స్థానిక రెవెన్యూ సిబ్బంది, జిసిసి సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారుల హామీతో ఆందోళన విరమణ



నర్సీపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

గొలుగొండ మండలం జోగుంపేట ఎస్సీ బాలుర వసతి గృహ విద్యార్థి దావీద్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ సోమవారం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి వద్ద ఎస్ఎఫ్, నాన్ షెడ్యూల్ గిరిజన సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సంఘటనపై ఆర్డీవో జయరాం స్పందించి హామీ ఇచ్చారు. తక్షణమే 2లక్షల చెల్లింపు, వార్డెన్ సస్పెండ్‌కు హామీ, కుటుంబానికి భూమి, ప్రభుత్వ ఉద్యోగం, సీఎం రిలీఫ్ ఫండ్ అమలుకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఐ జిల్లా అధ్యక్షులు జి.గీతాకృష్ణ. నాన్‌షెడ్యూల్ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కె.గోవిందరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, సాపిరెడ్డి నారాయణమూర్తి, టీడీపీ దళిత నాయకులు నేతల నాగేశ్వరరావు, బిఎస్పీ నాయకులు బొట్టా నాగరాజు, కె.గంగాధర్, రెల్లి హక్కుల రిజర్వేయషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు, ఎఎస్ఎస్ఐ, ఎవైఎస్ఐ జి.ఫణేంద్ర, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగల నూతన తహశీల్దార్‌గా పి.నాగమణి



అడ్డతీగల, ఫిబ్రవరి5, ప్రభాతవార్త

అడ్డతీగల మండల నూతన తహశీల్దార్‌గా పి.నాగమణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా జరిగిన బదిలీలలో పశ్చిమగోదావరి జిల్లా కొయ్యలగూడెం మండలం నుండి బదిలీపై వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్‌కు రెవిన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలియజేశారు.

## సీరం నరసింహమూర్తిని పరామర్శించిన దగ్గుపల్లి



నక్కపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

వైకాపా మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తిని వైకాపా జిల్లా నాయకులు దగ్గుపల్లి సాయిబాబు పరామర్శించారు. కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న విషయం తెలిసినదే..! కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నరసింహమూర్తిని పరామర్శించిన వారిలో, యజ్జల అన్నవరం, పల్లిల వెంకట్, కొప్పిశెట్టి మోహన్, పీరాది రాజు, తుమలపల్లి సతీష్ తదితరులు ఉన్నారు.

### మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు

## అనుచిత వ్యాఖ్యలు ఆయన స్థాయిని దిగజార్చింది



### మాజీ ఎమ్మెల్యే చింతల పూడి వెంకటరామయ్య

గాజువాక, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త

చంద్రబాబు మెప్పు పొందెందుకు మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు మాట్లాడిన మాటలతో ఆయన స్థాయిని దిగజార్చుకున్నారని గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య మండిపడ్డారు. మాడుగులలో సోమవారం జరిగిన తెదేపా బహిరంగ సభలో అయ్యన్న పాత్రుడు మాట్లాడిన మాటలకు స్పందిస్తూ గాజువాకలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైకాపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య మాట్లాడుతూ 420 అని విమర్శించిన అయ్యన్న తన నాయకుడే 420 అన్నది మరిచిపోవద్దు అని అన్నారు. రాజధాని లేని రాష్ట్రాన్ని చేసింది చంద్రబాబే నని, పదేళ్లు హైదరాబాద్‌లో వుండి, ఆంధ్రప్రదేశ్ రాజధానిని నిర్మించుకోవాలని ఉంటే, ఓటకు నోటు కేసులో దొరికిపోయి రాష్ట్రన్ని తాకట్టు పెట్టిన నాయకుడు చంద్రబాబు అని అన్నారు. అవినీతి లేకుండా సంక్షేమాలను అందిస్తున్న దేశంలోనే ఏకైక నాయకుడు సి ఎం జగన్మోహనరెడ్డి అని అన్నారు. నాడు నేడు ద్వారా పాఠశాలలు, ఆసుపత్రిలు ఆధునికీకరణ చేసిన ముఖ్యమంత్రి జగన్ అన్నారు. 16 వేల సచివాలయాలు ఏర్పాటు చేసి రెండు లక్షలు పైగా ఉద్యోగాలు కల్పించిన వ్యక్తి జగన్ అని అన్నారు. అటువంటి నాయకుడు పై బురద జల్లే వారు ఎంతటి వారైనా వైకాపా వదలదని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసిన, ప్రజలు వైకాపాతోనే ఉన్నారని, మళ్ళీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డినని అన్నారు.

## రా కదలిరా సభకు తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు



నక్కపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రా.. కదలిరా.. సభకు పాయకరావుపేట నియోజకవర్గం నుంచి టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. టిడిపి రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ వంగలపూడి అనిత నాయకత్వంలో తెలుగుదేశం శ్రేణులతో 100 కార్లలో "గొండుపాలెం" రా... కదలిరా సభకు బయలుదేరి వెళ్లారు. ముందుగా అనితమ్మ జెండా ఊపి కార్ల ర్యాలీని ప్రారంభించారు. ఆమెతోపాటు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఉన్నారు.

## ఉద్యానవన పంటలకు విద్యుత్ సౌకర్యం కల్పించండి

### కలెక్టర్‌కు విన్నవించుకున్న వీసం నానాజీ

నక్కపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం, డొంకాడ గ్రామ పరిధిలో ఉన్న పోలవరం ఎడమ కాలువ అనుకొని సుమారు 500 ఎకరాలకు సుమారు 600 రైతులు వంగ, కొబ్బరి, టామాటా, అరటితోటలు వేసుకొని సాగుచేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు. సదరు రైతులు సదరు భూములకు కొంతమంది రైతులు డీజిల్ మోటారు బోర్లు వేసుకొని వ్యవసాయం చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు. సదరు భూములకు ఉన్న ప్రాంతంలో విద్యుత్ సదుపాయం లేక ఇక్కడ రైతులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే వారికి న్యాయం చేయాలని సోమవారం స్పందన ద్వారా జిల్లా కలెక్టర్‌కు మండల పరిషత్ ఉపాధ్యక్షులు నానాజీ కోరారు. రైతులు విద్యుత్ మోటారు బోర్లు వేసుకొనుటకు సిద్ధపడిన విద్యుత్ సౌకర్యాం చాలా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కావున తమరు పైన తెలిపిన రైతులకు విద్యుత్ సౌకర్యం కల్పించవలసినదిగా కోరగా స్పందించిన కలెక్టర్ స్పందనలో ఉన్న సంబంధిత అధికారులకు ఆదేశించారు.

## పరపతి సంఘాలకు తిరిగి వాళ్లే అధ్యక్షులు...

### నూతన పాలక వర్గాన్ని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం



నక్కపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మండలంలోని నక్కపల్లి, వేంపాడు, గొడిచెర్ల పరపతి సంఘాలకు ఇప్పటివరకు కొనసాగిన పాలకవర్గాలనే తిరిగి మళ్లీ జూన్ నెల వరకు తిరిగి కొనసాగిస్తూ సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు వేంపాడు సొసైటీ అధ్యక్షులుగా సీనియర్ వైకాపా నాయకులు అయినంపూడి బంగారు రాజు మణిరాజు, గుడిచర్ల సొసైటీకి మాజీ మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, యలమంచిలి తాతబాబును (నక్కపల్లి) సొసైటీకి అధ్యక్షులుగా నియమిస్తూ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఎన్నికైన పాలకవర్గాలు సోమవారం సాయంత్రం ఆయా సొసైటీ కార్యదర్శుల సమక్షంలో ప్రమాణం చేశారు. మణిరాజ్‌తో పాటు సొసైటీ డైరెక్టర్లుగా దుంగల రాయుడు, నక్క చిట్టమ్మల చేత సొసైటీ కార్యదర్శి సత్యనారాయణ ప్రమాణం చేయించారు. సొసైటీల అభివృద్ధి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రైతులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## కన్వేయన్స్ డీడ్‌లు జాప్యమే హత్యకు కారణం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరాన్ని ఉలిక్కిపడేలా చేసిన తహశీల్దారు రమణయ్య హత్య కేసులో నిందితుడ్ని విశాఖ పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పది బృందాలు బెంగుళూరు, చెన్నైలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. కాగా చెన్నై పోలీసుల సహకారంతో నిందితుడ్ని పట్టుకున్నారు. సోమవారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ డా.రవిశంకర్ అయ్యన్నార్ వివరాలను వెల్లడించారు. మధురవాడలోని సర్వే నంబరు 381లో 6.85 ఎకరాల ఎసైన్డ భూమి ఉంది. అందులో 2015లో జెవెల్-99 పేరుతో ఓ నిర్మాణ సంస్థ 13 బ్లాక్‌లలో ఒక్కో బ్లాక్‌కు 32 చొప్పున 8 అంతస్తుల అపార్ట్‌మెంట్ నిర్మించింది. 2018లో అది ప్రభుత్వ భూమి అని తేలడంతో 22(ఏ)లో పెట్టారు. ప్రభుత్వం ఆ భూములను క్రమబద్ధీకరించుకోవడానికి జీవో 388 ఇచ్చింది. క్రమబద్ధీకరించుకున్న ప్లాట్ల యజమానులంతా కన్వేయన్స్ డీడ్ తీసుకుని హక్కులు పొందుతున్నారు. ఈ మేరకు జెవెల్ కమ్యూనిటీ గేట్‌వేలో మొత్తం ఫ్లాట్ల యజమానుల్లో 93 మందికి కన్వేయన్స్ డీడ్‌లు ఇచ్చేశారు. మిగిలిన వారిలో ఐదుగురు విదేశాల్లో ఉండగా మరో ముగ్గురు చనిపోయారు. ఈ ఎనిమిది ఫ్లాట్లకు సంబంధించి మురారి సుబ్రహ్మణ్యం గంగారాం అలియాస్ గంగాధర్ పేరిట కన్వేయన్స్ డీడ్‌లు జారీచేయాలని కోరుతూ వారి వారసులు రూరల్ తహసీల్దారును కోరారు. దీనికోసం గంగాధరం ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ పలు మార్లు వచ్చి వెళ్తూ ఉండేవాడని పోలీసుల దర్యాప్తులో తేలిందన్నారు. ఎమ్మార్వో రమణయ్య సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేస్తే గానీ గంగారాం పని పూర్తి అవ్వదు. కానీ ఆ పని జాప్యం అవ్వడంతో గంగారాం విసుగు చెందాడు. ఇదిలా ఉండగా నాలుగు రోజులు క్రితం తహశీల్దారు రమణయ్య బదిలీ జరగడంతో గంగారాం శుక్రవారం రాత్రి రమణయ్య ఇంటి వద్ద వాగ్వాదానికి దిగాడు. చివరకు దాడిచేసి హత్య చేశాడు.

### చెన్నై పోలీసుల సహకారంతో నిందితుడ్ని అరెస్ట్...

తహశీల్దార్ రమణయ్య హత్య కేసులో నిందితుడు సుబ్రహ్మణ్యం గంగారాం అలియాస్ గంగాధర్ అలియాస్ జగన్‌ను చెన్నైలో అరెస్ట్ చేసారు. హత్య చేసిన తర్వాత గంగాధర్ తన ద్విచక్రవాహనంపై నేరుగా అనకాపల్లి వైపు వెళ్లి, శనివారం ఉదయాన్నే ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నాడు. గంగాధర్ తన సెల్‌ఫోన్‌లోనే మేక్ మైట్రిప్ యాప్‌లో చెన్నైకి విమానం టిక్కెట్‌తోపాటు రైలు టిక్కెట్టు కూడా తీసుకున్నాడు. గంగాధర్ సెల్‌ఫోన్ టవర్ లొకేషన్ శనివారం ఉదయానికి ఎయిర్‌పోర్ట్‌లో ఉన్నట్టు చూపించి, తర్వాత లొకేషన్ చూపించకపోవడంతో చెన్నై వెళ్లిపోయినట్టు భావించారు. అక్కడికి హుటాహుటిన ఒక బృందాన్ని పంపించారు. కానీ గంగాధర్ ఎయిర్‌పోర్ట్‌లోనే ఉండి, శనివారం మధ్యాహ్నం బెంగళూరు మీదుగా చెన్నై వెళ్లే విమానం ఎక్కినప్పటికీ పోలీసులు గుర్తించకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. చెన్నై విమానం ఎక్కిన గంగాధర్ అక్కడకు వెళ్లకుండా ట్రాన్సిట్ హాల్ట్ కోసం బెంగళూరులో విమానం ఆగడంతో అక్కడ దిగిపోయాడు. తర్వాత గంగాధర్ బెంగళూరులోనే ఉన్నట్టు గుర్తించి ట్రాకింగ్ పెట్టగా, ఆదివారం ఉదయానికి చైన్నైలో ఉన్నట్టు తేలింది. దీంతో చెన్నై పోలీసుల సహకారంతో నిందితుడు గంగారాం ను విశాఖ పోలీసులు అరెస్ట్ చేసారు. ల్యాండ్ ధరలు పెరిగిన దశలో సహజంగా వివాదాలు వస్తాయని సీపీ పేర్కొన్నారు. అందుకే కలెక్టర్ సహకారంతో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. విశాఖలో ల్యాండ్ వివాదాలపై ప్రతివారం విచారణ చేపట్టాలని నిర్ణయించామన్నారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 58 ఫిర్యాదులు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ కమిషనరేట్ పోలీస్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ డా.ఏ.రవి శంకర్ ఆదేశాల మేరకు జాయింట్ సీపీ ఫకీరప్ప స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ సీపీ ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొన్నారు. వెంటనే సంబం ధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చట్టపరంగా తగిన చర్యలు తీసు కొని పరిష్కరించవలసిందిగా ఆదేశాలిచ్చారు. స్పందనలో ఫిర్యాదుదారులు ఇచ్చిన 58 ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## డీసీపీ-2గా సత్తిబాబు బాధ్యతలు స్వీకరణ

### మరో ఇద్దరు ఏడిసిపిలు కూడా



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర లా అండ్ ఆర్డర్ డీసీపీ-2గా సోమవారం ఎం.సత్తిబాబు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ రవిశంకర్‌ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సత్తిబాబు విజయవాడ డిసిపిగా బాధ్యతలు నిర్వర్తించి, బదిలీపై నగర డిసిపి-2(ఎల్ అండ్ ఓ)గా వచ్చారు. అలాగే ఎస్.బి ఏడిసిపిగా విజయనగరం ఎస్.ఈ.బి నుండి వచ్చిన ఎస్.వెంకటరావు, ఏ.ఆర్ ఏడిసిపిగా ఇంటెలిజెన్స్ నుండి వచ్చిన బి.నారాయణరావు బాధ్యతలు స్వీకరించారు.

## ఏ.ఓ.బిలో మావోయిస్టు పోస్టర్లు కలకలం...

### మావోయిస్టు పార్టీకి ద్రోహం చేసే మావోయిస్టు పార్టీ సభ్యులకు గ్రామస్తులు ఎటువంటి సహాయం చేయవద్దు... వారిని బంధించి తమకు అప్పగించాలని కోరుతూ సి.పి.ఐ. మావోయిస్టు పార్టీ ఏ.ఓ.బి. ఎస్.జెడ్.సి. సెక్రటరీ గణేష్ పేరుతో ఏఓబిలో వెలసిన గోడ పత్రికలు

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మండలంలోని ఏవోబి సరిహద్దు ప్రాంతంలో గల డుడుమ డ్యాం వద్ద సోమవారం కలకలం రేపాయి. అందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి ఆంధ్ర-ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ పేరుతో ఈ గోడపత్రికలు వెలిశాయి. సిపిఐ మావోయిస్టు పార్టీ ఏవోబి ఎస్‌జెడ్‌సి సెక్రటరీ గణేష్ పేరుతో వెలిశాయి. అందులో సారాంశం ఈ విధంగా ఉంది. మావోయిస్టు పార్టీలో సభ్యులుగా పనిచేస్తున్న రమేష్, రాకేశ్, స్వప్న, తులసి, సంతు అనేవారు మావోయిస్టు పార్టీకి ద్రోహం చేసి తమకు తెలియకుండా నెల రోజుల నుండి మావోయిస్టు పార్టీని విడిచి వెళ్లిపోయారని, వీళ్లంతా ఆంధ్ర- ఒడిశా బోర్డర్‌లో గల ముంచంగిపుట్టు మండలం రంగబయలు, బుంగాపుట్టు, కొంద్రం పరిసర అటవీ ప్రాంతంలో దాక్కొని తిరుగుతున్నారని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టర్లకు మా పేరు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని అందువలన మావోయిస్టు పార్టీ పరువు పోతుందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో ఉన్న గ్రామాల ప్రజల వద్ద నుండి డబ్బులు, నిత్యావసర సరుకులు అడిగి తీసుకొని తిరుగుతున్నారని మావోయిస్టు పార్టీకి విరుద్ధంగా ఉన్న ఈ ఐదుగురిని మావోయిస్టు పార్టీ నుండి తొలగించడం జరిగిందని గోడ పత్రికలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఇటువంటి వారికి ఆయా గ్రామాల ప్రజలు ఎటువంటి సహాయ సహకారాలు చేయవద్దని ఈ ఐదుగురు దొరికితే వారిని బంధించి తమకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా యువతి యువకులు మా సిపిఐ మావోయిస్టుపార్టీకి సహాయం చేయాలని కోరుతూ మావోయిస్టు పార్టీ ఏవోబి ఎస్‌జెడ్‌సి సెక్రటరీ గణేష్ పేరుతో గోడపత్రికలను డుడుమ డ్యాం గోడలకు ఈ కరపత్రాలను అతికించారు. సోమవారం తెల్లవారుజామున డ్యాం గోడలపై ఈ కరపత్రాలు కనిపించడంతో కలకలం రేగింది.

## 40వ వార్డులో నూతన ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ



గాజువాక, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త

జీవీఎంసీ 40వ వార్డు పరిధి ఎకేసీ కాలనీలో సోమవారం నూతన ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు మాట్లాడుతూ సీఎం జగన్ ఆరోగ్యశ్రీ పరిమితిని 25లక్షలకు పెంచారన్నారు. దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు మేలు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుల, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలను చదివించి 18సం.లు నిండాకే పెళ్లి చేయాలి

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

బాలికలను బాలురులతో సమానంగా చదివించి వారికి 18సం.లు పెళ్లి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. సోమవారం స్పందనలో ఆయన బాల్య వివాహాల నిషేధం, బేటి పడావో బేటి బచా వో పోస్టర్లను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ బాలికల సంరక్షణకు విద్యాభివృద్ధికి అందరూ కట్టుబడి ఉండాలన్నారు. ఎక్కడైనా పాలు వివాహాలు జరుగుతున్నట్లయితే వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ విషయంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆడపిల్లల విషయంలో సమాజం దృక్పథాన్ని మార్చే విధంగా పోస్టర్ల ద్వారా అందరికీ అవగాహన కల్పిస్తు న్నట్లు చెప్పారు. బాల్య వివాహాలు నిర్వహించిన వారికి వారిని ప్రోత్సహించిన వారికి చట్టం ప్రకారం చర్యలు తీసు కుంటారని చెప్పారు. ఈవిషయమై జిల్లాలోని పాఠశాలలు కేజీబీవీలలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చేస్తున్నట్లు చెప్పారు. జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, డిఆర్ఓ బి.దయానిధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి అనంతలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట మహా లక్ష్మమ్మ, ఆరోగ్యశాఖ అధికారి డా.ఏ.హేమంత్, డ్వామా పిడి ఈ.సందీప్, డిఆర్డిఎ పి.డి. శచీదేవి పాల్గొన్నారు.

## మాడుగుల సభకు టిడిపి జనసేన నాయకులు...



నక్కపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం గొండుపాలెంలో సోమవారం జరిగిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు రా.. కదలిరా.. కార్యక్రమానికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు రాష్ట్ర కార్య దర్శి బోడపాటి శివదత్, అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవింద రావు జనసేన, టీడీపీ సీనియర్ నాయకులు ఉప్మాక దేవస్థానం మాజీ ఛైర్మన్లు కొప్పిశెట్టి కొండబాబు, పెంకుల రాజు తెలుగుదేశం నాయకులు తోలేటి శ్రీను, కొప్పిశెట్టి జగదీష్, జనసేన కార్యకర్త రాజు ఉన్నారు.

# ఉత్తరాంధ్ర సమస్యలను పరిష్కరించండి

## ముఖ్యమంత్రిని కోరిన శివశంకర్



విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఉత్తరాంధ్ర చైతన్య వేదిక కన్వీనర్ ఎస్ఎస్ శివశంకర్ తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కోరారు. ఉత్తరాంధ్ర సమస్యలపై చర్చించారు. ఉత్తరాంధ్ర ను సస్యశ్యామలం చేసి సుజల స్రవంతి ప్రాజెక్టు ను పూర్తి చేయాలని ఉత్తరాంధ్ర అభివృద్ధికి చేపట్టే అంశాలను ఎన్నికల మానిఫెస్టోలో చేర్చాలని కోరారు.

# అభివృద్ధి పథంలో ఏపీ విద్యా వ్యవస్థ

## విద్యారంగానికి అందిస్తున్న ప్రోత్సాహం సత్ఫలితాలనిస్తోంది.. దేశంలోని ఏ రాష్ట్రం చేయని అభివృద్ధిని ఏపీ చేసి చూపింది.. విద్యారంగ ప్రగతిపై మేధావుల హర్షం

విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థ పయనిస్తోందని మేధావులు అభిప్రాయం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం పౌరగ్రంథాలయంలో నాన్ పొలిటికల జేఏసీ ఆధ్వర్యంలో ప్రగతి బాటలో రాష్ట్ర విద్య వ్యవస్థ అంశంపై చర్చాగోష్టి నిర్వహించారు. ఈసందర్భంగా సభాధ్యక్షులు అంబేద్కర్ విశ్వవిద్యాలయం (శ్రీకాకుళం) పూర్వ వీసీ ఆచార్య హెచ్ లజపతిరాయ్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించే విధంగా పాఠశాల స్థాయి నుంచి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ప్రపంచ స్థాయి సామర్ధ్యాలను అందిపుచ్చుకునే విధంగా అంతరికీ వనరులు అవకాశాలను నాణ్యమైన విద్య వ్యవస్థలను అందుబాటులో ఉంచారన్నారు. ఈకారయక్రమంలో ఆదికవి నన్నయ మాజీ వీసీ ఆచార్య ఎం జగన్నాధరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చిన్నవయసులో ఎంతో గొప్ప విజన్ కలిగిన నాయకుడిగా నిలుస్తారన్నారు. ప్రతీ విద్యార్థికీ ఆవకాశాలు కల్పించాలని పాఠశాలలో డిజిటల్ బోధన, డిజిటల్ కంటెంట్ అందించడం మధ్యాహ్నం భోజనం ఫలితంగా డ్రాపవుట్స్ తగ్గించడం జరుగుతోందన్నారు క్వాలిటీ ఎడ్యుకేషన్ నేడు అందుబాటులో ఉంచారన్నారు. ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఆచార్య కె శ్రీరామమూర్తి మాట్లాడుతూ దేశ అభివృద్ధికి మానవ వనరులు ఎంతో కీలకమని చెప్పారు. జర్మనీ, జపాన్ దేశాలు తమ దేశ యువతను ఉన్నత సాంకేతిక విద్యవంతులుగా తీర్చిదిద్ది మెరుగైన ప్రగతిని సాధించామని ఇదే తరహాలో నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి దృక్పథం పనితీరు మానవ వనరుల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. గత నాలుగు సంవత్సరాలు కాలంలో విద్య రంగంలో కేటాయింపులు 33శాతానికి పైగా పెంచారన్నారు. రానున్న కాలంలో ఏపీ యువత ప్రపంచలోనే నెంబర్ వన్‌గా నిలుస్తారన్నారు,. ఏయూ విద్యా విభాగాధిపతి ఆచార్య టి షారోన్ రాజు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో చేస్తున్న సంస్కరణలు ఫలితంగా ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ , అణగారిని వర్గాల పిల్లలు పాఠశాల బాట పడుతున్నారన్నారు. ఏయూ కామర్స్ మేనేజ్మెంట్ విభాగం విశ్రాంత ఆచార్యులు పి విశ్వనాధం మాట్లాడుతూ దేశంలో అత్యధిక అక్షరాస్యత కలిగిన రాష్ట్రంలో ఏపీ నిలుస్తుందన్నారు. ఏపీ విద్య రంగాన్ని అభివృద్ధి చేస్తున్న విధానాన్ని వివరించారు. ఏయూ కామర్స మేనేజ్మెంట్ విభాగం విశ్రాంత ఆచార్యులు సిహెచ్ సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రం విద్య రంగంలో సాధిస్తున్నప్రగతి శ్లాఘనీయమన్నారు. 21వ శతాబ్ధంలో శరవేగంగా మార్పులు జరుగుతున్నాయన్నారు. నూతన విధానాలో బోధన విద్యకు నైపుణ్యం జోడిస్తూ ప్రతీ విద్యార్థి మెరుగైన ఉద్యోగాలు సాధించే విధంగా నేటి విద్యవ్యవస్థ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు.బివికె కళాశాల రిటైర్డ్ లెక్చరర్ సి వెంకటరావు మాట్లాడుతూ కేవలం ధనవంతులకు మాత్రమే అందుబాటులో ఉన్న ఐబి విద్యను నేడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైతం అందుబాటులోకి తేవాలనే ఆలోచన విప్లవాత్మక మారు ్పలకు నాందిగా నిలుస్తుందన్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదురొ ్కంటు రాష్ట్రంలో చిన్నారులను అంతర్జాతీయంగా అవకాశాలు అందుకునే దిశగా చేస్తున్న కృషి నిరుపమానమన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయనన్ని సంస్కరణలను ఏపీ ప్రభుత్వం చేసి చూపిందన్నారు.

# మధ్యంతర బడ్జెట్‌లో అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యత

## ఎన్ఎస్ఈ ఎండి ఆశిష్‌కుమార్ చౌహాన్

విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



మధ్యంత బడ్జెట్ లో అన్ని వార్గల ప్రజలకు సమాన ప్రాధాన్యత ఇవ్వబడిందని నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) ఎండి ఆశీష్‌కుమార్ చౌహాన్ అన్నారు బడ్జెట్‌కుతాను 10/10రేటింట్ ఇస్తానన్నారు. ఈ బడ్జెట్ వృద్ధి సంక్షేమం ఆర్థిక నియంత్రణపై దృష్టి పెడుతుందన్నారు. కఠినమైన మృదువైన మౌలిక సదుపాయాలపై అధిక వ్యయం చేయడం తత్ఫలితంగా ఉద్యోగ కల్పనను సులభతరం చేయడం ద్వారాసామర్థ్యాన్ని పెంపొందించడంపై దృష్టి కేంద్రీకరించబడిందనానఁ్రు. అదే సమయంలో ఈ బడ్జెట్ పేదలు రైతులు మహిళలు యువత కి తగినంతగా ప్రాధాన్యత ని అందిస్తుందన్నారు. ఇది మొత్తం ఆర్థిక వృద్ధికి మంచి సూచన తద్వారా అనిశ్చిత ప్రపంచంలో మనల్ని మంచి స్ధితిలో ఉంచుతుందన్నారు. విద్యుత్ ఆరోగ్యం, గృహనిర్మాణం వంటగ్యాస్ ఆర్థిక చేరికలపై కవరేజీతో పేదలు నిరుపేదలకు సామాజిక భద్రతా ఫ్రేమ్‌వర్క్ నేడు అమలులో ఉందన్నారు. మొత్తంమీద వృద్ధి వివేకం , పారదర్శకతపై నిరంతరం దృష్టి తో మార్కెట్లకు ఇది సానుకూల బడ్జెట్ అని చెప్పారు.

# స్పైస్ మనీ నెట్వర్క్ విస్తరణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

భారతదేశంలోని అగ్రగామి గ్రామీణ ఫిన్‌టెక్, స్పైస్ మనీ భారత్ బ్యాంకుల పనితీరు విధానాన్ని విప్లవాత్మకంగ మారుస్తుంది ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో స్పైస్ మనీ గ్యారెంటీ డ్రైవ్‌తో ప్రతిష్టాత్మక ప్రయాణాన్ని ప్రనారంబించనుంది. ఈ వ్యూహాత్మక కార్యక్రమం భాగస్వామ్యాలను బలోపేతం చేయడం, 21నగరాల్లో పంపిణీదారులను నిమగ్నం చేయడం దాని నానోప్రెన్యూర్ కమ్యూనిటీ కోసం మరింతగా పరస్పరం అనుసంధానించబడిన పర్యావరణ వ్యవస్ధను ప్రనోత్స హించడం లక్ష్యంగా పెట్టుకుంది గత సంవత్సర కాలంలో స్పైస్ మనీ తన అధికారి నెట్‌వర్క్ యొక్క డైనమిక్ విస్తరణ ద్వారా ఏపీలో 2290కోట్ల స్థూల లావాదేవీ విలువ ని చూసింది నానో ప్రెన్యూర్‌లతో కూడిన నెట్‌వర్క్ 2022 నుంచి 2023 వరకు ఆకట్టుకునే విధంగా 9శాతం పెరిగింది. మొత్తం 1.9కోట్ల లావాదేవీలను సులభతరం చేసింది ఆర్థిక సౌలభ్యాన్ని పెంపొందించడంలో స్పైస్ మనీ కీలక పాత్రను ప్రదర్శిస్తోంది

# టేబుల్ టెన్నిస్ పోటీలలో గీతం జట్టు ప్రతిభ




విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఎఐయు) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1 నునంచి 3వ తేదీ వరకు చెన్నైలోని తమిళనాడు డాక్టర్ అంబేద్కర్ న్యాయవిశ్వవిద్యాలయంలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల విశ్వవిద్యాలయాల పురుషుల (సౌత్‌జోన్) టేబుల్ టెన్నీస్ పోటీలలో గీతం జట్టు ద్వితియ బహుమతి గెలుచుకుంది గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జట్టు ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయం పోటీలకుఎంపిక అయందని క్రీడా విభాగం డైరెక్టర్ డాక్టర్ యు విజయకుమార్, క్రీడా విభాగం డిప్యూట ఈడైరెక్టర్ జి శ్రీనివాస్ తెలిపారు. జట్టు మేనేజర్ గా గీతం టేబుల్ టెన్నిస్ కోచ్ వై. అసిష్‌పాల్ వ వ్యవహరిస్తారని పేర్కొన్నారు. గీతం జట్టుకు కెప్టెన్ రోహిత్ హల్దర్ వ్యవహరిస్తారని సభ్యులుగా కుశాల్‌దాస్ ప్రణవ్ రమేష్ కుమార్, దృవ్ ఓజా టి సూర్యతేజ ఎంపికయ్యారని తెలిపారు. ఫిబ్రవరి 5వ తేదీన మొదటి పోటీ పంజాబ్ విశ్వవిద్యాలయం జట్టుతో గీతం జట్టు తలపడనున్నది అని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా షిప్‌యార్డ్ పెన్షనర్ల ధర్నా

విశాఖపట్నం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



కేంద్రప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు ఆల్ పెన్షనర్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (ఆప్రా) జిల్లా కమిటి ఆధ్వర్యంలో సోమవారం ఆర్ అండ్ బిపిఎఫ్ ఆఫీసు వద్ద ధర్నా జరిగింది. హిందుస్ధాన్ షిప్ యార్డ్ పెన్సనర ్స్ పాల్గొన్న ధర్నాలక్ష యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ కె హుస్సేన్, ఏపీ ఆర్‌పిఏ సీనియర్ నాయకులు యు వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ 2008నుంచి ప్రతి సంవత ్సరం ఢిల్లీలో ధర్నాలు చేసి వినతి పత్రాలు అందించి పార్లమెంటులో వామపక్ష ఎంపీలు ప్రశ్నిస్తున్నప్పటికీ కేంద్ర బిజెపి ప్రభుత్వంలో చలనములేదన్నారు. ఈపీఎఫ్ 95 పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులు ఆరోగ్య సమస్యలతో భాద పడుతున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కన్నెత్తి చూడటం లేదని తెలిపారు. కనీస పెన్షన్ 9వేల రూపాయలు ఉండాలని దానిపై డిఏ నిర్ణయించి అమలు చేసే సంక్షేమ పథకాలను షిప్‌యార్డ్ విశ్రాంత ఉద్యోగులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైయర్‌పెన్షన్ ఆప్షన్ అందరికి కల్పించాలని రైల్వేలో గతంలో మాదిరగా 50శాతం ప్రయాణంలో రాయితీని పునరిద్ధరించాలని అలాగే షిప్ యార్డ్ ఉద్యోగులకు రావలసిన పిఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించి కోర్టులో ఉన్న కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ధర్నాలో ఆర్ బాబూరావు బిటి మూర్తి అప్పలరాజుర, టి భాస్కర్ కె పి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేన్సర్ పై గీతం అవగాహన సదస్సు



విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

కేన్సర్ వ్యాధి పై ప్రజలలో అవగాహన కలిగించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ బయోకెమిస్ట్రీ, బయోఇన్‌ఫర్‌మేటిక్స్ విభాగం అధ్వర్యంలో సోమవారం ప్రత్యేక సందస్సు ను నిర్వహించారు. మహత్మగాంధీ కేన్సర్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ విమురళికృష్ణ ముఖ్య అతిదిగా హాజరై కేన్సర్‌కు కారణాలు చికిత్స విధానాలు వివరించారు. మహిళలలో రొమ్ముకేన్సర్‌కు గల కారణాలను తెలియజేశారు. కేన్సర్ పరిశోధనలకు ప్రభుత్వాలు అందిస్తున్న సహకారాన్ని తెలియజేశారు. ప్రతి సంవత్సరం సాధారణ వైద్య పరీక్షలు చేయించుకున్న విధంగానే కేన్సర్‌కు సంబందించిన పరీక్షలకు వైద్యులను సంప్రదించాలని సూచించారు. తద్వారా ప్రాధమిక దశలోనే కేన్సర్ ను గుర్తించి చికిత్స అందించవచ్చునన్నారు. కేన్సర్ చికిత్సలో రోగిపై వత్తిడి లేని విధంగా ఆధునాతన పద్దతులు అందుబాటులోకి వచ్చియని తెలిపారు. కార్యక్రమానికి బయెకెమిస్ట్రీ,బయోఇన్‌ఫర్ మేటిక్స్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కెవిజయరేచల్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ శరీరంలో కేన్సర్ వ్యాప్తిని జన్యుపరమైన అంశాలు వ్యాది నిరోధక శక్తిపై ప్రభావానిన వివరించారు. దాదాపు 15రకాల కేన్సర్‌లపై పరిశోధనలు జరుగుతున్నాయని భవిష యత్తులో చికితస పూర్తిగా కేన్సర్‌ను దూరం చేయగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె వేదవతి, కన్వీనర్ ప్రొఫెసర్ ఎమ్ రామారావు, నిర్వహక కార్యదర్శి డాక్టర్ పి శాంతిలత తదితరులు పాల్గొన్నారు. నగరంలో ని వివిధ డిగ్రీ కళాశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. గీతం దంత కళాశాల అవగాహన ర్యాలీ: గీతం దంత కళాశాల, ఆసుపత్రి ఆధ్వర్యంలో కేన్సర్‌పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. దాదాపు 250మంది గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్న ఈ ర్యాలీలో దంత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ రాజు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అజిత్, సీనియర్ వైద్యులు డాక్టర్ రవిశంకర్ డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ సత్యభూషన్, డాక్టర్ మనీష్, డాక్టర్ సురేష్ పాల్గొన్నారు.

# కులగణన సర్వేలో క్షేత్రస్థాయి సిబ్బందిపై రెవెన్యూ అధికారుల ఒత్తిడి సరికాదు

## జేఏసిఏఎస్ఆర్ జిల్లా కన్వీనర్ రామారావు దొర

పాడేరు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త

కులగణన సర్వేలో క్షేత్రస్థాయి సిబ్బందిపై రెవెన్యూ అధికారుల ఒత్తిడి సరికాదు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఏఎస్ఆర్ జిల్లా కన్వీనర్ రామారావు దొర డిమాండ్ ఇప్పటివరకు ఎస్టి కొండ కాపులుగా చలామణి అవుతూ దొంగదారిన అనేక ప్రయోజనాలు పొందిన కాపులను ఓసీ కాపు కులాలకు చెందినవారు గానే నమోదుచేయాలని, లేదా కోర్టు తీర్పు వెలువడే వరకు వీరిని కులగణన సర్వే నుండి మినహాయించాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ రామారావు దొర జిల్లా కలెక్టర్ ను కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, అరుకులోయ మండలం చొంపి, పప్పుడువలస, యండపల్లివలస, డుంబ్రిగుడ మండలం కురిడి, అరుకు గ్రామాలలో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుండి వలస వచ్చిన ఓసీ-కాపు కులాలకు చెందినవారని,ఎస్టీ -కొండకాపు తెగలకు చెందినవారు కాదని 2021లో విశాఖపట్నం జిల్లా కలెక్టర్ తీర్పు ఇచ్చరని జిల్లా కన్వీనర్ రామారావు దొర స్పష్టం చేశారు. అయితే ఇటివలే ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో ఎస్టీ-కొండకాపు తెగలకు చెందినవారుగా నమోదు చేయాలని క్రింది స్థాయి సిబ్బందికి అరకు లోయ తహాశీల్దార్ ఒత్తిడి చేస్తున్నట్టు "అం.ప్ర. ఆదివాసీ జెఏసి దృష్టికి వచ్చిందని, ఏ విధమైన డాక్యుమెంట్ ఎవిడెన్స్ లేకుండా మౌఖికంగా చెప్పిన కులాన్నే నమోదు చేయడం వలన ఇతర కులాల వారు ఎస్టీ జాబితాలోకి చేరిపోయే అవకాశం ఉందని రామారావు దొర అనుమానాన్ని వ్యక్తం చేస్తారు. ఈ సర్వే రిపోర్టు చూపించి ఎస్టీ దొంగ సర్టిఫికెట్లు తీసుకునే అవకాశం ఉందని అన్నారు. స్థానికులు కానీ వారిని ఎట్టి పరిస్థితులలో మౌఖిక ఆధారాలతో కుల నిర్ధారణ చేయకుండా జిల్లా కలెక్టర్ తగు సూచనలు ఇవ్వాలని దొర కోరారు.

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త

రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాల్గొని రాష్ట్ర గవర్నర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పధకాలను వివరిస్తూ గవర్నర్ చేసిన ప్రసంగాన్ని సభలో సీఎం జగన్, మంత్రులు, సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గవర్నర్ ప్రసంగాన్ని విన్నారు.

# జగనన్న కాలనీలో ఇళ్ల స్థలం మంజూరు చేయాలి

నర్సీపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



జగనన్న కాలనీలో ఇళ్ల స్థలం మంజూరు చేయాలని నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామ పంచాయితీ నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన మహిళలు సోమవారం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులు నేతల నాగేశ్వరరావు, యర్రంశెట్టి పాపారావు మాట్లాడుతూ అర్హులైనప్పటికీ పేద దళితురాలైన వారికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయలేదన్నారు. అధికార రాజకీయ వివక్షత కారణంగా అధికారులు తీవ్ర అన్యాయం చేశారన్నారు. కావున గ్రామంలో క్షేత్ర స్థాయిలో విచారణ చేసి దరఖాస్తు చేసి అర్హులైన వారందరికి జగనన్న ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు.

# వంజంగి మేఘాల కొండపై అద్భుత అందాలు

## కన్మయం చెందుతున్న పర్యాటకులు



పాడేరు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:

ప్రముఖ పర్యాటక కేంద్రం పాడేరు మండలం వంజంగి మేఘాల కొండపై సోమవారం ఉదయం మంచు మేఘాలతో సూర్యకిరణాలతో అద్భుతంగా ప్రకృతి అందాలు పర్యాటకులకు దర్శనం ఇచ్చాయి.దీంతో వంజంగి మేఘాల కొండపై ప్రకృతి అందాలను తిలకించడానికి వివిద ప్రాంతాల నుంచి వచ్చిన పార్యటకులు తన్మయం చెందుతూ వారి తెచ్చినసెల్ కెమెరాలతో స్టిల్‌కెమరెరాలతో అందాలను బంధిస్తూ సెల్ఫీ ఫోటోలు తీసుకుంటూ ఎంతో ఎంజాయ్ చేసారు.ఇటువంటి అందాల ఎక్కడా కనిపంఇచవని ఒక వైపు పాలసముద్రంలా కొండల మద్య నుంచి మంచు మేఘాలు వెళ్లే సమయంలో కనిపించే మంచు మేఘాల అందాలు..మరో వైపు మంచు మేఘాలను చీల్చుకుంటూ వచ్చే సూర్యకిరణాలు అందాలు చూడటానికి రెండు కళ్లు చాలటంలేదంటూ పర్యాటకులు ఎంతో ఉత్సాహంగా కేరింతలు కొడుతూ చెపుతూ ఎంజాయ్ చేస్తున్నారు.వంజంగి మేఘాల కొండల ప్రకృతి అందాలను తిలకించడానికి వందలాదిగా పర్యాటకులు వస్తూ వెళుతున్నారు.



# తెల్లకొండ గిరిజనులకు సహాయాన్ని అందించిన కోనసీమ వాసులు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం తెల్లకొండ గ్రామంలో నివశిస్తున్న 70 మంది గిరిజనులకు కోనసీమవాసులు సహాయాన్ని అందించారు. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం పి.గన్నవరంకు చెందిన సహృదయ పౌండేషన్ నిర్వాహకులు పైడా రాజేష్ సోమవారం సహాయాన్ని అందించారు. ప్రాజెక్టు బరోసా 2024సం.అనే కార్యక్రమంలో భాగంగా బియ్యం, నిత్యావసర వస్తువులు, దుప్పట్లును రాజేష్, సభ్యులు అందించారు.రాజేష్ మాట్లాడుతూ గిరిజన ప్రాంత వాసులకు తమ పౌండేషన్ ద్వారా మరింత సహాయాలను అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో రాజేష్, కొండ్రు సీతారత్నం, పందు శ్రీకాంత్, లేజర్‌జయపాల్, ఆనంద్‌పాల్ పాల్గొన్నారు.




హెచ్ బీ కాలనీ లో నివసిస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ మైంటినెన్స్ ఉద్యోగులు ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించుకుని ఆహ్లాదంగా గడిపారు. విశాఖ హెచ్ బీ కాలనీ లో నిర్వహించిన ఈసమావేశంలో సుదీర్ఘ కాలం నుంచి సేవలు అందించిన సీనియర్లు విశ్రాంత ఉద్యోగులు తమ తమ అనుభవాలను అందిరితో పంచుకున్నారు. విధులు నిర్వహణలో తాము ఎదుర్కొన్న అనేక సవాళ్లు ఇబ్బందులు అందిరితో పంచుకోవడం ఆనందంగా ఉందని సీనియర్లు వాఖ్యనించారు. ఆత్మీయ సమావేశంలో జీఎం ఎస్వీపీడి ప్రసాద్‌రెడ్డి ఎన్ మోహన్‌రావు పి జాన్సన్, సీహెచ్ చిరంజీవి, ఎన్ జనార్ధన్ కె గోపాలకృష్ణ తిలోత్తమ్మ కె సత్యవతి, డిఎస్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వంశీకృష్ణ జన్మదిన వేడుకలు



విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

జనసేన పార్టీ విశాఖ జిల్లా (అర్బన్) అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం అంగరంగా వైభవంగా జరిగాయి. ఈసందర్భంగా రక్తదాన శిబిరంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పార్టీ ఉత్తర నియోజకవరగం ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో వచ్చి వంశీకృష్ణకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా పార్టీ క్యాంప్ కార్యాలయంలో కేక్ కటింగ్ చేశారు. రక్తదాన శిబిరంలో వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం హెడెన్ స్పోర్ట్స్ స్కూల్ వద్ద వికలాంగులతో కేక్ కటింగ్, అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. జనసేన పార్టీ వార్డు అధ్యక్షులు నాయకులు వీర మహిళలు జనసైనికులుగా దక్షిణ నియోజక వర్గంలో వంశీకృష్ణ అభిమాని జనసేన నాయకులు బొగ్గు శ్యామ్ ఆధ్వర్యంలో భారీ గజమాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి శివప్రసాద్ రెడ్డి 35వ వార్డు అధ్యక్షులు లంకా త్రినాథ్, సుంకర త్రినాథ్ సుంకర్ నగేష్, తోటకూర మంగ చల్లా అక్కమ్మ బేహారా అశోక్ శ్రీకాంత్ కుమార్ మజ్జి సాయి బోడ్గు క్రాంతి, అలాగే వంశీకృష్ణ యువసేన సభ్యులు పాల్గొన్నారు.




# నూతనంగా ఎంపికైన 9 మంది పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్లను

## ఘనంగా సత్కరించిన అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా:



పాడేరు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:

ఇటీవల పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు(ఎస్ఎల్‌పిఆర్‌బి) విడుదల చేసిన పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఫలితాల్లో అల్లూరిసీతారామరాజు జిల్లాకు చెందిన తొమ్మిది మంది ఎంపికయ్యారని అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు.ఎస్ఐ పోస్టులకు ఎంపికైన బోనంగిసాయిరామ్‌పడాల్,ఎస్‌కె జిలానీ,సీదరి శ్రీనివాస్,గుజ్జలికమల్‌భార్గవ్,కారం క్రాంతి,వీసంశెట్టి నానీ,పోతంశెట్టి వీరచక్రదొర,సిద్ద దుర్గాప్రసాద్,వెంకటేశ్వరరావులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ తుహిన్ సిన్హా చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.ఎస్ఐ పోస్టులకు ఎంపికైన వారికి ఎస్పీ శాలువాలు కప్పి,మెమోటోంలను అందజేసి ఘనంగా సన్మానిస్తూ వారి కుటుంబ సభ్యులను ఎస్పీ అభినందించారు.ఎస్ఐ లుగా ఎంపికైన అభ్యర్థులతో ఎస్పీ మాట్లాడుతూ భవిష్యత్‌లో వచ్చే శిక్షణలు,వారి విధులు గురించి పలు సూచనలు సలహాలు ఇస్తూ వారితో ఎస్పీ తుహిన్ సిన్హా సంతోషం పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ(అడ్మినిస్ట్రేట్) అనీల్‌కుమార్,సిఐ హిమగిరి తదితరులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగి తాశీల్దారుగా సత్యనారాయణ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల తహాశీల్ధారుగా డి.వి.సత్యనారాయణ సోమవారం విధుల్లోకి చేరారు. విధుల్లోకి చేరిన వెంటనే రంపచోడవరంలోజరిగిన ఎన్నికల సమావేశానికి వెళ్ళారు, అనంతరం రాజవొమ్మంగి తహాశీల్ధారు కార్యాలయానికి వచ్చి ఇన్‌చార్జి తహాశీల్ధారు, డిప్యూటీ తహాశీల్ధారు అల్లు సత్యనారాయణ నుండి నూతన తహాశీల్ధారు డి.వి.సత్యనారాయణ బాధ్యతలను స్వీకరించారు. నూతన తహాశీల్ధారుకు విఆర్వోలు పుష్పగుచ్చాలను ఇచ్చి ఆహ్వానించారు. పోలింగ్ కేంద్రాలు సమాచారాన్ని డిప్యూటీ తహాశీల్ధారును తహాశీల్ధారు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శాంతకుమారి, జూనియర్ అసిస్టెంట్ సచిన్‌కుమార్, త్రినాథ్, విఆర్వోలు సూర్యాకాంతం, నానాజీ,రామదాసు, భారతి, మహాలక్ష్మి, భూలక్ష్మి, సరస్వతి, నాగేశ్వరరావు, సత్తిబాబు, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్ఆర్ పోషణ యాప్‌లో ఆధార్ ప్రకారం నమోదు చేయండి : సిడిపిఓ యల్.దేవమణి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సోమవారం ప్రాజెక్టు సమావేశం జరిగింది. ఈసందర్భంగా సిడిపిఓ యల్.దేవమణి మాట్లాడుతూ వైయస్ఆర్ పోషణయాప్‌లో ఎంతమంది నమోదు ఉంటే వై.యస్ఆర్‌యాప్‌లోఅంతేమంది ఉండాలన్నారు. చిన్నారులు ఆధార్ వివరాలను నమోదు చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు విధులు సమయంలో కేంద్రాన్ని విడిచి వెళ్ళరాధని, సంబందిత సూపర్‌వైజర్‌కు చెప్పి వెళ్ళాలన్నారు.ఇతర యాప్‌ల్లో కూడా ఆధార్‌లో ఉన్న పేర్లు ప్రకారం నమోదు చేయాలని అంగన్వడీవర్కర్లుకి సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు విధులకు సమయపాలన పాటించాలని సిడిపిఓ అన్నారు. బిల్లులు పెండింగ్ ఉంటే తనకు తెలుపాలనియుడిసి సత్యకుమారి అన్నారు. ఈకార్యక్రమంలో సిడిపిఓ యల్.దేవమణి, సూపర్‌వైజర్లు అరుణలత, అమ్మాజీ, నాగజయలక్ష్మి, యుడిసి సత్యకుమారి, చక్రవేణి, 101 కేంద్రాల వర్కర్లు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

**(Rule 4 & 8(1)) స్వాధీనతా ప్రకటన** (చర మరియు స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ అశోక్ ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ గెద్దం అశోక్ రాజు,** ప్లాట్ నెం.28 & 29, MIE డి-బ్లాక్ ఎక్స్‌ప్యాన్షన్, ఇండస్ట్రియల్ పార్క్, ఆటో నగర్, గాజువాక, విశాఖపట్నం - 530012. **శ్రీ గెద్దం అశోక్ రాజు (ప్రొప్రయిటర్),** తండ్రి : శ్రీ ధర్మరాజు, డి.నెం.55-41-15/2, అంబేద్కర్ నగర్, వుడా అపార్ట్‌మెంట్ ఎదురుగా, సీతమ్మధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530013 వారు **తేది.10-01-2023** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.47,13,950/-** (అక్షరాల నలభై ఏడు లక్షల పదమూడు వేల తొమ్మిది వందల యాభై రూపాయలు మాత్రమే) + **తేది.01.09.2022** నుండి అవాస్తవిక వడ్డీ మరియు భవిష్య వడ్డీ, మొత్తం సంభవనీయ ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగు వాటితో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.10-01-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్,2002 నందలి రూల్సు 4 & 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని (షెడ్యూలు-ఎ మరియు షెడ్యూలు-బి) **తేది.03-02-2024న స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/ హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.10-01-2023** నాటికి **రూ.47,13,950/-** (అక్షరాల నలభై ఏడు లక్షల పదమూడు వేల తొమ్మిది వందల యాభై రూపాయలు మాత్రమే) + **తేది.01.09.2022** నుండి అవాస్తవిక వడ్డీ మరియు భవిష్య వడ్డీ, మొత్తం సంభవనీయ ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత & హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**SARFAESI క్రింద మునుపటి 13(4) నోటీసులు ఏవైనా జారీ చేసినచో అవి ఉపసంహరించబడినవి.**

**చర మరియు స్థిరాస్తుల వివరములు**

**షెడ్యూలు-ఎ: ప్రైమరీ సెక్యూరిటీ:** ఎ) ప్రస్తుత మరియు భవిష్యత్‌లో గల అన్నీ స్టాక్స్, బుక్ డెట్స్, రావలసినవి, కంజుమబుల్ స్టోర్స్ & స్పేర్స్‌తో గల కరెంట్ అస్సెట్స్.

బి) హైపోథికేషన్‌లో ఉన్న చరాస్తి ప్లాంట్ & మెషినరీ మొ॥నవి., దిగువ తెలుపబడినవి.

**1.** Single face High Speed Corrugation machine, Size 52" 72" complete with reel stand, panel and all usual accessories. **2.** Reel to sheet cutter size 52", gear type complete with drive and all usual accessories. **3.** Two bar rotary cutting and creasing machine, size 65" complete with all usual accessories. **4.** Single color flexo sheet printer size 52"72" Complete with all usual accessories. **5.** Carton Punching and creasing 32"42", complete with panel and all usual accessories. **6.** Box stitching machine size 42" complete with all usual accessories. **7.** Box stitching machine size 48" complete with all usual accessories. **8.** Combined rotary slotting machine size 1470 x 2200 MM complete with all electrical, panel and all standard accessories. **9.** Sheet pasting machine Size 75", complete with all usual accessories. **10.** Other Miscellaneous machinery.

**షెడ్యూలు-బి: పెద గంట్యాడ ఎస్ఆర్ఓ వద్ద తేది.07.04.2016న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు లీజు డీడ్ నెం.979/2016 ప్రకారం శ్రీ గెద్దం అశోక్ రాజు గారు తనఖాపెట్టిన స్థిరాస్తి :** విశాఖపట్నం, గాజువాక మండలం, వడ్లపూడి గ్రామ సర్వే నెం.79/పి, విశాఖపట్నం, గాజువాక, ఆటోనగర్, ఇండస్ట్రియల్ పార్క్, డి - బ్లాక్ ఎక్స్‌ప్యాన్షన్, MIE వద్ద 470.92 చ॥మీ॥లు లేదా 563.30 చ॥గ॥ల విస్తీర్ణంలో 2746 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన భవనంతో కూడిన ప్లాట్ నెం.లు 28 & 29లతో గల ఫ్యాక్టరీ భూమి మరియు భవనం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.లు 26 మరియు 27, **దక్షిణం:** ప్లాట్ నెం.30, **పడమర :** 12.20 మీ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** ఓపెన్ స్పేస్.

తేది : 03-02-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విశాఖపట్నం

## టీడీపీలోకి మత్స్యకార నాయకుడు జి.వి.రామచంద్రరావు



8లో

## ఖడ్గంతో చంద్రబాబు



# ప్రతీ ఒక్కరికీ అండగా ఉంటా...

**మీ భవిష్యత్తు బంగారు భవిష్యత్తు చేసే బాధ్యత నాది -బటన్ నొక్కుడు కాదు.. నీ బుక్కుడు సంగతి ఏమిటి? -రూ.10 ఇచ్చి రూ.100 నొక్కిన గజదొంగ జగన్ -నీ బటన్ నొక్కుడు సంగతి అందరికీ తెలిసిపోయింది -ప్రజలందరూ ఒక్కసారిగా ఒకే బటన్ నొక్కుతారు -జగన్ ధన దాహంతో ఉత్తరాంధ్ర మొత్తం ఊడ్చేశారు.. -మీ గురించి నా శక్తిని పెంచుకుని రాష్ట్రాన్ని కాపాడుకుంటాను..**



విశాఖసిటీ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

రా... కదిలిరా.. అనే పిలుపునిస్తే అదేజోరుతో ముందుకు వస్తున్న తెలుగు తమ్ముళ్ళను చూస్తే తనకు పూర్తి నమ్మకంకలిదిదని రానున్న 64 రోజుల్లో వైసీపీ ఇంటికి వెళ్ళి టీడీపీ , జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. మాడుగులలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రా..కదలిరా.. బహిరంగ సభలో పాల్గొనేందుకు సోమవారం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ తొరలో ఎన్నికల తుఫాన్ వస్తూందని ఆ తుఫాన్‌లో వైసీపీ కొట్టుకొని పోతుందని ఈ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకోసం ప్రధాన ఎన్నికలు జరుగుతున్నాయని ఈ ఎన్నికలలో రాష్ట్రం, ప్రజలు గెలవాలని మీ బిడ్డల భవిష్యత్తుకోసం ఆలోచనలు చేయ్యాలని ఆయన సూచించారు. సైకోను రాష్ట్రాం నుండి తరిమైయ్యాలని సైకోపోతే తప్పా రాష్ట్రానికి విముక్తిలేదని ఇప్పటికీ బటన్ నొక్కుతు న్నానని గొప్పగా చెప్పుతూ 120 సార్లు ఇప్పటికీ బటన్‌నొక్కేనని చెప్పుతున్నా నీవు బటన్ నొక్కుడు కాదని నీ బుక్కుడు సంగతి ఏమిటని ఆయన ప్రశ్నించారు. బటన్ మిగతా 8లో

## విడివికి ఉత్పత్తులతో మెరుగైన జీవనోపాధి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



4లో

ఇంగ్లాండ్‌పై 106 పరుగుల తేడాతో

# భారత్ ఘన విజయం

బుమ్రాకే ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు



## ప్రొఫెసర్ పోస్టుల్లో రిజర్వేషన్ల రద్దు రాజ్యాంగ విరుద్ధం

**యుజిసి మార్గదర్శకాలను ఉపసంహరించాలి : ఎంపీ విజయసాయిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి**



విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

విశ్వవిద్యాలయాల అధ్యాపక పోస్టుల నియామకాల్లో ఎస్‌సి ఎస్టీ ఓబీసిలకు కేటాయించిన రిజర్వేషన్‌ను రద్దు చేస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను వెంటనే ఉపసంహరించుకోవాలని వైఎస్సార్సీపీ సభ్యులు వి విజయసాయిరెడ్డి ప్రభుత్వానికవి విజ్ఞప్తి చేశారు ఉన్నత విద్యా సంస్థల్లో అధ్యాపక పోస్టుల నియామకాల్లో ఎస్‌సి ఎస్‌టి ఓబిసిలకు రిజర్వ్ చేసిన ఖాళీలు భర్తీకాని పక్షంలో వాటిని జనరల్ కేటగిరికి మార్చాలని ప్రతిపాదిస్తూ యునివర్సిటీ గ్రాంట్స్ కమిషనర్ (యుజిసి) విడుదల చేసిన ముసాయిదా మార్గదర్శకాలపై మిగతా 8లో

## ఘనంగా వంశీకృష్ణ జన్మదిన వేడుకలు



6లో

## కన్వేయన్స్ డీడ్‌ల జాప్యమే హత్యకు కారణం

**ఎమ్మార్వో రమణయ్య హత్య కేసులో గంగారావు అరెస్ట్ -చెన్నై పోలీసుల సహకారంతో నిందితుడ్ని పట్టుకున్న విశాఖ పోలీసులు -ల్యాండ్ వివాదాలపై ప్రతివారం విచారణ -మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్**




8లో

# మహిళాభ్యున్నతే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయం

**పేదల పక్షపాతి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి -సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మహిళలు**





8లో

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 58 ఫిర్యాదులు



5లో

## పోలవరం నిర్మాణాన్ని కేంద్రమే చేపట్టాలి

**రాజ్యసభలో బిజేపీ ఎంపీ జీవిఎల్ డిమాండ్**





8లో

## బీఆర్‌టీఎస్ బాధితుల సమస్య శ్రీకారం చుట్టిన అవంతి



8లో

## ఏపీ ప్రజలు కాంగ్రెస్‌ను ఎన్నటికీ క్షమించరు

**రాజ్యసభ చర్చలో కాంగ్రెస్‌ను తూర్పారబట్టిన విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

స్వార్థ రాజకీయ ప్రయోజనాల సాధన కోసం పార్లమెంటరీ సంప్రదాయాలను సైతం తుంగలో తొక్కి హేతుబద్ధ త లేకుండా అశాస్త్రీయంగా ఏపీ విభజనకు పాల్పడిన కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర ప్రజలు ఏనాటికీ క్షమించబోరని వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి విమర్శించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సోమవారం రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ ఏపీ కు ప్రత్యేక హోదా పొందలేకపోవడానికి కారణం ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ చేసిన ఘోర తప్పిదమే కారణం అన్నారు. ప్రత్యేక హోదా అంశాన్ని విభజన బిల్లులో మిగతా 8లో

# ప్రొఫెసర్ పోస్టుల్లో రిజర్వేషన్ల రద్దు రాజ్యాంగ విరుద్ధం

7వ పేజీ తరువాయి..

సోమవారం రాజ్యసభ జీరో ఆవర్‌లో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ఇది ఎస్‌సి ఎస్‌టి, ఓబీసీలకు రాజ్యాంగం కల్పించిన రక్షణను కాలరాసే చర్యగా అభివర్ణించారు దేశవ్యాప్తంగా ఉన్నత విద్యాలయాల్లో ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి అధ్యాపకులు సంఖ్య ఇప్పటికీ నామమాత్రంగానే ఉంది గత ఏడాది ఆగస్టులో లోక్‌సభకు సమర్పించిన సమాచారం ప్రకారం దేశంలోని అన్ని సెంట్రల్ యూనివర్సిటీలలో కలిపి ప్రొఫెసర్‌లో 4శాతం అసిస్టెంట్ ప్రొఫెసర్లలో 6శాతం మాత్రమే ఓబిసి అభ్యర్థులు ఉన్నారు. ఎస్సి అభ్యర్థులు 7శాతం ఉండగా ఎస్టి అభ్యర్థులు7శాతం ఉండగా ఎస్టి అభ్యర్థులు కేవలం 1.5శాతం మాత్రమే ఉన్నట్లు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఉన్నత విద్యాలయాల్లో ఎస్‌సి ఎస్‌టి, ఓబిసి అధ్యాపకులు సంఖ్య ఇంత తక్కువగా కేటాయించిన రిజర్వేషన్‌ను రద్దు చేస్తూ యుజిసి మార్గదర్శకాలను జారీ చేయడం అత్యంత దురదృష్టకరం రాజ్యాంగ విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ ఉన్నత విద్యాలయాల అధ్యాపక పోస్టుల నియామకాల్లో ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసిలకు రిజర్వ్ చేసిన ఖాళీలను ఎట్టి పరిస్థితులలోను తు.చ తప్పకుండా అమలు చేయవలసిందేని 2006లో యూనివర్సిటీ గ్రాంట్స కమిషన్ జారీ చేసిన మార్గదర్శఆలను విజయసాయిరెడ్డి గుర్తు చేసారు. అలాగే టీచర్ క్యాడర్ నియామకాలను సంబందించొఇ ఎస్‌సి ఎస్‌టీ ఓబిసిలకు రిజర్వ్ చేసిన పోస్టులను డిరిజర్వ్ చేయడాన్ని సెంట్రల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ చట్టం 2019నిరోధిస్తుంది. వీటిని అతిక్రమిస్తూ యుజిసి తాజాగా మార్గదర్శకలు జారీ చేయడం శోచనీయమని విజయసాయిరెడ్డి అన్నారు. ప్రస్తుతం ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసిలకు కేటాయించిన ఫ్యాకల్టీ ఖాళీలను జనరల్ కేటగిరి అభ్యర్థులతో భర్తీ కాని పక్షంలో ఆ ఖాళీలు భర్తీ కోసం అర్హులైన అభ్యర్థులు దొరికేవరకు ప్రకటనలు జారీ చేయడం అవసరమైతే స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహించడం ఆయా విద్యా సంస్థల బాధ్యత దశాబ్ధాలుగా విద్యావకాశాల విషయంలో తీవ్రంగా నష్టపోయిన ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి వర్గాలకు ప్రకటనలు జారీ చేయడం అవసరమైతే స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైలు నిర్వహించడం ఆయా విద్యాసంస్థల బాధ్యత దశాబ్దాలుగా విద్యావకాశాల విషయంలో తీవ్రంగా నష్టపోయిన ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి వర్గాలకు జరిగిన అన్యాయాన్ని సరి చేయడం దీని లక్ష్యం అని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అందువలన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషనర్ (యుజిసి) జారీ చేసిన తాజా ముసాయిదా మార్గదర్శకాలు అమలు చేయడం ద్వారా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడకుండా నిరోధించవలసిందిగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్లు రద్దు చేస్తూ యుజిసి జారీ చేసిన మ్గాదర్శకాలను రద్దు చేసి ఆయా వర్గాలకు రిజర్వ్ చేసిన అధ్యాపక పోస్టులలో నిమాయకాలను త్వరితగతిన భర్తీని చేపట్టాలి తద్వారా వెనుకబడిన వర్గాలు విద్యాపరంగా సాధికారత సాధించడానికి కృషి చేసినట్లువుతుందని విజయసాయిరెడ్డి ప్రభుత్వానికి సూచించారు.

# టీడీపీలోకి మత్స్యకారనాయుడు జి.వి.రామచంద్రరావు

**విశాఖసిటీ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

టీడీపీలోకి సోమవారం విశాఖ దక్షిణ నియోజకవర్గంకు చెందిన మత్స్యకార నాయకుడు జి.వి.రామచంద్రరావు చంద్రబాబు సమక్షంలో ఆ పార్టీలో చేరారు. మాడుగుల నియోజకవర్గం కె.కోటపాడులో జరిగిన రా కదిలిరా కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుతో కలిసి చంద్రబాబునాయుడిని మర్యాదపూర్వకంగా కలిసారు. జీవి.రామచంద్రరావు గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేశారు. ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యుడుగా .పీసీసీ సంయుక్త కార్యదర్శిగా, జేడ్‌ఆర్‌యుసీసీ రైల్వే బోర్డు సభ్యుడుగా కీలక బాధ్యతలు చేపట్టారు. ఇటీవలకాలంలో ఆయన టీడీపీ మద్దతుగా నిలిచి పలు కార్యక్రమాల్లో సైతం పాల్గోన్నారు.

# ఏపీ ప్రజలు కాంగ్రెస్‌ను ఎన్నటికీ క్షమించరు

7వ పేజీ తరువాయి..

పొందుపరచి పార్లమెంట్ ఆమోదం పొందినట్లయితే ఆంధ్రప్రదేశ్‌కు హోదా చట్టబద్దంగా లభించి ఉండేదన్నారు. ప్రత్యేక హోదా అంశాన్ని ప్రణాళిక సంఘానికి పంపించడం వల్లనే హోదా అంశం చట్టబద్దతను కోల్పోయిందని విజయసాయిరెడ్డి కాంగ్రెస్ పై దుమ్మెత్తి పోశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున పార్టీ అధినేత వైఎస్ జగన్ మెహన్‌రెడ్డి తరపున రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటిస్తూ విజయసాయిరెడ్డి తన ప్రసంగాన్ని ప్రారంభంచారు. 2004నుంచి 2014వరకు సాగిన కాంగ్రెస్ దుష్పరిపాలనతో పోల్చుకుంటే భారత్ సాధించిన గణనీయమైన గ్రతి రాష్ట్రపతి ప్రసంగంలో చెప్పుకోదగ్గ విశేషంగా ఆయన అభివర్ణించారు. చరిత్రకు సైతం గంతలు కట్టి దశాబ్దాలు తమ పాలన ఎంత గొప్పదో చెప్పుకోవడానికి కాంగ్రెస్ పార్టీ తాపత్రయపడుతుంటుంది ఇలాంటి చిల్లర రాజకీయాలతో కాంగ్రెస్ దేశ ప్రజలను వంచించలేదు కాంగ్రెస్ దుష్పరిపాలనకు అతి పెద్ద భాధిత రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ హేతుబద్దత లేకుండా అశాస్త్రీయంగా ఏపీ రాష్ట్రాన్ని విభజించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్థిక సామాజిక వ్యవస్థను కోలుకోలేని విధంగా దెబ్బ తీసిందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఆనాడేపూలపై ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లులను ఏవిధంగా పార్లమెంట్ ముందుకు తీసుకువచ్చి అంత అప్రజాస్వామికంగా దానికి ఆమోదం పొందిందో విజయసాయిరెడ్డి ఈసందర్భంగా రాజ్యసభలో వివరించారు. 2014ఫిబ్రవరి 18న కాంగ్రెస్ పార్టీ లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సభ్యులే ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రధానంగా అంశాలపై ఏపీకు న్యాయం జరిగేలా బిల్లులో సవరణలు చేపట్టాలని ఏపీకి చెందిన కాంగ్రెస్ ఎంపీలు పట్టుబట్టారు కానీ ఈ సమస్యలపై వారి భయాలు ఆందోళనలు తొలగించేలా బిల్లులో ఆమోదం పొందడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగింది. లోక్‌సభ ద్వారాలు మూసేసారు గ్యాలరీలను ఖాళీ చేయించారు. సభ కార్యక్రమాలు ప్రత్యక్ష ప్రసారం చేయకుండా లైవ్ టెలికాస్ట్‌ను సైతం నిలిపేసి విభజన బిల్లును లోక్‌సభలో పాస్ చేశారని పేర్కొన్నారు. ఏపీ రాష్ట్రాన్ని విభజించడానికి కాంగ్రెస్ పార్టీ ఎంపీలు పెట్టిన అనేక షరతులను సైతం లెక్క చేయకుండా పార్లమెంటరీ సంప్రదాయాలను సైతం తుంగలో తొక్కి కేవలం గంటన్నర వ్యవధి చర్చతోనే లోక్‌సభలో విభజన బిల్లు ఆమోదం పొందేలా కాంగ్రెస్ పార్టీ ని కృష్ణ చేస్తున్నట్లు పాల్పడిందని ఆయన విమర్శించారు. నాటి బిల్లులో ఎందుకు చేర్చలేదు లోక్‌సభ ఆమోదం పొందిన విభజన బిల్లు 2014 ఫిబ్రవరి 20న రాజ్యసభకు చేరింది బిల్లులో పేర్కొన్న అంశాల ఆధారంగా విభజన జరిగితే ఏపీకి తీవ్ర అన్యాయం జరుగుతుందని భావించిన రాజ్యసభ సభ్యులు విభజన అనంతరం ఆర్థికాభివృద్ధికి దోహదం చేసేలా ఏపీకు ప్రత్యేక హోదా కల్పించాలని సభలో గట్టిగా పట్టుబట్టారు. నాడు బీజేపీ సభ నాయకుడి స్థానంలో ఉన్న మాజీ ఉపరాష్ట్రపతి కూడా ఏపీకు కనీసం పదేళ్లపాటు ప్రత్యేక హోదా ఇవ్వాలని సభలో డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన నాటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఏపీకు ఐదేళ్లపాటు ప్రత్యేక హోదా కల్పిస్తున్నట్లుగా రాజ్యసభలో ప్రకటించారు అయితే ప్రత్యేక హోదాపై ప్రధాన మంత్రి ఇచ్చిన హామీని చట్టబద్దం చేసేందుకు వీలు కలిగిస్తూ విభజన బిల్లుకు తగిన సవరణలు చేసి మళ్లీ లోక్‌సభ ఆమోదం కోసం పంపించాలి కానీ కాంగ్రెస్ పార్టీ ఆ పని చేయలేదు. ఎందుకంటే ప్రత్యేక హోదా హామీ కేవలం కంటి తుడుపు చర్యగా మాత్రమే కాంగ్రెస్ పరిగణించిందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగానే ప్రత్యేక హోదా అంశాన్ని బిల్లులో చేర్చలేదు బిల్లులో చేర్చి ఉంటే చట్టపరంగా దానికి అమలు చేయాల్సిన బాధ్యత ఆ పార్టీపైన అప్పటి ప్రభుత్వం పైన ఉండేది ఏపీ ప్రజల ఆకాంక్షల పట్ల కాంగ్రెస్ పార్టీ కి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ప్రత్యేక హోదా ఇచ్చే ఎందుకు చట్టపరంగా చర్యలు తీసుకుని ఉండేది విభజన చట్టానికి 2014మార్చి 1 న రాష్ట్రపతి ఆమోదం లభించింది. చట్టం అమలులోకొచ్చేదానికి మూడునెలల సుదీర్ఘ విరామం లభించింది, అప్పటికి కూడా ప్రత్యేక హోదా పై మంత్రివర్గంలో తీర్మానం చేయకుండా కాంగ్రెస్ పార్టీ సావిధానంగా ధోరణిని అనుసరించింది. ఎందుకంటే ప్రత్యేక హోదా అనేది కాంగ్రెస్ పార్టీకి కేవలం ఒక ఎన్నికల అంశంగా మాత్రమే కనిపించింది. తప్పు చిత్త శుద్ధి చూపలేదని, హోదా కోసం ప్రధానమంత్రికి పదేపదే విజ్ఞప్తి వైఎస్సార్ కాంగ్రెస్ పార్ట అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి ఎనిమిదిసార్లు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కలిసి ప్రత్యేక హోదా అంశాన్ని ప్రస్తావిస్తూనే వచ్చారు. ఇక అటు లోకసభ ఇటు రాజ్యసభ లో వైఎసీపీ సభ్యులు లెక్కలేనన్ని సార్లు ప్రత్యే హోదా కోసం ప్రభుత్వాన్ని కోరుతూనే ఉన్నారని వివరించారు. రాజకీయ దురుద్దేశంతోనే హడావిడిగా విభజన జరిగే నాటికి కాంగ్రెస్ పార్టీ పదేళ్లుగా అధికారంలోకి ఉంది తాము అధికారంలోకి వస్తే ప్రత్యే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని 2004సార్వత్రిక ఎన్నికల మేనిఫెస్టోలోనే ప్రకటించింది.

విభజనపై చిత్తశుద్ధి ఉంటే రెండవ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్‌ను ఏర్పాటుచేసి ప్రజాభిప్రాయం రాష్ట్రాన్ని విభజించి ఉండేదని అన్నారు కాని పదేళ్లపాటు నిద్రపోయిన కాంగ్రెస్ పార్టీ విభజన ద్వారా తెలంగాణలో రాజకీయ లబ్ధి పొందాలన్న దుష్టపన్నాగంతో 2014 సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటానికి కేవలం పది రోజుల ముందు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం అడ్డదారిని ఎంచుకుందని ఆయన విమర్శించారు. అంటే విభజనద్వారా రెండు రాష్ట్రాల సంక్షేమాన్ని కాంగ్రెస్ కోరుకోలేదు. కానీ ఆంధ్రప్రదేశ్ విభజన విషయంలో బిల్లుపై రాష్ట్ర స్థాయిలో ఏకాభిప్రాయం సాధించడంలో విఫలమైది విభజనపై నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి ని సైతం ఒప్పించలేదని ఆ పార్టీ విఫలమైపై విభజనను అడ్డదారిని ఎంచుకుందని అన్నారు. కాంగ్రెస్ ఆంధ్ర ప్రజలు భూస్థాపితం చేశారు.న ఇంత మోసం చేసి ద్రోహం చేసిన కాంగ్రెస్ పార్టీ ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నటికీ ఇక విశ్వసించరు ఈ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయింది ఒది. అందుకే 2019సార్వత్రిక ఎన్నికలలో ఆ పార్టీకి ఏపీలోకనీసం నోటా కు వచ్చినన్ని ఓట్లు కూడా రాలేదని విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు 2004 2009లో ఉమ్మడి ఏపీ ఎన్నుకున్న ఎంపీల కారణంగానే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేపట్టగలిగింది. 2014నుంచి కాంగ్రెస్ పతనం మొదలైంది. 2014లో 44 2019లో 52ఎంపీలను గెలుచుకున్న ఆ పార్టీ వచ్చే ఎన్నికలలో కనీసం 40సీట్లు గెలవడం కూడా కష్టమేనని ఆ పార్టీ భాగస్వామి వ్యాఖ్యానించడం కాంగ్రెస్ దుస్థితిని సూచిస్తోందని విజయసాయిరెడ్డి అన్నారు 2029నాటికి భారత్ కాంగ్రెస్ నుంచి పూర్తిగావిముక్తి లభిస్తుందని ఆయన జోస్యం చెప్పారు.

# మహిళాభ్యున్నతే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

4వ విడత 28, వేల 103 మందికి ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, ఎంపి తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళాభు ‌్యన్నతే ఆయన లక్ష్యం అని తెలిపారు. ఈమేరకు సోమవారం ఏఎస్‌రాజా కాలేజి గ్రౌండ్స్ ఎంవిపి కాలనీలో జగనన్న ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు అందిస్తున్న వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. తొలుతగా దివంగత నేత డాక్టర వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ఆసరా పథకం కింద 28వేల 103మందికి కోట్ల 15,38,33,118/- లబ్దిదారులకు రూ మొత్తాన్ని వారి ఖాతాల్లో వేశారన్నారు. మహిళాభివృద్ధికి సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్నొ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని వెల్లడించారు. మహిళా సంక్షేమమే ధ్యేయంగా దేశంలో పని చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి విద్య ఆరోగ్యం పేద ప్రజలకు అందాలనే లక్ష్యంతో జగన్ పనిచేస్తున్నాన్నారు. వచ్చే ఎన్నికలల్లో రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్‌రెడ్డిని తూర్పులో ఎంవివి సత్యనారాయణ ని గెలిపించుకోవాలని మహిళలకు సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమానికి వచ్చిన మహిళలు ప్రజల సౌకర్యార్ధం ఎంవివి తన సొంత నిధులతో మధ్యాహ్నం భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ యుసిడి పీ డి పాపునాయుడు, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, డి లక్ష్మి, వైసీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, గోపాలపురం పరిశీలకులు గన్నమనేని వెంకటేశ్వరరావు, తూర్పు ఎన్నికల నియోజకవర్గం పరిశీలకులు మొల్లి అప్పారావు, వైసీపీ నగర యువజన విభాగం అద్యక్షులు ఆళ్ల శివగణేష్, చొక్కర శేఖరరావు, బోండా శ్రీనివాస్, భాసా, తూర్పు పలువార్డుల కార్పొరేటర్లు, వార్డు వైసీపీ ఇన్‌చార్జిలు అధ్యక్షులు, వివిధ సంఘాల క్లస్టర్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, యువత, సోషల్ మీడియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్మాణాన్ని కేంద్రమే చేపట్టాలి

**విశాఖసిటీ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

పోలవరం నిర్మాణాన్ని కేంద్రమే చేపట్టాలని రాజ్యసభలో బీజేపీ ఎంపీ జీవీఎల్ డిమాండ్ చేశారు. సోమవారం రాజ్యసభలో బిజేపీ పార్లమెంటు సభ్యులు జీవిఎల్ నరసింహారావు ఆంధ్రప్రదేశ్‌లో గత రాష్ట్రా ప్రభుత్వాలు అనేక దశాబ్దాలుగా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి తగిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహించడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు కు ప్రధానమంత్రి పోలవరం సాగునీటి ప్రాజెక్టు అని పేరు పెట్టాలని కేంద్రాన్ని ఆయన కోరారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యవైఖరిని పార్లమెంటులో తీవ్రంగా ఆయన దుయ్యబట్టారు. పోలవరం నీటిపారుదల ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టు గుర్తించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం పోలవరానికి విడుదల చేసిన నిధులను పార్లమెంట్ ద్వారా తెలుగు ప్రజలకు తెలియజేసి ప్రయత్నం చేశారు. కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ జీవీఎల్ ప్రశ్నకు సమాధానం ఇస్తూ పోలవరం నీటిపారుదల ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు రూ15.146 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రాజెక్టు నిర్మాణాన్ని కేంద్రమే చేపట్టాలని ఎంపీ జీవీఎల్ నరసింహారావు కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కోరారు. పోలవరం ప్రాజెక్టుకు ఖర్చు చేసే ప్రతి రూపాయి కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నందున ఆ ప్రాక్టుకు ప్రధానమంత్రి మోడీ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు అని పేరు పెట్టాలని ఎంపీ కేంద్ర మంత్రిని కోరారు.

# ఖడ్గంతో చంద్రబాబు..

**విశాఖసిటీ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

అతినీతిని అంతం చేసి సైకో జగన్‌ను ఇంటికి పంపాలని టీడీపీ అధినేత చంద్రబాబు ఖడ్గం పట్టుకొని పిలుపునిచ్చారు. రా... కదలిరా సభలో ఆయన టీడీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు వంగలపూడి అనిత, చింతకాయల విజయ్‌తోపాటు పాల్గోన్నారు.

# బి,ఆర్.టి.యస్ బాధితుల సమస్య శ్రీకారం చుట్టిన అవంతి

**విశాఖసిటీ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సమందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ని మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలీ నియోజకవర్గం పరిధిలో గల సింహాచలం (తొలిపావంచ నుంచి అడవివరం) వరకూ బీఆర్‌టీఎస్ రోడ్డు విస్తరణ జరుగుతున్న నేపథ్యంలో నివాశితులు 75 శాతం తమ ఇళ్ళు నిత్య జీవనభృతి దుఖాణాలు కోల్పోవడం జరిగిందని ఆయన తెలిపారు. శాశ్వతంగా గృహాలు కోల్పోయిన నివాశితులుకు ప్రభుత్వం తరుపున నివాశిత స్థలం గాని ఇళ్ళు నిర్మాణం చేపట్టాలని అదే విధంగా బిఆర్‌టిఎస్ రొడ్డు విస్తరణ జరుగుతున్న నేపథ్యంలో టి.డిఆర్ క్రింద (స్కేర్‌యాడ్) సబ్ రిజిస్ట్రాల్ కార్యాలయంలో టిడీఆర్ కొంత మందికి 15 వేలు, కొంత మంది 35 వేలు విలువ ఉండటం జరిగింది. ఆ పద్దతిలో కాకుండా మార్కెట్ విలువ అందరికీ ఒకేలా 35 వేలు రూపాయలు ఉండే విధంగా నష్టపరిహారం అందేలా చేయాలని ఉమ్మడి విశాఖ జిల్లా కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, మాజీ మంత్రి భీమిలీ నియోజకవర్గం శాసనసభ్యులు ఆయన ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమ ంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపాదనలు చేయడం జరిగింది. ఈ ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి త్వరితగతిన పరిష్కారం చేస్తానని సంపూర్ణ హామీ ఇచ్చారు.

# ప్రతీ ఒక్కరికీ అండగా ఉంటా...

7వ పేజీ తరువాయి..

నోక్కుడు మాటున ఎంత సోమ్ము నొక్కిన వ్యక్తి ఈ జగన్ మోహన్ రెడ్డి అని ఆయన చెప్పారు. ఈ బటన్ నొక్కుడు వలన 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగాయని దీంతో ప్రతీ కుటుంబం నష్టాపోయిందని 64 వేల కోట్లు రూపాయల బారంవేసారని టీడీపీ హాయాంలో ఒక్కరోజుకూడా విద్యుత్ ఛార్జీలు కూడా పెరగకుండా ప్రతీ రోజు విదు ‌్యత్ ఇచ్చామని గుర్తుచేసారు. బటన్ నొక్కడం వలన ఆర్‌టీసీ ఛార్జీలు పెరిగాయని, నీ చేతకాని పరిపాలన వలన చెత్తపన్ను వచ్చిందని ఆస్తీ పన్ను, పెట్రోల్ ,డీజిల్ ధరలు పెరిగాయని , నిత్యవసర వస్తూవలు ధరలు పెరిగాయాని చెప్పారు. ఈ నాలుగున్నర ఏళ్ళలో ఒక్కొక్క కుటుంబంపై 8 లక్షల రూపాయల భారం పడిందని ఇన్ని బటన్‌లు నొక్కిన జగన్ జాబ్ క్యాలండర్ కు ఎందుకు బటన్‌నొక్క లేదని నీవు చెప్పి ఎందుకు చెయ్యాలేదని ఆయన ప్రశ్నించారు. ప్రతీ ఏడాది జాబ్ క్యాలండర్ వస్తూం దని చెప్పి 5 ఏళ్ళ ఏమిచేశారని ఆయన ఎద్దేవా చేసారు. ప్రతీ ఒక్కరికీ అండగా ఉంటా మీ భవిష్యత్తు బంగారు భవిష్యత్తు చేసే బాధ్యత నాది హామీ ఇచ్చారు. మధ్యనిషేదం కు ఎందుకు బటన్ నొక్కలేదని చెప్పి మాటతప్పాలేదా అని మద్యం నిషేదించి ఓటు అడుగుతామని చెప్పి ఇప్పుడు ఎలా ఓటు అడుగు తావని ప్రశ్నించారు. సీపీఎల్ రద్దు కు ఎందుకు బటన్ నొక్కలేదని అన్నారు. రోడ్లు అంతా గుంటలు అయ్యిపోయాయని వాటని కనీసం పూర్చలేదని రైతులు ఆత్మహత్యలకోసం ఏ బటన్ నొక్కావని డీఎస్‌సీ కోసం బటన్ నొక్కావా అని ప్రశ్నించారు. కానీ మైనింగ్ బటన్‌నొక్కి భూగర్భ జలాలు, ఇసుక బటన్‌నొక్కి సాయంత్రానికి వందల కోట్లు తాడేపల్లి ప్యాలకి పంపడానికి అని ఆయన ఎద్దేవా చేసారు. మద్యం బటన్‌నొక్కి సొంత బ్యాండ్‌లుపెట్టి రాష్ట్ర ప్రజల ఆరోగ్యం అంతా పాడైపోయిందని నీ బటన్ డ్రామాలు అందరికీ తెలిపోయాయి. జగన్ ధనదాహంతో ఉత్తరాంధ్ర మొత్తం ఊడిచేసారని కొండలనీ అనకొండలాగా మింగేసాడని ఉత్తరాంధ్రలో నీతీ నిజయాతి ఉన్నా ప్రజలు ఉత్తరా ంధ్రలో ఉన్నారని ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్‌లో ఈస్ట్‌ఇండియా ఉత్తరాంధ్రలో ఉండేదని ఎక్కడా కూడా అవినీతి లేకుండా పరిపాలన చేసామని తెలిపారు. అటువంటీ ఈ ఏరియాలో కబ్జాలు దొపిడీలు చేస్తూన్నారు రుషికొండను మింగేసాడని కేంద్రం ఇచ్చిన సోమ్మును ఇస్తూన్నారని ఈ ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి చేసాడా అని ,రోడ్లు వేసారాఅని, మీ పిల్లలకి ఉద్యోగాలు వచ్చాయ అని ఆయన ప్రశ్నించారు. కానీ ఆయన ప్యాలస్‌కి, సాక్షిపేపర్‌కి వెయ్యి కోట్లు సలహాదారుల కోసం వేల కోట్లు ఖర్చు పెట్టారని ఒక్క సజ్జల 140 కోట్లు ఇచ్చారని అన్నారు. జగన్‌ని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని నలుగురు రెడ్డిలు ప్రాంతాల వారీగా రాష్ట్రాన్ని అప్పాచెప్పాడని ఇదా సమాజిక న్యాయం అని ఆయన ప్రశ్నించారు. టీడీపీ హాయాంలో ఏ ప్రాంత నేతలకు ఆప్రాంతంలో నేతలకు పెత్తనం ఉండేదని ఆయన చెప్పారు. మీగురించి నాశక్తిని పెంచుకుంటా రాష్ట్రాన్నీ కాపాడుకుందా అని ఆయన పిలుపునిచ్చారు. చంద్రబాబు సమక్షంలో వైసీపీ నుంచి వేచలపు ఎంపీటీసీ శ్రీలక్ష్మి, కలిగొట్ల సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ వెంకటేశ్వర రావు, బొడ్డు జగధీశ్వరరావు, కొత్తపేట మాజీ ఎంపీటీసీ జగదీశ్వరరావు, సిరికి గోవిందరావు, పెను గొండ సింహాచలం నాయుడు, గొర్లె కేశవరావు, గొర్ల సన్యాసినాయుడు, తదితరులు పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ చిరంజీవిరావు తదితరులు పాల్గోన్నారు,

# ఇంగ్లాండ్‌పై 106 పరుగుల తేడాతో..

**విశాఖసిటీ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

విశాఖపట్నం వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ తో రెండో టెస్టు మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. తొలి టెస్టు మ్యాచ్‌లో విజయానికి దూరమైన భారత్ రెండో టెస్టు మ్యాచ్ ఏవిధంగా నైనా దక్కించుకోవాలని కాసంత దూకుడుగానే ఆడటంతో పాటుగా ఇంగ్లాండ్ బౌలర్లలను అంచనావేస్తూ ఆట సాగించారు. భారత్ 106 పరుగులతేడాతో చిత్తు చేసింది. టీమ్ ఇండియా నిర్దేశించిన 399 పరుగుల లక్ష్య చేదనలో నాలుగో రోజు రెండో సెషన్‌లోపే ఇంగ్లాండ్ 292 పరుగులకు ఆలౌటైంది. జాక్ క్రాలే 73 పరుగులు, జస్‌ప్రీత్ బుమ్రా, రవిచంద్రన్ అశ్విన్ అద్భుత బౌలింగ్‌తో ప్రతర్థిని కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించారు. రెండో ఇన్నింగ్స్‌ల్లోనూ కలిపి 9 వికెట్లు తీసిన బుమ్రా కే ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది. మూడో టెస్టు మ్యాచ్ ఫిబ్రవరి 15 నుంచి రాజ్‌కోట్ వేదికగా ప్రారంభం కానుంది. తొలి సెషన్‌లోనే ఓవర్‌నైట్ 67 స్కోరుతో లక్ష్య చేదనను కొనసాగించిన ఇంగ్లాండ్‌కు తొలి సెషన్‌లోనే భారీ ఎదురుదెబ్బ తగిలింది. సోమవారం ఆరంభంలో భారత బౌలర్లను కాస్త ఇబ్బంది పెట్టిన ఇంగ్లాండ్ బ్యాటర్లు, కీలక సమయంలో వికెట్లను సమర్పించారు. మరీ ముఖ్యంగా అశ్విన్ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో విజృంభించారు. రెహ్యాన్ 23 ను ఎల్బీ చేసిన అక్షర్ పటేల్ వికెట్లు పతనానికి తెరదీశారు. కీలకమైన ఒలీపోప్ 23, జోరూట్ 16 అశ్విన్ ఔట్ చేశారు. పోప్ ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో భారత కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుతంగా ఒడిసిపట్టారు. లంచ్ బ్రేక్‌కు కాస్త మందు బెయిర్ స్టో26 బుమ్రా, జాక్ క్రాలేను కుల్‌దీప్ యాదవ్ ఔట్ చేయడంతో ఇంగ్లాండ్ టాప్ అర్డర్ కథ ముగిసింది. డీఆర్‌ఎస్ కు వెళ్లినా బ్యాటర్లుకు అనుకూలంగా ఫలితంరాలేదు. భారత్... తొలి ఇన్నింగ్స్ 396 (10) రెండో ఇన్నింగ్స్ లో 255 (10) ఇంగ్లాండ్...తొలి ఇన్నింగ్స్ 253 (10) రెండో ఇన్నింగ్స్ 292 (10)

# ప్రత్యేక నగరం.. వైజాగ్ పటం

**విశాఖపట్నం, ప్రభాతవార్త**

పూర్వం విజాగపట్నం అని పిలుస్తారు. దీనిని వైజాగ్, విశాఖ లేదా వాల్టెయిర్ అని కూడా పిలుస్తారు. అతిపెద్ద భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మెట్రోపాలిటన్ నగరం. ఇది తూర్పు కనుమలు, బంగాళాఖాతం తీరం మధ్య ఉంది. ఇది చెన్నై తర్వాత భారతదేశంలోని తూర్పు తీరంలో రెండవ అతిపెద్ద నగరం. దక్షిణ భారతదేశంలో నాల్గవ అతిపెద్ద నగరం. స్మార్ట్ సిటీస్ మిషన్ కింద ఎంపిక చేయబడిన ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు స్మార్ట్ సిటీలలో ఇది ఒకటి, విశాఖపట్నం జిల్లాకు ప్రధాన కేంద్రం. ఇది 2016 నాటికి భారతదేశ స్థూల దేశీయోత్పత్తికి తొమ్మిదవ-అతిపెద్ద సహకారి. విశాఖపట్నం చరిత్ర క్రీస్తుపూర్వం 6వ శతాబ్దం నాటిది. ఇది ఆంధ్ర శాతవాహనులు, వేంగి, పల్లవ, తూర్పు గంగా రాజవంశాలచే పాలించబడింది. విశాఖపట్నం ఒక పురాతన ఓడరేవు నగరం, ఇది మధ్యప్రాచ్యం, రోమ్‌తో వాణిజ్య సంబంధాలను కలిగి ఉంది. ఓడలు ఓపెన్ రోడ్ల వద్ద లంగరు వేయబడ్డాయి. విశాఖపట్నం తీరం నుండి చిన్న మసులా పడవల ద్వారా రవాణా చేయబడిన సరుకుతో లోడ్ చేయబడ్డాయి. తూర్పుగోదావరి జిల్లా భీమేశ్వర దేవాలయం శాసనాలలో వైజాగపట్నం వ్యాపారి గురించిన ప్రస్తావన అందుబాటులో ఉంది. 12వ శతాబ్దంలో, వైజాగపట్నం ఒక గిల్డ్ ద్వారా నిర్వహించబడే పటిష్టమైన వాణిజ్య పట్టణం. యూరోపియన్ శక్తులు చివరికి నగరంలో వాణిజ్య కార్యకలాపాలను స్థాపించాయి. 18వ శతాబ్దం చివరి నాటికి ఇది ఫ్రెంచ్ వలస పాలనలోకి వచ్చింది. 1804లో ఈస్ట్ ఇండియా కంపెనీకి చేరింది. ఇది 1947లో భారత స్వాతంత్ర్యం వచ్చే వరకు బ్రిటిష్ వలస పాలనలో ఉంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఆంధ్రా వైద్య కళాశాల, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ, దామోదరం సంజీవయ్య సహా రాష్ట్రంలోని కొన్ని ప్రసిద్ధ కేంద్ర, రాష్ట్ర విద్యాసంస్థలకు ఈ నగరం నిలయంగా ఉంది. నేషనల్ లా యూనివర్సిటీ, ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ. విశాఖపట్నం భారత నౌకాదళ తూర్పు నౌకాదళ కమాండ్‌కు ప్రధాన కార్యాలయంగా పనిచేస్తుంది. నగరం సౌత్ కోస్ట్ రైల్వే జోన్ జోనల్ ప్రధాన కార్యాలయంగా కూడా పనిచేస్తుంది. ఈ నగరం భారతదేశంలోని తూర్పు తీరంలో ఉన్న పురాతన నౌకాశ్రయం, ఏకైక సహజ నౌకాశ్రయానికి నిలయం. విశాఖపట్నం పోర్ట్ భారతదేశంలో ఐదవ రద్దీగా ఉండే కార్గో పోర్ట్. ఈ నగరం ఒక ప్రధాన పర్యాటక కేంద్రం, దాని బీచ్‌లు, పురాతన బౌద్ధ ప్రదేశాలు, చుట్టుపక్కల ఉన్న తూర్పు కనుమల సహజ వాతావరణానికి ప్రసిద్ధి చెందింది. దీనికి సిటీ ఆఫ్ డెస్టినీ, జువెల్ ఆఫ్ ది ఈస్ట్ కోస్ట్ అని మారుపేరు ఉంది. 2020 స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్స్ ప్రకారం, 1 మిలియన్ కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాల్లో ఇది భారతదేశంలో తొమ్మిదవ పరిశుభ్రమైన నగరం. 2020లో ఇది వరల్డ్ స్మార్ట్ సిటీ అవార్డుల లివింగ్ అండ్ ఇన్‌క్లూజన్ విభాగంలో ఫైనలిస్ట్‌గా నిలిచింది. 31 జనవరి 2023న, ఈ నగరం ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా మారుతుందని ప్రకటించారు. నగర రాష్ట్రాల పేరు వెనుక స్థానిక నమ్మకం, 4వ శతాబ్దానికి చెందిన ఒక రాజు ఉన్నాడు, అతను తన తీర్థయాత్రలో లాసన్స్ బే వద్ద ఆగి, వైశాఖానికి అంకితం చేయబడిన ఆలయాన్ని నిర్మించాడు. అది సముద్రంలో మునిగిపోయింది. కానీ ఆలయానికి పేరు వచ్చింది. పరిష్కారానికి. అటువంటి ఇతర పేర్లు, కులోతుంగపట్నం, చోళ రాజు కులోత్తుంగ పేరు పెట్టారు. ఇషాకపట్నం, ఒక ముస్లిం సెయింట్, సయ్యద్ అలీ మదానీ (ఇషాక్ మదానీ) ఆధారంగా భారతదేశంలో ఈస్టిండియా కంపెనీ పాలనలో, ఈ నగరం వైజాగపట్నం అనే పేరుతో పిలువబడింది. శివారు వాల్టెయిర్ అనేది బ్రిటీష్ వలస ప్రభుత్వం ఉపయోగించిన పేరు నుండి తీసుకోబడిన మరొక పేరు. విజగపట్నం పశ్చిమ యూరోపియన్ వర్ణమాలలో విశాఖపట్నం అని కూడా వ్రాయవచ్చు. ఈ పేరు ప్రముఖంగా వైజాగ్‌గా కుదించబడింది. పద్దెనిమిదవ శతాబ్దం చివరిలో జిల్లాలో బ్రిటిష్ వలస పాలన ప్రారంభ రోజుల నుండి ఈ రూపం వాడుకలో ఉంది. దీనిని ఇప్పటికీ స్థానికులు కూడా వైజాగ్ అని పిలుస్తారు. అయితే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి, ప్రజలు దీనిని విశాఖపట్నం అనే భారతీయ పేరుతో పిలవడం ప్రారంభించారు. విశాఖపట్నం చరిత్ర 6వ శతాబ్దం వరకు విస్తరించి ఉంది మరియు 4వ శతాబ్దపు నాటి పాణిని, కాత్యాయన రచనలు వంటి పురాతన గ్రంథాలలో నగరం ప్రస్తావనను పొందింది. చారిత్రాత్మకంగా కళింగ ప్రాంతంలో భాగంగా పరిగణించబడుతుంది. ఇది మధ్యయుగ కాలంలో వేంగి రాజ్యం, పల్లవ, తూర్పు గంగా రాజవంశాలచే పాలించబడింది. ప్రస్తుత నగరాన్ని 11వ, 12వ శతాబ్దాలలో చోళ రాజవంశ రాజు కులోత్తుంగ నిర్మించినట్లు పురావస్తు రికార్డులు సూచిస్తు న్నాయి. 15వ శతాబ్దంలో విజయనగర సామ్రాజ్యం స్వాధీనం చేసుకునే వరకు నగరంపై నియంత్రణ తమిళనాడులోని చోళ రాజవంశం, ఒడిషా, గజపతి రాజ్యం మధ్య హెచ్చుతగ్గులకు లోనైంది. యూరోపియన్ శక్తులు చివరికి నగరంలో వ్యాపార ప్రయోజనాలను ఏర్పరచాయి. 18వ శతాబ్దం చివరిలో విశాఖపట్నం ఫ్రెంచ్ పాలనలోకి వచ్చింది. ఈ నగరాన్ని ఆంధ్ర రాజులు వేంగి, పల్లవులు పాలించారు. ఈ నగరానికి శ్రీ విశాఖ వర్మ పేరు పెట్టారు. రాధ, విశాఖ ఒకే రోజున జన్మించారని, సమానంగా అందంగా ఉన్నారని పురాణాలు చెబుతున్నాయి. శ్రీ విశాఖ సఖి ఎనిమిది ప్రధాన గోపికలలో రెండవ అతి ముఖ్యమైన గోపిక. ఆమె రాధా, కృష్ణుల మధ్య సందేశాలను తీసుకువెళుతుంది. అత్యంత నిపుణుడైన గోపిక దూత. ఒక ఆంధ్ర రాజు తన వంశ దైవమైన విశాఖకు నివాళులర్పించేందుకు ఆలయాన్ని నిర్మించాడని స్థానికులు నమ్ముతారు. దీంతో ఇప్పుడు ఆర్‌కే బీచ్ సమీపంలో సముద్రపు నీటిలో మునిగిపోయింది. మరొక సిద్ధాంతం ఏమిటంటే, దీనికి విశాఖ అనే బుద్ధుని శిష్యురాలు పేరు పెట్టారు. తరువాత దీనిని కుతుబ్ షాహీస్ (1571-1674), జైపూర్ రాజ్యం (1535-1571) మరియు (1674-1711), మొఘల్ సామ్రాజ్యం (1711-1724), నిజాం (1724-1757) మరియు ఫ్రాన్స్ (1757-1765) ముందు పాలించారు. 1765లో బ్రిటిష్ వారిచే బంధించబడింది. యూరోపియన్ శక్తులు చివరికి నగరంలో వ్యాపార కార్యకలాపాలను స్థాపించాయి మరియు విశాఖపట్నం 18వ శతాబ్దం చివరిలో ఫ్రెంచ్ వలస పాలనలోకి వచ్చింది. 1804 వైజాగపట్నం యుద్ధం తర్వాత బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ విశాఖపట్నంను స్వాధీనం చేసుకుంది మరియు ఇది 1947లో ఉత్తర సర్కార్లలో భాగమైన భారత స్వాతంత్ర్యం వరకు బ్రిటిష్ వలస పాలనలో ఉంది. క్రీస్తుపూర్వం ఐదవ శతాబ్దంలో, విశాఖపట్నం ప్రాంతం కళింగ భూభాగంలో భాగంగా ఉందని, ఇది గోదావరి నది వరకు విస్తరించిందని హిందూ గ్రంథాలు పేర్కొంటున్నాయి. ఈ ప్రాంతంలో లభించిన అవశేషాలు ఈ ప్రాంతంలో బౌద్ధ సామ్రాజ్యం ఉనికిని కూడా రుజువు చేస్తున్నాయి. కళింగ ఆ సమయంలో జరిగిన అత్యంత రక్తపాత యుద్ధంలో అశోకుడి చేతిలో భూభాగాన్ని కోల్పోయాడు. ఇది అశోకుడిని బౌద్ధమతాన్ని స్వీకరించడానికి ప్రేరేపించింది. విశాఖపట్నం చుట్టూ పురాతన బౌద్ధ ప్రదేశాలు ఉన్నాయి, వీటిలో చాలా వరకు ఇటీవల త్రవ్వకాలు జరిగాయి. ఈ ప్రాంతంలో బౌద్ధమతం, వారసత్వాన్ని వివరిస్తాయి. పావురాళ్లకొండ (పావురం కొండ) విశాఖపట్నం నుండి 24 కిమీ (15 మైళ్ళు) దూరంలో భీమిలికి పశ్చిమాన ఉన్న కొండ. ఇక్కడ కనుగొనబడిన బౌద్ధ స్థావరం మొదటి శతాబ్దం నుండి రెండవ శతాబ్దం, వరకు ఉన్నట్లు అంచనా వేయబడింది. కొండపై (ఇది తీర రేఖను విస్మరిస్తుంది) వర్షపు నీటిని సేకరించేందుకు 16 రాక్-కట్ సిస్టెర్న్‌లు ఉన్నాయి. గోపాలపట్నం, తాండవ నదిపై, ఇటుక స్థూపాలు, విహారాలు, కుండలు, ఇతర బౌద్ధ కళాఖండాలతో చుట్టుముట్టబడిన గ్రామం. 1907లో బ్రిటీష్ పురావస్తు శాస్త్రవేత్త అలెగ్జాండర్ రియా 2,000 సంవత్సరాల పురాతన బౌద్ధ క్షేత్రమైన శంకరంను వెలికితీశారు. శంకరం" అనే పేరు సంఘారామం (ఆలయం లేదా మఠం) నుండి వచ్చింది. విశాఖపట్నంకు దక్షిణాన 40 కిమీ (25 మైళ్ళు) దూరంలో ఉన్న దీనిని స్థానికంగా బొజ్జన్నకొండ అని పిలుస్తారు. ఇది ఆంధ్ర ప్రదేశ్‌లోని ముఖ్యమైన బౌద్ధ క్షేత్రం. బౌద్ధమతంలోని మూడు ప్రధాన పాఠశాలలు (హీనయాన, మహాయాన, వజ్రయాన) ఇక్కడ అభివృద్ధి చెందాయి. ఈ సముదాయం ఏకశిలా స్థూపాలు, రాక్-కట్ గుహలు, ఇటుక నిర్మాణాలకు ప్రసిద్ధి చెందింది. ప్రాథమిక స్థూపం మొదట్లో రాతితో చెక్కబడి ఇటుకలతో కప్పబడి ఉంది. త్రవ్వకాల్లో మొదటి శతాబ్దం %జజు% నుండి చారిత్రాత్మక కుండలు మరియు శాతవాహన నాణేలు లభించాయి. లింగాలకొండ వద్ద, కొండపై విస్తరించి ఉన్న వరుసలలో రాతితో కత్తిరించిన ఏకశిలా స్థూపాలు కూడా ఉన్నాయి. ఈ విహారం సుమారు 1,000సం.లు చురుకుగా ఉంది. సమీపంలోనే మరొక బౌద్ధ క్షేత్రం, బొజ్జన్నకొండ, గుహల రాతి ముఖంపై చెక్కబడిన బుద్ధుని అనేక చిత్రాలు ఉన్నాయి. లిగలమెట్ట వద్ద వందలాది రాతితో చేసిన ఏకశిలా స్థూపాలు కొండపై విస్తరించి ఉన్నాయి. ఇతర బౌద్ధ ఆకర్షణలలో ఒక అవశేష పేటిక, మూడు చైత్య మందిరాలు, వోటివ్ వేదికలు, స్థూపాలు మరియు వజ్రయాన శిల్పాలు ఉన్నాయి.

బావికొండ విశాఖపట్నం నగరానికి ఈశాన్యంగా 15 కిమీ (9.3 మైళ్ళు) దూరంలో ఉన్న ఒక కొండపై ఉన్న ముఖ్యమైన బౌద్ధ వారసత్వ ప్రదేశం. ఇక్కడ బౌద్ధ నివాసం 16 హెక్టార్ల ఫ్లాట్ టెర్రస్ ప్రాంతంలో గుర్తించబడింది. బౌద్ధమతం యొక్క హీనయన పాఠశాల 3వ శతాబ్దం. 3వ శతాబ్దం మధ్య మఠంలో అభ్యసించబడింది బావికొండ మొత్తం బౌద్ధ సముదాయం అవశేషాలను కలిగి ఉంది, ఇందులో మూడు దశలకు చెందిన 26 నిర్మాణాలు ఉన్నాయి. ఇక్కడ దొరికిన ఒక పాత్రలో భద్రపరచబడిన ఎముక ముక్క బుద్ధుని మృత దేహానికి చెందినదని నమ్ముతారు. బావికొండ అనే పదానికి తెలుగులో అర్థం బావుల కొండ. బావికొండ పేరుకు తగినట్లుగానే వర్షపు నీటి సేకరణకు బావులున్న కొండ. ఇది విశాఖపట్నం నుండి 15 కిమీ (9.3 మైళ్ళు) దూరంలో ఉంది మరియు ఇది ఒక ముఖ్యమైన బౌద్ధ క్షేత్రం.

1982 నుండి 1987 వరకు జరిపిన త్రవ్వకాల్లో శేషాచల పేటికలతో కూడిన మహాచైత్యంతో సహా బౌద్ధ స్థాపన వెల్లడైంది. స్పష్టత అవసరం ఒక పెద్ద విహార సముదాయం, అనేక పవిత్ర స్థూపాలు, రాతి స్తంభాల సమాజం, దీర్ఘచతురస్రాకార మందిరాలు మరియు రెఫెక్టరీ. ఈ ప్రదేశం నుండి స్వాధీనం చేసుకున్న కళాఖండాలలో రోమన్ మరియు శాతవాహన నాణేలు మరియు కుండలు మూడవ శతాబ్దం. ఒక పాత్రలో ఎముక ముక్క (పెద్ద మొత్తంలో బూడిదతో) కనుగొనబడింది, ఇది బుద్ధుని అవశేషాలు అని నమ్ముతారు. బావికొండ ప్రాంతం ఆసియాలోని పురాతన బౌద్ధ క్షేత్రాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఇది ఒకప్పుడు దక్షిణ భారతదేశంలో ఉన్న బౌద్ధ నాగరికతను గుర్తు చేస్తుంది మరియు ఇండోనేషియాలోని బోరోబుదూర్‌ను కూడా గుర్తు చేస్తుంది.

విశాఖపట్నం నుండి 16 కిమీ (9.9 మైళ్ళు) దూరంలో తొట్లకొండ, కొండపైన ఉన్న బౌద్ధ సముదాయం. స్థానికంగా తొట్లకొండ అని పిలువబడే మంగమారిపేట కొండపై ఉన్న బౌద్ధ సముదాయం విశాఖపట్నం నుండి విశాఖపట్నం-భీమిలి బీచ్ రోడ్డులో 16 కిమీ (9.9 మైళ్ళు) దూరంలో ఉంది. దాని ఆవిష్కరణ తర్వాత (ఏరియల్ సర్వే సమయంలో), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1978లో 48 హెక్టార్ల స్థలాన్ని రక్షిత స్మారక చిహ్నంగా ప్రకటించింది. 1988 నుండి 1992 వరకు జరిపిన త్రవ్వకాల్లో నిర్మాణ అవశేషాలు, కళాఖండాలు, మతపరమైన, లౌకిక, పౌరమైనవిగా వర్గీకరించబడ్డాయి. ఈ నిర్మాణాలలో స్థూపం, చైత్యగృహాలు, స్తంభాలతో కూడిన సభా మందిరాలు, భాండాగారాలు, రెఫెక్టరీ (భోజనశాల), డ్రైనేజీ, రాతి మార్గాలు ఉన్నాయి. ఈ స్థలం 120 ఎకరాల (49 హెక్టార్లు) విస్తీర్ణంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే రక్షిత ప్రాంతంగా ప్రకటించబడింది. తవ్వకాలు మూడు రకాల నిర్మాణ అవశేషాలను వెల్లడించాయి. మతపరమైన, లౌకిక, పౌర. నిర్మాణాలలో ఒక మహాస్తూపం, పదహారు వ్రత స్థూపాలు, రాతి స్తంభాలతో కూడిన సభ మందిరం, పదకొండు రాతి తొట్టిలు, చక్కగా సుగమం చేసిన రాతి మార్గాలు, ఒక అప్సిడల్ చైత్య -గృహ, మూడు రౌండ్ చైత్య-గృహాలు, రెండు వ్రత వేదికలు, పది విహారాలు, వంటగది సముదాయం ఉన్నాయి. మూడు హాళ్లు మరియు ఒక రెఫెక్టరీ (డైనింగ్ హాల్). నిర్మాణాలే కాకుండా, బౌద్ధ సంపదలో తొమ్మిది శాతవాహనులు మరియు ఐదు రోమన్ వెండి నాణేలు, టెర్రకోట టైల్స్, గార అలంకరణ ముక్కలు, శిల్పకళా పలకలు, రాతిలో సూక్ష్మ స్థూపం నమూనాలు, అష్టమంగళ చిహ్నాలతో చిత్రీకరించబడిన బుద్ధ పాదాలు (అంటే స్వస్తిక, శ్రీవాస్త, శ్రీవాస్త, ఎనిమిది పవిత్ర చిహ్నాలు) ఉన్నాయి.

## అంగన్వాడీ భవనానికి కాంట్రాక్టర్ 'తాళాలు'..!

### నిర్మించి ఏళ్లుగడిచినా బిల్లులు మంజూరుకాకపోవడంపై ఆవేదన

కొయ్యూరు, ఫిబ్రవరి5, ప్రభాతవార్త




అంగన్వాడిభవనం నిర్మించి ఏళ్ల గడుస్తున్నానరే నేటికీబిల్లులు మంజూరు కాకపోవడంతో ఆగ్రహానికి, ఆవేదన గురైన కాంట్రాక్టర్, ఆ అంగన్వాడిభవనానికి తాళాలు వేసిన అరుదైన సంఘటనిది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మర్రి వాడపంచాయితీ, దొడ్డవరంలో ఎన్ఆర్ఇజిఎస్ రూ.5లక్షలు, ఐసిడిఎస్ రూ.2లక్షలు, పద్నాలుగువ ఆర్ధికసంఘనిధులు రూ.50వేలు, అలాగే రూ.2.5లక్షల ఎస్‌డిపినిధులతో మొత్తం రూ.10లక్షల అంచనావ్యయంతో దొడ్డవరం గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ కనిగిరి రాజుబాబు అంగన్వాడిభవనాన్ని నిర్మించి 2019వ సంవత్సరంలోనే అధికారులకు అప్పగించడం జరిగింది. అయితే అప్పటినుండి ఇప్పటి వరకు సంబంధిత శాఖల అధికారుల చుట్టూ ఎన్నిసార్లు ప్రదక్షిణలుచేసినా కాంట్రాక్టర్‌కు బిల్లులు మంజూరు చేయలేదు. దీనితో విసిగివేసారిపోయిన కాంట్రాక్టర్ కనిగిరి రాజుబాబు సోమవారం అంగన్వాడిభవనానికి తాళాలు వేసేసారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ రాజుబాబు మాట్లాడుతూ-తాను దొడ్డవరం అంగన్వాడిభవనంతోపాటు రాజేంద్రపాలెం వెటర్నరీభవనం మరమ్మతులు, కాంపౌండ్‌వాల్, రేవళ్లపంచాయితీలో గ్రావెల్‌రోడ్డు, అలాగే యు.చీడిపాలెం, బూదరాళ్ల, అంతాడ తదితర గ్రామాల్లో సుమారు రూ.70లక్షల పనులు చేయగా, కేవలం రూ.13లక్షలు మాత్రమే బిల్లులు మారాయని, ఈ ఆవేదనతో తన కుమారుడు కూడా అనారోగ్యంపాలై మృతిచెందాడని కాంట్రాక్టర్ రాజుబాబు విచారం వ్యక్తంచేసారు. చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్నామని ఆయన ఉద్వేగభరితంగా అన్నారు. ఇప్పటికైనా అధికారులు తాను చేసిన పనులకు నిధులు మంజూరుచేయాలని కాంట్రాక్టర్ కనిగిరి రాజుబాబు కోరుతున్నారు.

## 'శవ'రాజకీయాలు మానండి..సక్రమంగా మెలగండి

### సిపిఐ,బిజెపినేతలకు అంతాడసర్పంచ్ సుర్లచంద్రరావు చురక



కొయ్యూరు, ఫిబ్రవరి5, ప్రభాతవార్త

సిపిఐ,బిజెపినేతలు శవరాజకీయాలు మానుకోవాలని, సక్రమంగా మెలగాలని అంతాడసర్పంచ్ సుర్లచంద్రరావు హితవుపలికారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ-ఈనెల3న వైసిపి పాడేరు సమన్వయకర్త విశ్వేశ్వరరాజు అంతాడ విచ్చేసి, అందరితో పరిచయమై వెళ్లారన్నారు. ఈ పర్యటనకు సంబంధించి తాము పెన్షన్‌దారులను చుట్టుప్రక్కల గ్రామాల నుండి రప్పించామంటూ, అక్కడ పింఛన్లు ఇచ్చామంటూ సిపిఐ రావణపల్లి ఎంపిటిసి ఇరువాడసత్యవేణి, బిజెపినేత రేమెలచంద్రరావు ఆరోపించడంలో వాస్తవంలేదన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి వచ్చి తిరిగెళ్తూ కొత్తపల్లికి చెందిన వృద్ధాప్యపింఛన్‌దారుకు చుండ్రు చంటిబాబు మృతిచెందాడంటూ సిపిఐ,బిజెపినేతలు ఆరోపించడం విడ్డూరంగా ఉందన్నారు. మృతుడు చంటిబాబు చాలారోజులుగా అనారోగ్యంతో ఉన్నాడని, అతను సమావేశానికి రాలేదని సర్పంచ్ చంద్రరావు వివరించారు. వాస్తవాలు తెలియకుండా శవరాజకీయాలు చేస్తూ, రాజకీయలబ్ధి పొందాలని చూడటం సిపిఐ,బిజెపినేతల దిగజారుడు తనానికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. దిగజారుడు రాజకీయాలుమాని ప్రజలకు ఉపయోగపడే సక్రమరాజకీయాలు చేసుకోవాలని ఆయన చురక అంటించారు.

## అనారోగ్యంతో చుండ్రుచంటిబాబు మృతి..!

### వైసిపిసమావేశానికి వెళ్లలేదు-మృతుని కుమారుడు కృష్ణ

కొయ్యూరు, ఫిబ్రవరి5, ప్రభాతవార్త



తమ తండ్రి గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని,ఇందులోభాగంగానే ఈనెల3న అనారోగ్యతీవ్రతపెరిగి మృతిచెందాడని కొత్తపల్లి గ్రామానికిచెందిన మృతుడు చుండ్రు చంటిబాబు కుమారుడు చుండ్రుకృష్ణ ఒకప్రకటనలో తెలిపారు. తన తండ్రి చంటిబాబు వృద్ధాప్యపింఛన్ తీసుకోవడానికి అంతాడలోని వైసిపి సమావేశానికి వెళ్లి తిరిగొస్తూ మార్గమద్యలో మృతిచెందాడంటూ సిపిఐనేతలు ఇరువాడదేవుడు, ఇరువాడసత్యవేణి, బిజెపినేత రేమెలచంద్రరావు ఆరోపించడం విడ్డూరంగా ఉందని కృష్ణ అన్నారు. 3న వైసిపినేతలు అంతాడలో నిర్వహించిన సమావేశానికి తన తండ్రి వెళ్లలేదని స్పష్టంచేస్తూ, తన తండ్రి చంటిబాబు మృతికి, వైసిపి సమావేశానికి ఎటువంటి సంబంధంలేదని చుండ్రుకృష్ణ తెలిపాడు. తాను కూడా సిపిఐలోనే గిరిజనసమాఖ్య అధ్యక్షుడుగా కొనసాగుతున్నానని కృష్ణ గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో మృతుడు చంటిబాబు భార్య కూడా పాల్గొన్నారు.

## కంతారంలో అగ్నిప్రమాదం..నిరాశ్రయులుగా మూడుకుటుంబాలు



కొయ్యూరు, ఫిబ్రవరి5, ప్రభాతవార్త

మండలంలోని కంతారంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఒకఅగ్నిప్రమాదంలో పూరిళ్లు కాలిపోయి మూడుకుటుంబాలు నిరాశ్రయులుగా మారారు. గ్రామంలో అర్ధరాత్రి దురదృష్టవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో పూరిళ్లు దగ్ధమై. అందులో సామాగ్రి, బట్టలు, వస్తువులు, ఇతరత్రా గృహోపకరణ సామాగ్రి కాలిబూడిదవడంతో ఆ పూరిళ్లలో నివశిస్తున్న గ్రామానికి చెందిన దొంకలక్ష్మి, పెదమాసూర్యకాంతం, దొంక మన్మథరావు కుటుంబాలు పిల్లాపాపలతోసహా వీధినపడ్డారు. కాగా వీరిని ఆదుకునేందుకు అగ్నిమాపక విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి, ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి దృష్టికి తీసుకెళ్తున్నట్లు గ్రామానికి చెందిన సీనియర్‌వైసిపినేత గాడిసత్యనారాయణ తెలిపారు. అలాగే నిరాశ్రయులైన అగ్నిబాధితులను ఆయన పరామర్శించి ఓదార్చారు.

## 'ఇష్టం'లేనిచోట 'కష్టం'గా ఉండేకన్నా..!



### టిడిపివైపు వైసిపిజిల్లా ఎగ్జిక్యూటివ్‌మెంబరు చూపు?

కొయ్యూరు, ఫిబ్రవరి5, ప్రభాతవార్త

మండలంలోని అంతాడ పంచాయితీ, కొత్తపల్లికి చెందిన వైసిపిజిల్లా ఎగ్జిక్యూటివ్‌మెంబరు రేమెలగంగాధర్ టిడిపివైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. గతకొంతకాలంగా వైసిపిలో చురుగ్గా పనిచేస్తున్నప్పటికీ తనను వైసిపినేతలు పట్టించుకోవడంలేదనే భావనలో గంగాధర్ ఉన్నట్లు వినికిడి. ఇష్టం,గుర్తింపులేనిచోట కష్టంగా ఉండేకన్నా, బయటకువెళ్లడమే ఉత్తమమని గంగాధర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తన తల్లి తొలుత చురుగ్గాపనిచేసిన టిడిపిలోనికి వెళ్లడానికి సిద్ధమవుతున్నట్లు గుసగుసలు వినబడుతున్నాయి. టిడిపినేత దివంగత మాజీఎమ్మెల్యే ఎంవివిసత్యనారాయణతో ఉన్న సాన్నిహిత్యంతో ప్రస్తుత టిడిపినేత ఎంవివిప్రసాద్ నాయకత్వంలో టిడిపిలో పనిచేసేందుకు గంగాధర్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది

## కొండలఅగ్రహారంలో భారీగా సాగిన గౌరీఅమ్మవారి సారె

### కొండల అగ్రహారంలో అత్యంత వైభవోపేతంగా గౌరీ పరమేశ్వర్ల జాతర

మాకవరపాలెం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



కొండల అగ్రహారంలో శ్రీశ్రీ గౌరీ పరమేశ్వర్ల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈమేరకు సోమవారం గౌరీదేవికి సారెపెట్టి సాగనంపడంతో ఉత్సవం ముగిసిందని కొండల అగ్రహారం గ్రామాభివృద్ది కమిటీ చైర్మన్ సర్పంచ్ భర్త పోలిరెడ్డి రమణ మాజీ సర్పంచ్ బిటికికి రమణ తెలిపారు. కొండల అగ్రహారంలో శనివారం ఆదివారం సోమవారం మూడు రోజులపాటు జరిగిన గౌరీపరమేశ్వర్ల జాతరలో పలు సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్య క్రమాలు నిర్వహించారు. ప్రధానంగా ఆదివారం జాతర సందర్భంగా భారీస్థాయిలో స్టేజ్ ప్రోగామ్‌లు ఏర్పాటుచేసి చూపరులకు అత్యం ఆనందం కలిగించేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేసారు. శనివారం రామతీర్ధంతో ప్రారంభయిన జాతర మూడవరోజు అమ్మవారి భారీ సారె ఊరేగింపుతో ముగిసింది.ఉత్సవాల్లో భాగంగా కొండల అగ్రహారం రామాలయం వద్ద ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల్లో మహిళలు అత్యధికంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ యువకులు నూకిబాబు చిరంజీవి బాలరాజు ఈశ్వరరావు తదితర యువకులు కార్యక్రమాలు ప్రస్తుత ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు గ్రామపెద్దలు సుర్ల గౌరీశంకరరావు పోలిరెడ్డి రమణ చేతుల మీదుగా బహుమతులు అందజేసారు. సోమవారం ఉదయం సారె ఊరేగింపులో మహిళలు అమ్మవారికి పిండివంటలు చేసుకొని అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బి,సి కాలనీలో ఉన్న తారా సంస్థ పక్కా భవనం

### అన్యాక్రాంతమౌతున్న తార సంస్థ భవనాన్ని కాపాడాలి

మాకవరపాలెం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



అన్యాక్రాంతానికి గురౌతున్న తార సంస్థ పక్కాభవనం చుట్టూర భూమిని కాపాడి ప్రజాప్రయోజనాలకు వినియోగించాలని జిల్లాకలెక్టర్ స్పంధనలో రుత్తల నాని ఫిర్యాధు చేసారు. ఈమేరకు మండల కేంద్రం మాకవరపాలెం బి.సి.కాలనీ 5వవార్డులో ప్రభుత్వం కేటాయించిన భూమిలో తార స్వచ్చంధ సేవా సంస్థ 30సెంట్లు భూమిలో పక్కాభవనం ఏర్పాటుచేసారు. దీనిలో జనచైతన్య సంఘాల సమాఖ్యపేరుతో ప్రభుత్వ నిధులతో పక్కాభవనం నిర్మించారు.తార సంస్థ నిర్వహణ 12సంవత్సరాల క్రితమే కార యకలాపాలు నిలిపివేసారని ఇందులో ఉన్న కంప్యూటర్స్ ఇతర సామాగ్రి సంబందంలేని వ్యక్తులు తీసుకు వెలుతున్నారంటూ కాలనీకి చెందిన యువజన సంఘ నాయకులు రుత్తల నానిబాబు(నాని)ఈరోజు స్పంధనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసారు.2003లో సంస్థకు తహశీల్దార్ 30సెంట్లు భూమి మంజూరు చేయగా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాజీ పార్లమెంట్ సభ్యులు గంటా శ్రీనివారావు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు ఫిర్యాదులో పేర్కోన్నారు.సంస్థ కార్యలాపాలు నిలిపివేసిన తరువాత సంస్థకు చెందిన అస్థిని పంచాయితీకి అందజేయవసి ఉండగా కొంతమంది అన్యాక్రాంతం చేసేందుకు సిద్దమౌతున్నారని తెలిపారు.సంస్థలోని ఫర్నిచర్ పరికరాలు అన్నీ తీసుకువెళ్లిన వారే చుట్టూర స్థలం కొలతలు వేయడంతో పలుఅనుమానాలకు తావిస్తుందన్నారు. ఇప్పటికై దీనిపై పూర్తిస్థాయిలో విచారణచేసి అధికారులు ప్రభుత్వ అస్తిని కాపాడాలని నాని కోరుతున్నారు.

## ఎస్‌బిఐ టేకులబోరు శాఖ ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శనలు




కూనవరం , ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త)

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) టేకులబోరు బ్రాంచ్ ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా కూనవరం మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం వివిధ గ్రామాల్లో కళాజాతా నిర్వహించారు. బ్యాంక్‌లో పొందగలిగే వివిధ స్కీంలను కళాజాతా ద్వారా ఆయా గ్రామాల్లో ప్రజలకు వివరించడం జరిగింది. ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం, అటల్ పెంక్షన్ తదితర పథకాలను ఈ కళాజాతాలో వివరించడం జరిగింది. ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు వివరించారు. రైతులు వ్యవసాయానికి సంబంధించిన ట్రాక్టర్‌లోనే, గోదెలు కోనుగోలు చేసేందుకు రుణాలు మరియు పిఎం విశ్వకర్మ రుణాలను గూర్చి కళాజాతాలు వివరించారు. ఈ కళాజాతాలో రాజమండ్రి విభూతి బ్రదర్స్ వారు మండలంలోని టేకులబోరు, జగ్గవరం, కూటూరు, పెదార్కూర్ తదితర గ్రామాల్లో నిర్వహించారు. అలాగే సైబర్ నేరగాళ్ళతో జాగ్రత్తను వివరించారు. ఈ కళాజాతాలో మ్యాజిక్‌షో, జానపద గీతాలతోనూ, వీధి నాటికలతో ప్రదర్శించడం జరిగిందది. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ మేనేజర్ కనకారావు, సిబ్బంది, దామోదర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### చింతూరు ఎయస్‌పి రాహుల్ మీనా



చింతూరు డిశంబర్ 05 ప్రభాతవార్త

రహదారి భద్రతపై ప్రతి విద్యార్ధి అవగాహన కలిగి ఉండాలని చింతూరు ఎయస్‌పి రాహుల్ మీనా అన్నారు.సోమవారం చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రహదారిభద్రత మాసోత్సవాల్లో భాగంగా రవాణాశాఖ అధికారులు విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు చింతూరు ఎయస్‌పి రాహుల్ మీనా ముఖ్య అతిధిగా హాజరైనారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 18సం॥ నిండిన ప్రతి ఒక్కరు విధిగా లైసెన్స్ కలిగి ఉండాలని,ట్రాఫిక్‌రూల్స్ పాటించాలని,ద్విచక్రవాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెంట్ ధరించాలని,ఓవర్ స్పీడ్,ఓవర్ టేక్ వల్ల ప్రమాదాలు జరుగుతు న్నాయని,పరిమిత వేగంతో మాత్రమే వాహనాలు నడపాలని,ప్రమాదాల వల్ల తీవ్ర నష్ట జరుగుతుందని,వాటిపై అవగాహన కల్పించుకోని జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు.కాబట్టి రవాణాశాఖ రూల్స్ తప్పకుండా పాటించాలని ఆయన విద్యార్ధిని,విద్యార్ధులను



కోరారు.అనంతరం ట్రాఫిక్స్ రూల్స్‌లో భాగంగా రావాణాశాఖ సైన్ బోర్డుపై ఉండే గుర్తులు వాటికి అర్ధాలు,వాటిని ఎలా పాటించాలి అనే అంశాలను రవాణా శాఖ అధికారులు సూచించారు.18సం॥ నిండిన వారికి లెర్నింగ్ లైసెన్స్ ఇవ్వటం జరుగుతుందని.వ్రాత పరీక్ష,డ్రైవింగ్ టెస్ట్ గురించి వివరించారు.రహదారులపై ఉండే మార్కుల గురించి వివరించారు.ఈ కార్యక్రమములో యంవిఐ చింతూరు ఆనందరావు,యంవిఐ రంపచోడవరం రాఅజేష్,చింతూరు సిఐ గజేంద్రా,డిప్యూటి డియంఅండ్‌హెచ్ఒ డా॥పుల్లయ్య,ఎయంవిఐ జగదీష్‌బాబు,ఎయంవిఐశ్వేతసాయి విద్యార్దిని విద్యార్దులు పాల్గొన్నారు. హెల్మంట్ లేకుండా వాహనాలు నడపవద్దు..

## రాజవొమ్మంగి యంపిడిఓగా యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ అభివృద్ధి అధికారిగా యల్.యాదగిరేశ్వరరావు సోమవారం విధుల్లోకి చేరారు. నెలరోజులు క్రితం రాజవొమ్మంగి నుండి వై.రామవరం యంపిడిఓ యాదగిరేశ్వరరావు డిప్యూటేషన్‌పై వెళ్ళడం జరిగింది.ఎన్నికల నేపద్యంలో డిప్యూటేషన్ రద్దు కావడంతో తిరిగి యాదగిరేశ్వరరావు ప్రస్తుత యంపిడిఓ విజయరంగారావు నుండి బాద్యతలను స్వీకరించారు. అడ్డతీగల యంపిడిఓగా విజయరంగారావు వెళ్ళారు.

## ఎండాడ గీతం రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం

### రెండు బైకులు డీకొన్న ఘటనలో ఒకరు మృతి, ఇద్దరి పరిస్థితి విషమం



ఆరిలోవ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

గీతం కాలేజి నుంచి ఎండాడ వైపు వచ్చే రహదారిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదుగా వసున్న రెండు బైకులు బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఆరిలోవ ట్రాఫిక్ సీఐ ప్రసాదరావు తెలిపిన వివరాలు మేరకు డాబాగార్డెన్స్‌కు చెందిన శ్యామసుందర్(21), హార్షవర్ధన్‌రెడ్డి (21) గీతం కాలేజీలో చదువుతున్నారు. ఆదివారం రాత్రి ఇద్దరూ బైకుపై గీతం కాలేజి నుంచి ఎండాడ వైపు వచ్చే రోడ్డులో వస్తున్నారు. అదే రహదారిలో మరో బైక్‌పై ఎదురుగా వస్తున్న నాగప్రవీణ్ వస్తున్నాడు. ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు బలంగా ఢీకొన్నాయి. దీంతో నాగప్రణవ్ రెడ్డి కాలు విరిగి పోయి, తలకు బలంగా గాయాలు కావడంతో మృతిచెందాడు. రాజమండ్రికి చెందిన నాగప్రణవ్‌రెడ్డి గీతం హాస్టల్లో ఉంటూ గీతంలో



ఎంబీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. మరో బైకుపై వస్తున్న శ్యామసుందర్, హార్షవర్ధన్ రెడ్డిలకు బలంగా గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నాట్లు సమాచారం. సీఐ ప్రసాదరావు, ఎస్.ఐ. శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## నేడు వంచంగిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం వంచంగి సచివాలయం వద్ద మంగళవారం రెండో విడతజగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లుజెడ్డంగి పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.యామినిప్రియ తెలిపారు. వంచంగి, మారేడుబాక పంచాయతీల్లో గల గ్రామాలవారు అనారోగ్య సమస్యల పరిష్కారానికి వైద్యశిబిరాన్ని వినియోగించుకోవాలని డా.నాగార్జున కోరుతున్నారు.

## గిరిజనుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి సూరజ్ గనోరే



రంపచోడవరం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాల అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారుల కు పంపడం జరుగుతుందని రంపచోడవరము ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో స్పందన కార్యక్రమం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్ ఇరువురు కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ ఈవారం సుమారు 53 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. వై.రామవరం మండలం కానీవాడ పంచాయతీ ప్రజలకు సంబంధించిన సుమారు 6 కిలోమీటర్ల సీసీ రోడ్డుకు పనులు వేగవంతంగా చేసి రోడ్డు పూర్తి చేయాలని కానివాడ పంచాయితీ సర్పంచ్ పల్లాల శిల్పారాణి, పల్లాల రాఘవమ్మ దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం చిలకమామిడి గ్రామంలో నాకు ఎక్కువ భూమి ఉందని విడో పింఛన్ ఇవ్వటం లేదని నాకు విడో పింఛన్ మంజూరు చేయాలని చెదల బాలమ్మ దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలంలోని ఆకూరు పంచాయితీ 6 గ్రామాలకు సంబంధించిన గిరిజనులకు జాఫ్రా పండిన పంట వేసు కొనుటకు తార్ఫాల్ మంజూరు చేయాలని ఆకూరు పంచాయితీ సర్పంచ్ పండ్ర సరస్వతి, కత్తుల రామకృష్ణారెడ్డి దరఖాస్తు సమర్పించారు. రాజవొమ్మంగి మండలం మడేరు వాగుకు రైతులకు నీరు మళ్లించుటకు ఇనుపసెటర్లు ఏర్పాటు చేసిన వాటికి రావలసిన డబ్బులు మంజూరు చేయాలని కొంగర రామయ్య దొర దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, డి.ఎస్.శాస్త్రి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అబుసలాం, ఏడిఎంహెచ్ఓ జి.ప్రకాశం, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఈపిడి తెలుగు ఎ.శ్రీనివాసరావు, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, డిఎల్‌పిఓ రాఘవన్, డిఎల్‌డిఓ కె.కోటేశ్వరరావు డా.ఇందిరా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి.డేవిడ్‌రాజ్, సుబ్బయ్య, ఎండి యూసఫ్, ఏడిఏలు సిహెచ్ కెవి చౌదరి, సావిత్రి, డా.ఇందిర, సిడిపిఓ సంధ్యారాణి, జిసిసి డివిజనల్ మేనేజర్ జి.పార్వతీశ్వరరావు, ఏపీవో రబ్బర్ ఎ.దుర్గేష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రాజేంద్ర బాబు, మల్లికార్జున రావు, రామచంద్రమూర్తి, ఎస్.శివ, లీగల్ సెల్ డిప్యూటీ తహశీల్దార్ స్వామి, ఏఈ. పి.వెంకటరమణ, న్యాయవాది ఎన్ వి.వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన మాజీ ఎమ్మెల్యే వంతల.....

రంపచోడవరం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



తెదేపా గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలనే ఉద్దేశంతో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్ర మంలో భాగంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే వం తల రాజేశ్వరి చింతూరు వెళుతూ ఉండగా మార్గం మధ్యలో మారేడుమిల్లి సమీపాన ప్రమాదకరమైన మలుపు వద్ద చింతూరు గ్రామానికి చెందిన ఒక వికలాంగుడు బైక్ ప్రమాదానికి గురై స్పృహ కోల్పోయి ఉండడం గమనించి వెంటనే ఆ వ్యక్తిని చైతన్య రథం వాహనంలో మారేడుమిల్లి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించడం జరిగింది. ఈ సంఘటన చూసిన పలువురు ఆమెను అభినందించారు.



## కళ్యాణికి డాక్టరేట్ పట్టా ప్రధానం..

యలమంచిలి, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త

ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పివిజిడి ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం కుంచాల కళ్యాణికి డాక్టర్ డిగ్రీనీ ప్రధానం చేశారు. ప్రొఫెసర్ ఎంజి మునిరెడ్డి మార్గదర్శ కత్వంలో పూర్తిస్థాయి స్కాలర్‌గా కుంచాల కళ్యాణి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో పరిశోధన చేశారు. పరిశోధన ప్రాజెక్టు శీర్షిక అసెస్మెంట్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ సస్టైనబు ల్ అర్బన్ వాటర్ మేనేజ్మెంట్ కెవెస్ స్టడీ అనే అంశంపై పరిశోధనకు గాను కళ్యాణి డాక్టర్ పట్టా పొందారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సివిఎస్వి సత్యనారాయణరెడ్డి హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ సివిల్ ఇంజనీరింగ్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. డాక్టరేట్ పొందిన కళ్యాణికి సహచరులు అభినం దనలు తెలిపారు. కళ్యాణి పరిశోధన ప్రాథమిక దృష్టి భూమి వినియోగం, భూమి కవర్ భవిష్యత్తు అంచ నాలలో మార్పులను విశ్లేషించడం వాతావరణ మార్పులు విశ్లేషణ కూడా నిర్వహించారు ప్రత్యేకంగా ఆర్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌ని ఉపయోగించి వర్షపాతం ఉష్ణోగ్రతలో ట్రెండ్లను పరిశీలించారు. అదనంగా వివిధ వాటర్ షెడ్‌లో నీతి డిమాండ్ పట్టణ ప్రాంతాల్లో సమర్ధవంతమైన నీటి నిర్వహణకు మద్దతుగా భూగర్భ జలాల కోసం మండలాలు గుర్తించడం కోసం అర్బన్ హైడ్రాలజీపై అధ్యయనాలు చేశారు. ఈ పరిశోధన తీవ్ర అవసరంలో ఉన్న విశాఖపట్నం స్మార్ట్ సిటీ కోసం ఒక స్థిరమైన నీటి నిర్వహణ వ్యవస్థను పరిశోధించడానికి సూచించడానికి దోహదపడుతుందని కళ్యాణి తెలిపారు.

## తెరువుపల్లి గ్రామంలో నందమూరి తారకరామారావు విగ్రహావిష్కరణ

యలమంచిలి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో 3వ వార్డు తెరువుపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆర్థిక సహాయంతో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డా.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహం మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు నియోజకవర్గం ఇంచార్జ్ ప్రగడనాగేశ్వరరావు ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పిల్ల గంగాధర్, వార్డు ఇంచార్జ్ దాడిశెట్టి పైడియ్య, మాజీ సర్పంచ్ పిల్ల సత్యనారాయణ, కోటిపల్లి నాయుడు, ఐటిడి పి పెయ్యల రామకృష్ణ, తుంపాల గంగాధర్, గేదెల అప్పల నాయుడు, పిల్లా జయరామ్, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఇంటింటికి చౌకగా ఫైబర్ నెట్ అందించడమే ప్రభుత్వ ధ్యేయం

### ఏపీ ఫైబర్ ద్వారా విస్తృత ఇంటర్నెట్ సేవలు : మార్కెటింగ్ మేనేజర్ ఆర్‌వి సతీష్ రెడ్డి

యలమంచిలి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సంకల్పం మేరకు రాష్ట్రంలో ఏపీ ఎస్ఎఫ్ఎల్ (ఫైబర్ నెట్) ద్వారా ప్రజలకు అందుబాటు లో నాణ్యమైన ఫైబర్ నెట్ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. సోమవారం స్థానిక సిటీ కేబుల్ కార్యాలయంలో జిల్లా ఎమ్మెస్ఓ జానకిరామ్, శ్రీనివాసరావు అధ్యక్షత న ఏపీ ఫైబర్ నెట్ అధికారులు కేబుల్ ఆపరే టర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లా సీని యర్ మార్కెటింగ్ మేనేజర్ ఆర్ వి.సతీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ యాంత్రిక జీవితం లో అన్ని వర్గాలకు ఇంటర్నెట్ సౌకర్యం అత్యవసరమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న తక్కువ ధరలకు ఇంటర్నెట్, టీవీ చానల్స్, ల్యాండ్ ఫోను సదుపాయంతో ట్రిపుల్ ప్లే సేవలను ప్రజలు వినియోగించు కోవాలని ఆయన కోరారు. రానున్న కాలమంతా డిజిటల్ ప్రపంచమని, ఛానల్స్, సినిమాలతో పాటు ఇతర వినోద కార్యక్రమాలు అన్ని యాప్స్ రూపంలో వినియోగించుకోవాలని వీటికి ఇంటర్నెట్ అవసరమన్నారు. గ్రామ సచివాలయాలలో ఉచితంగా ఓఎల్టీలు ఏర్పాటు చేసి మారుమూల గ్రామాలకు సైతం ట్రిపుల్ ప్లే సేవలు అందించే బాధ్యత కేబుల్ ప్రతి ఆపరేటర్‌పై ఉందన్నారు. ఎక్కడైనా ఆపరేటర్ ముందుకు రానిచో కొత్తవారికి అవకాశం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. అవసరమైన సహకారంతో పాటు ఇందుకు అవసరమైన బాక్సులు భారీ ఎత్తున జిల్లా కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయ న్నారు. ప్రైవేటు ఇంటర్నెట్ సంస్థలు నాలుగు వేలకు ఆరు నెలలు ప్యాకేజీలతో అందిస్తే ఫైబర్ నెట్ కేవలం రూ.2900 వందలకు 7 నెలల ప్యాకేజీ అందించి ఇటు ఆపరేటర్లకు అటు ప్రజలకు లబ్ధి చేకూరేలా ప్యాకేజీలు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఫైబర్ నెట్ ద్వారా రూ.190, రూ.250 నెల ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆపరేటర్లకు ఎక్కువ లబ్ధి చేకూరు తుందని, ఆపరేటర్లు అందరూ గమనించా లన్నారు. రానున్న కాలంలో పది లక్షలు ట్రిపుల్ ప్లే బాక్సులు అందుబాటులోకి రానున్నాయని, ఆపరేట ర్లు అందరూ పూర్తిస్థాయిలో వినియోగించుకొనుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆపరేట్లను సతీష్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డిని ఆపరేటర్లు సత్కరించారు. యలమంచిలి, నర్సీపట్నం పరిసర ప్రాంతాల కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## శారదానగర్‌లోనే ఐదు పోలింగ్ బూత్లను ఏర్పాటు చేయాలి

నర్సీపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీలోని శారద నగర్ నుండి డాబ్బాస్కో స్కూల్కు తరలించడంపై మాజీ వార్డు సభ్యుడు, తెలుగుదేశం పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు (బుజ్జి) అధ్వర్యంలో సోమవారం స్పందనలో ఆర్డీవో జయ రాంకు వినతిపత్రం అందజేశారు.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలోని శారదా స్కూల్‌లో 141, 142, 143, 144, 145 పోలింగ్ బూతులు ఉండేవన్నారు. అయితే శారద స్కూల్ భవనాలు కూల్చివేయడం వల్ల ఆ పోలింగ్ బూతులను శాంతి నగర్లో ఉన్న డొన్బోస్కో స్కూలుకు మార్చడం జరిగిందన్నారు. దీని వల్ల శారద నగర్ నందు ఉన్న ఓటర్లు, ప్రజలు ఓటు హక్కు వినియోగించేందుకు అంత దూరము వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవడం కష్టమవుతుందన్నారు. ముఖ్యంగా వృద్ధులు ఎక్కువగా ఉన్న ప్రాంతమని, కావున ఈ పోలింగ్ స్టేషన్లను శారదానగర్ లోని ప్రత్యామ్నాయంగా ప్రతిభ స్కూల్, నలంద స్కూల్, వికాస్ స్కూల్, ప్రైవేట్ జూనియర్ కళాశాలలు ఉన్నాయని, వాటిలో ఏర్పాటుచేసి ఓటింగ్ శాతం పెరిగే విధంగా చూడాలన్నారు. ఈ ఐదు బూతుల్లోని ఓటర్లో దాదాపు 3800 మంది ఉండగా వీరందరూ కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. గతంలో స్థానిక రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ జయరాం జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా శారదానగర్ నుంచి వెంకునాయుడుపేట మీదుగా భారీ ర్యాలీ నిర్వహించి గత ఎన్నికల్లో నియోజకవర్గంలో శారదానగర్ నుండి అత్యల్ప ఓటింగ్ నమోదు జరిగిందని చెప్పారన్నారు. మరలా ఇక్కడ ఉన్న పోలింగ్ స్టేషన్లను డాన్ బిస్కో స్కూల్‌కి తరలించడం వల్ల ఓటింగ్ శాతం మరింత తగ్గే అవకాశం ఉందన్నారు. కావున శారదానగర్‌లోని మాత్రమే పోలింగ్ బూతులు నిర్వహించే విధంగా చూడాలని కోరారు. దీనిపై ఆర్డీవో సానుకూలంగా స్పందించారు. గొర్సా శ్రీనివాసరావు, పూడి చంద్రశేఖర్, కుసిరెడ్డి రాము, గండెన్ దేవుళ్లు, గుంటపల్లి కిరణ్, నార్గాన రవి, శ్రీను పాల్గొన్నారు.

## స్థానిక కోట ప్రాంతంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టిన డిఎస్సీ యువత




**విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలను నమ్మి మోసపోయామంటూ డిఎస్సీ అభ్యర్థులు కోట జంక్షన్ వద్ద భారీగా నిరసన కార్యక్రమం చేపట్టారు. సోమవారం సుమారు వెయ్యి మంది నిరుద్యోగ యువతతో పాటు డిఎస్సీ అభ్యర్థులు, తెలుగుయువత నిరుద్యోగ జెఏసి పేరుతో ప్లకార్డుల ప్రదర్శనతో హోరెత్తించారు. మెగా డిఎస్సీ ముద్దు దగా డిఎస్సీ వద్దు అనే నినాదంతో కోట జంక్షన్ ఒక్కసారిగా నిరసన హోరుతో అట్టగుపోయింది. తక్షణమే ఖాళీగా ఉన్న 23 వేల టీచర్ల పోస్టులను భర్తీ చేయాలని, 117 జీవోను రద్దు చేయాలని, ఆరు జిల్లాలో ఎస్‌జిటిలు సున్నాగా చూపిస్తున్నారని నాలుగు జిల్లాలో సింగిల్ డిజిట్ చూపిస్తున్నారని ఆరోపించారు. అప్రంటీస్ విధానాన్ని రద్దు చేయాలని నాలుగున్నరేళ్ల నుంచి అరకొర ఉద్యోగ ప్రకటన ఇస్తూ మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మినీ డిఎస్సీ వద్దు మెగా డిఎస్సీ కావాలని డిమాండ్ చేశారు. 44 వయస్సు పరిమితి ఇచ్చి 42 ఏళ్ళకు సడలించడం దారుణమని నిరుద్యోగ డిఎస్సీ నిరుద్యోగులు గగ్గోలు పెడుతున్నారు. ప్రతీ డిఎస్సీకి కొత్త కొత్త నియామకాలు పెట్టారన్నారు. వందశాతం ప్రమోషన్లు ఇవ్వడం వల్ల నిరుద్యోగం ఎక్కువైందన్నారు. దివ్యాంగుల పోస్టులపై నిర్లక్ష్యం వహించారని కేవలం 90 శాతం నిధులు మంజూరు చేసిన భర్తీ చేయలేదన్నారు. టెట్ ప్రవేశ పరీక్ష ఒక రూల్ పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ఉచిత పథకాలు వద్దు ఉద్యోగాల ముద్దు అన్నారు. జాబ్ క్యాలెండర్‌లో రెండు లక్షల 12 వేల ఉద్యోగాలు ప్రకటించిన కేవలం ప్రకటనలకే పరిమితమైందన్నారు. డిఎస్సీ ఉద్యోగుల పేరుతో 6,880 ఖాళీలను ప్రకటించిన మెగా డిఎస్సీ అనడం ప్రభుత్వానికి మంచి పద్దతి కాదన్నారు. దీంతో పాటు ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం చినబాబుతో పాటు విజయనగరం నియోజకవర్గ ఇన్‌చార్జి పూసపాటి అదితి గజపతిరాజు కూడా ఈ నిరసనలో పాల్గొన్నారు.

## మెప్మా సిబ్బందికి పే స్కేల్ వర్తింప జేయాలి

**విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



నగరపాలక సంస్థల్లోను మున్సిపాలిటీల్లోను గ్రామ సమైక్య సంఘాలను సమన్వం పరచి ఆర్థిక లావాదేవీలను ముందుకు నడిపించి తద్వారా గ్రామ సమైక్య సంఘాల బలోపేతానికి కృషి చేసిన మెప్మా సిబ్బందికి పే స్కేల్ వర్తింపజేయాలని ఎపి మెప్మా ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సంఘం పిలుపునిచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో అక్కడ ప్రభుత్వం పే స్కేల్ వర్తింపజేసిన విధంగా మన రాష్ట్రంలో పని చేస్తున్న మెప్మా సిబ్బంది కూడా పేస్కేల్ వర్తింపజేసి రెగ్యులర్ చేయాలని మెప్మా సిబ్బంది డిమాండ్ చేశారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామికి మెప్మా సిబ్బంది పడుతున్న ఇబ్బందులను వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకమైన నవరత్నాల్లో బాగంగా వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ సున్నా వడ్డీ, అందరికీ ఇల్లు, టిట్కో రుణం, జగనన్న కాలనీ, జగనన్న తోడు, ప్రదాన మంత్రి స్వయం సహాయక సంఘ సభ్యులు, వీధి విక్రయదారులు ఆర్థిక అభివృద్ధి వంటి పథకాలను సమర్థవంతంలో నడపడంలో కీలక పాత్ర పోషిస్తున్నామన్నారు. అందువల్ల తెలంగాణ ప్రభుత్వం మెప్మా సిబ్బందిని ఏవిధంగా పేస్కేల్ వర్తింపజేస్తూ రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ విషయంపై స్థానిక డిప్యూటీ స్పీకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై తాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డితో మాట్లాడి మీకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా నాయకులు అప్పలనాయుడు, మెప్మా సిఒలు తదితరులు పాల్గొన్నారు.

## గణిత మేధావి రామానుజం టెస్ట్‌లో జిల్లాకు రెండవ స్థానం సంపాదించిన గండిపిల్లి పవన్

**విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



స్థానిక సెయింట్ జోషెఫ్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో సోమవారం శ్రీరామాంజనేయ సంస్థ ఆధ్వర్యంలో గణితం టెస్ట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెయింట్‌జోషెఫ్ ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్న గండిపిల్లి పవన్‌కి జిల్లాస్థాయిలో రెండవ ర్యాంకు వచ్చింది. ఈ ర్యాంకు రావడం వల్ల సెయింట్‌జోషెఫ్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా పవన్‌కు అందజేశారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఎంతో సంతోషపడ్డారు. చదువులో మరింత రాణించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ సిబ్బందికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తహశీల్దార్‌గా కొర్ర జయ బాధ్యతలు స్వీకరణ

**గరుగుబిల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల జరగనున్న నేపథ్యంలో ఒక జిల్లా నుంచి వేరొక జిల్లాల తహశీల్దార్ బదిలీలో భాగంగా గరుగుబిల్లి మండల తహశీల్దార్‌గా కొర్ర జయ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖపట్నం జిల్లా గోపాలపురం మండలంలో తహశీల్దార్‌గా పని చేస్తున్న కొర్ర జయను పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబల్లి మండల తహశీల్దార్‌గా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ కొర్ర జయ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన హశీల్దార్ గేదెల వెంకట జనార్థన్‌ను సీతానగరం మండల తహశీల్దార్‌గా బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దార్‌కు ఉప తహశీల్దార్ పి.లక్ష్మీకుమార్, రెవెన్యూ పరిశీలకులు మండంగి కృష్ణ, జూనియర్ సహాయకులు గులిపల్లి రవితేజ, కంప్యూటర్ ఆపరేటర్ సాయికుమార్, సచివాలయ సర్వేయర్ రామ్మోహన్ తదితరులు పుష్పగుచ్చాలతో అభినందనలు తెలియజేశారు.

## చైర్‌పర్సన్‌ను కలిసిన నూతన కమీషనర్

**సాలూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



సాలూరు పట్టణ మున్సిపల్ నూతన కమిషనర్‌గా పి. ప్రేమప్రసన్నవాణి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ స్వగృహానికి వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాకుళం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రసన్నవాణి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఆమె మాట్లాడుతూ తోటి సిబ్బంది సహాయ సహకారాలో పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అలాగే వార్డుల్లో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి త్వరితగతిన పరిష్కరిస్తానన్నారు. దీనికి పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. మున్సిపల్ సిబ్బంది నూతన కమిషనర్‌కు పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.

## ప్రతీ విద్యార్థి చదవడం రాయడంలో సామర్థ్యాలను పెంపొందించుకోవాలి

**రామభద్రపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



స్థానిక రామభద్రపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం జిల్లా అబ్యాసన అభివృద్ధి కార్యక్రమం పరిశీలకుడు శ్రీనివాసరావు సందర్శించారు. అనంతరం ఏఏ అంశాలను దృష్టిలో ఉంచుకోవాలని వారి పరిశీలనలో సమీక్ష చేశారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, చర్చించడం, ప్రశ్నించడం, అవగాహనతో కూడిన జవాబులు చెప్పడం వంటి అంశాలను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ప్రధానోపాధ్యాయులు కె.కామేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలల ఉపాధ్యాయులందరూ సంసిద్ధంగా ఉనానరని మరిన్ని సూచనలు మాకు తెలియజేయండని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులకు కొన్ని సూచనలను చేశారు. ఉపాధ్యాయు కె.దాలినాయుడు, ఎం.రాంజీ, తదతరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌గా శివశంకర సత్యనారాయణ

**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



గుమ్మలక్ష్మీపురం నూతన తహశీల్దార్‌గా బాద్యతలు స్వీకరించిన శివశంకర సత్యనారాయణకు గుమ్మలక్ష్మీపురం మండలం గ్రామ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బొత్తాడ గౌరీశంకరరావు, పలువురు గ్రామ సర్పంచ్‌లు కలిసి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం అభినందనలు తెలిపారు.

## టీడీపీలోకి పలు కుటుంబాలు చేరిక



**దత్తిరాజేరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

మండలంలోని పప్పల లింగాలవలస గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి కామిరెడ్డి సత్యనారాయణ, కామిరెడ్డి శ్రీను మూడో వార్డు మెంబర్ పప్పల శ్రీరామ్ నాలుగో వార్డు మెంబర్ కామిరెడ్డి నూకక్య ఆరో వార్డు మెంబర్‌తో సహ మరో 30 కుటుంబాలు వైసిపి నుంచి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కొండపలి అప్పలనాయుడు సమక్షంలో చేరారు. రామచంద్ర పురంలో కొండబాబు కళ్ళాంలో సోమవారం పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి సత్యనారాయణ మాట్లాడుతూ వైసిపి నాయకులు చేసిన దుర్మార్గ పనులపై విసిగి చెంది టీడీపీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో మంల పార్టీ నాయకులు పెద్దింటి మోహ, మజ్జి మహేష్, బెజవాడ బంగారునాయుడు, గుసిడి జగన్నాథం, చెల్లూరి సత్యారావు, కొండబాబు జగన్ పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్రం అభివృద్ధి ఇన్‌చార్జి బోనెల

**పార్వతీపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నియోజకవర్గ ఇన్‌చార్జి బోనెల విజయచంద్ర అన్నారు. సోమవారం తాళ్ళబురిడి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం ఇన్‌చార్జి విజయచంద్ర ఆధ్వర్యంలో జరిగింది. గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ, చెరువు పనులు చేస్తున్న ఉపాధి కూలీలను కలిసి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మ్యానిఫెస్టోలో విషయాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో రాష్ట్రంతో పాటు గ్రామాల్లో కూడా అభివృద్ధి శూన్యమని రాష్ట్రం నిర్లక్ష్యం పాలైందని ఆరోపించారు. ఉపాధి కూలీలకు డబ్బులు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సీఎం జగన ఆ నిధులను కూడా పక్కదారి పట్టిస్తూ సైకో ఆనందాన్ని పొందుతున్నారన్నారు. బాబు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి లబ్దిదారునికి మేనిఫెస్టోలో ఉన్న పథకాలు నేరుగా అందుతాయన్నారు. రాష్ట్రం గాని గ్రామాలు గాని అభవృద్ధి చెందాలంటే అనుభవం ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే ఆంద్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, గొట్టాపు వెంకటనాయుడు, బర్నాల సీతారాం, పోలా సత్యనారాయణ తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## తేదేపాతో బీసీలకు న్యాయం

**బొండపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



తెలుగుదేశం పాలనలోనే బీసీలకు సముచిత స్థానం కల్పించడం జరిగిందని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు అన్నారు. మండల కేంద్రమైన బొండపల్లి జెఎస్ఎన్ రాజు ఇంటి వద్ద సోమవారం జయహో బీసీ సదసుస జరిగింది. ఈ సందర్భంగా కె.ఎ.నాయుడు మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి పాటుపడేది తెలుగుదేశం మాత్రమే నన్నారు. జగన్ పాలనలో వెనుకబడిన వర్గాలను అన్ని విధాల అణగదొక్కారని అన్నారు. గతంలో తమ ప్రభుత్వ పాలనలో చేతి వృత్తుల వారికి పనిముట్లు పంపిణీ చేయడం ద్వారా ఆర్థికాభివృద్ధి జరిగిందన్నారు. ప్రస్తుత పాలనలో రాష్ట్ర అన్ని రంగాలలో వెనుకబడి ఉందన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడినట్లయితే తాగునీరు, సాగునీటికి అధిక ప్రాధాన్యమిస్తామన్నారు. బొండపల్లిలో రెండు కోట్లు వ్యయంతో నిర్మించిన హాస్టల్ భవనం ప్రారంభోత్సవం నోచుకోక నిరుపయోగంగా పడి ఉందన్నారు. కష్ట కాలంలో పార్టీ వెన్నంట ఉండి పని చేసిన కార్యకర్తలందరినీ అధికారం వచ్చిన తరువాత సముచితంగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పని చేయాలని ఆయన కోరారు. బీసీలు మరింతగా అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బండారు బాలాజీ, బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సన్యాసినాయుడు, మండల పార్టీ అద్యక్షుడు కె.కృష్ణ, సర్పంచ్‌లు దోకల శ్రీను, మీసాల జానకి, నాయకులు చంటిరాజు, బుచ్చిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య కళాశాలలో ఘనంగా క్రీడాదినోత్సవ వేడుకలు

**గరివిడి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



స్థానిక పశువైద్య కళాశాలలో సోమవారం క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ప్రదర్శించిన పలు క్రీడా విన్యాసాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసిన చేసిన మార్చ్‌ఫాస్ట్ అబ్బురపరిచే విధంగా సాగింది. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి ఆటలు అనివార్యమన్నారు. తొలుత జెండాను ఆవిష్కరించిన డీన్ జ్యోతి ప్రజ్వలన గావించి విద్యార్థులు మధ్య వివిధ ఆటల పోటీలను ప్రారంభించారు. 210 మంది విద్యార్థులు క్రీడా ప్రతిజ్ఞ చేశారు. ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో ఉత్కంఠ భరితంగా సాగిన క్రీడా పోటీలు సభికుల్ని ఉల్లాస పరిచాయి. క్రీడాకారుల్లో ఉత్సాహం నింపాయి. క్రీడ సంబరాల్లో గోదావరిదేవి షరాఫ్ కళాశాల ప్రిన్సిపాల్ బలిజేపలి రవి ముఖ్య అతిథిగా పాల్గొనగా, డాక్టర్ వెంకటరావు, వ్యాయామ అధ్యాకులు బి.త్రినాథ్, ఎన్ఎస్ఎఫ్ సమన్వయ కర్త డాక్టర్ షేక్ ముస్తాన్‌బి తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా బాల

**పాచిపెంట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండల తహశీల్దార్‌గా సోమవారం పి.బాల బాధ్యతలు స్వీకరించారు. ఈమె శ్రీకాకుళం జిల్లా పలాస ఆర్డీఓ కార్యాలయంలో ఏవోగా పని చేసి పాచిపంఎట మండల తహశీల్దార్‌గా బదిలీపై వచ్చినట్లు ఆమె తెలిపారు. ఇన్‌చార్జి తహశీల్దార్‌గా ఇంతవరకు విధులు నిర్వహించిన ఎం.రాజశేఖర్, కార్యాలయంలో పని చేసిన రెవెన్యూ సిబ్బంది నూతన తహశీల్దార్‌కు స్వాగతం పలికి పుష్పగుచ్చాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలపై దృష్టి పెట్టి వెంట వెంటనే సత్వర చర్యలు చేపడతామని ఆమె అన్నారు. రైతులు అవసరం వచ్చిన తనను నేరుగా కలిసి సంప్రదించవచ్చనని ఆమె అన్నారు.

## మెంటాడలో అగ్ని ప్రమాదం

**మెంటాడ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



మండలంలోని సంతతోటలో పూరిళ్లలో దేశాబత్తుల చిరంజీవి పూరి ఇంట్లో ఆదివారం సాయంత్రం అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇల్లు పూర్తిగా మంటల్లో కాలి బూడిదైంది. చిరంజీవి భార్య రమణమ్మ నిండు గర్భిణీ కావడంతో గజపతినగరం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని మంత్రి రాజన్నదొర పరామర్శిం చారు. సర్పంచ్ రేగిడి రాంబాబు, నాయకులు, సిరిశెట్టి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయానికి రీడింగ్ కుర్చీలు వితరణ

**గుర్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



స్థానిక శాఖ గ్రంథాలయంకి హ్యూమన్ రైట్స్ ఎన్జీవో స్వచ్ఛంద సేవా సంస్థకు చెందిన పద్మలత రీడింగ్ కుర్చీలు వితరణ చేశారు. ఈ మేరకు ఎస్ఐ కామేశ్వరరావు చేతులు మీదుగా గ్రంథాలయంకు సోమవారం ఆమె అందజేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు అవస్థలు చూసి మానవతా దృక్పథంతో నాలుగు వేల రూపాయలు విలువ కలిగిన స్టడీ చైర్మన్ వితరణ చేయడం అభినందనీయమని కొనియాడారు. ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి జెఇ సోమశేఖర్, గ్రంథాలయం అధికారి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



25 Glorious years

## టిక్కెట్టు పై సందిగ్ధత...

### జయక్రిష్ణ వైపే అధిష్టానం మొగ్గు -ఐవిఆర్ఎస్ సర్వేలో ఇన్‌చార్జ్‌కే అనుకూలం

### తెదేపా క్యాడర్‌లో పెరుగుతున్న నూతనుత్తేజం

**సీతంపేట,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



పాలకొండ నియోకవర్గ తెలుగుదేశం పార్టీ టిక్కెట్టు పై సందిగ్ధత కొనసాగుతునే వస్తుంది. రానున్న సార్వత్రిక ఎన్నికలు అటు తెదేపాకి ఇటు వైసీపికి డూ ఆర్ డైగా మారడంతో గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇచ్చేందుకు ఇరు పార్టీల అధిష్టానాలు ముందుచూపుతో ఆచితూచి వ్యవహరిస్తున్నాయి.ఇక పాలకొండ నియోజక వర్గానికి సంబంధించి గడచిన ఇరవై ఏళ్లుగా తెదేపా జెండా ఎక్కడ ఎగరని పరిస్థితి ఈ నియోజక వర్గంలో నెలకొంది.2014 ఏడాదిలో జరిగిన ఎన్నికల్లో అతిస్వల్ప ఓట్ల తేడాతో తెదేపా ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ ఓటమి చవిచూసారు.అలాగే 2019 ఎన్నికల్లో కూడ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వేవ్‌లో పాలకొండ నియోజకవర్గం వైసీపి ఖాతాలోకి వెళ్లింది.అయితే నేడు అప్పటి పరిస్థితులు కనిపించక పోయినప్పటికి తెదేపా అభ్యర్థి ఎవరనే ప్రశ్నకు ఈ నియోజకవర్గంలో సమాధానం దొరకకుండా పోతోంది.సార్వత్రిక ఎన్నికల సమయం సమీపిస్తున్నప్పటికి తెదేపా అధిష్టానం ఇంతవరకు అభ్యర్థులను ప్రకటించకపోవడం ఆపార్టీలో గందరగోళ పరిస్థితి నెలకొంది.పాలకొండ నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్‌గా కొనసాగుతున్న నిమ్మక జయక్రిష్ణ తనదైన శైలిలో పార్టీ కార్యక్రమాలతో నిత్య ం ప్రజల్లో ఉంటు కష్టపడుతు వస్తున్నారు.మరో ప్రక్క పాలకొండ నియోజకవర్గ తెదేపా టిక్కెట్టు ఆశిస్తున్న ఆశావహులు సైతం తమదైన శైలిలో పార్టీ కోసం నియోజకవర్గంలో తిరుగాడుతున్నారు.పాలకొండ తెదేపా పార్టీ టిక్కెట్టు నాకు వస్తుందంటే,నాకు వస్తుందని ఆశావహులు వారి ప్రయత్నాలను ముమ్మురం చేస్తున్నారు. దీనిలో భాగంగా తెదేపా కేంద్ర పార్టీ కార్యాలయం నుండి మాజీ ముఖ్యమంత్రి,తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు వాయిస్‌తో ఇటీవల నియోజకవర్గ పరిధిలో ఐవిఆర్ఎస్ సర్వే చేపట్టారు.ఈ సర్వేలో మొదటి విడతలో ఇద్దరి పేర్లు,రెండవ విడతలో ఇన్‌చార్జ్ జయక్రిష్ణ పేరుతో పాటు మరో ఆశావహి పేరు కూడ ఐవిఆర్ఎస్ సర్వేలో వినిపించింది.ఇలా పార్టీ ఐవిఆర్ఎస్ సర్వే ద్వారా ప్రజానాడి తెలుసుకునేందుకు చేసిన సర్వేలో కూడ జయక్రిష్ణ వైపే ఎక్కువ శాతం మంది మొగ్గుచూపినట్లు తెలుస్తోంది.

### గందరగోళంలో పార్టీ క్యాడర్...

ఇటీవల కాలంలో పార్టీ చేసిన ఐవిఆర్ఎస్ సర్వేలో పలువురి పేర్లు ప్రస్తావనకు రావడంతో నియోజకవర్గంలోని పార్టీ క్యాడర్‌తో పాటు ప్రజల్లో కూడ గందరగోళ పరిస్థితి నెలకొంది.పార్టీ టిక్కెట్టు ఎవరికనేది ఇంత వరకు తెదేపా అధిష్టానం ప్రకటించకపోవడంతో పార్టీ క్యాడర్‌లో సైతం నైరాస్యం నెలకొంది.పార్టీ ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ మాత్రం నిత్యం ప్రజల్లో ఉంటు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ వంటి కార్యక్రమాలతో ముందుకు దూసుకుపోతున్నారు.అలాగే ఇప్పటికే ప్రజలకు మరింత చేరువయ్యేందుకు గుడ్ మోర్నింగ్ పాలకొండ అంటూ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతు ప్రజల సమస్యలను నేరుగా అడిగితెలుసుకుంటున్నారు.అదే విధంగా పార్టీ టిక్కెట్టు పై థీమాతో ఇప్పటికే ప్రచారరధాన్ని సైతం సిద్ధం చేసారు.

### సమన్వయం చేయకనే..

పాలకొండ ఎస్టీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి ఒకప్పుడు పట్టుకొమ్మ.కాని గడచిన ఇరవై ఏళ్లుగా పాలకొండ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధికారానికి దూరమైంది.అయితే ఈసారైన రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పాలకొండ నియోజకవర్గంలో తెదేపా జెండా ఎగరవేద్దామనే ఉద్దేశంతో పార్టీ క్యాడర్ ఇన్‌చార్జ్ జయక్రిష్ణ ఆధ్వర్యంలో బలంగా పనిచేస్తోంది.ఇంత వరకు బాగానే ఉన్నా పార్టీలో ఉన్న కొందరు నాయకులు బహిరంగంగానే నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ అభ్యర్థితత్వాన్ని వ్యతిరేకిస్తుండడంతో పార్టీలో గందరగోళం నెలకొంది.ఇప్పుడిప్పుడే పార్టీ పరిస్థితులు కొంత వరకు నియోజకవర్గంలో చక్కబడుతున్నప్పటికి ఇంకా పార్టీ పెద్దల్లో నెలకొన్న దూరం మూలంగా ఇబ్బందులు తలెత్తే పరిస్థితి కనిపిసో_ంది.పాలకొండ నియోజకవర్గ తెదేపాలో ఎవరికివారే యమునాతీరే అనే విమర్మలను తిప్పికొట్టి అందరూ ఒక తాటిపైకి వచ్చి పార్టీ కోసం పనిచేస్తే పాలకొండ నియోజకవర్గంలో తెదేపా అధికారంలోకి రావడం పెద్ద విషయమేని కాదనే చెప్పాలి.నియోజకవర్గంలో పార్టీ నాయకుల మధ్య ఉన్న విభేధాలను సరిచేసేందుకు పార్టీ పెద్దలు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఇక్కడ పార్టీ పరిస్థితి మెరుగుపడడం లేదనే చెప్పాలి.రాష్ట్రపార్టీ అధ్యక్షులకు కూత వేటు దూరంలో ఉన్న ఈ రిజర్వుడు నియోజకవర్గం పై ఆయన కూడ ఎందుకు కినుకు వహిస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది.మరో ప్రక్క పాలకొండ నియోజకవర్గం పై పట్టు ఉన్న నాయకుల్లో ఒకరైన తెదేపా మాజీ మంత్రి,పోలిట్‌బ్యూరో సభ్యులు కిమిడి కళావెంకట్రావు సైతం ఈ నియోజకవర్గంలోని పార్టీ నాయకుల్లో ఉన్న విభేదాలను సరిచేయలేని పరిస్థితులు నెలకొన్నాయి.మరో రెండు రోజుల్లో తెదేపా అధిష్టానం పార్టీ టిక్కెట్లు ప్రకటించేందుకు సిద్ధం అవుతున్న నేపథ్యంలో పార్టీ టిక్కెట్టు ఎవరికి వచ్చిన అందరూ సమిష్టిగా పార్టీ కోసం కష్టపడి పనిచేసి పాలకొండ నియోజకవర్గంలో తెదేపాకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషిచేస్తే బావుంటుందని తెదేపా సానుభూతిపరులు,పార్టీ అభిమానులు, సామాను ్యలు కోరుతున్నారు.

### జయక్రిష్ణ వైపే మొగ్గు...

పాలకొండ తెదేపా ఇన్‌చార్జ్‌గా కొనసాగుతున్న నిమ్మక జయక్రిష్ణకే టిక్కెట్టు ఇచ్చేందుకు పార్టీ అధిష్టానం ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.2024 సార ్వత్రిక ఎన్నికలకు మరో రెండునెలల సమయం మాత్రమే ఉండడంతో కొత్త అభ్యర్థికి పార్టీ టిక్కెట్టు ఇచ్చే సాహసం చేయరనేది తెదేపా అధిష్టాన వర్గాల నుండి వినిపిస్తున్న భోగట్టా.ఇక జయక్రిష్ణ విజయవకాశాలను పరిశీలిస్తే నియోజకవర్గంలోని నాలుగు మండలాల తెదేపా క్యాడర్ అందరిని కలుపుకొని ముందుకు సాగితే తెదేపా అభ్యర్థి విజయం ఖాయంగా కనిపిస్తోంది.ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వివిధ సంస్థలు నిర్వహించిన సర్వేల్లో సైతం పాలకొండ నియోజకవర్గంలో టఫ్‌ఫైట్ ఉన్నట్లు నివేదికలు చెప్పకనే చెబుతున్నాయి.ఇదే ఉత్సాహంతో అందరిని కలుపుకొని ముందుకు సాగితే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పాలకొండ నియోజకవర్గంలో తెదేపా విజయం నల్లేరు మీద నడకే అవుతుంది.

### క్యాడర్‌లో నూతనుత్తేజం...

గత ఎన్నికలతో పోలిస్తే పార్టీ క్యాడర్‌లో ఇప్పుడు నూతనుత్తేజం నెలకొంది.పాలకొండ నియోజకవర్గంలో పాలకొండ,వీరఘట్టం,భామిని,సీతంపేట మండలాలు ఉన్నాయి.ఈ నాలుగు మండలాల్లో తెదేపా పార్టీ క్యాడర్ బలంగా ఉన్నప్పటికి నాయకుల్లో సమన్వయం లేని కారణంగా ఇంతవరకు ఓటమి ఎదురైంది.పాలకొండ నియోజకవర్గంలో ఏ పార్టీ గెలవాలన్న సీతంపేట మండల ఓటర్లే కీలకంగా మారుతున్నారు.2009లో కాంగ్రెస్,2014,2019లో వైసీపికి అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించిన మండలం సీతంపేటే.ఈ మండలంలో అత్యధికంగా సవర,జాతాపు కులాలు బలంగా ఉన్నాయి.నియోజకవర్గంలో పార్టీ గెలుపును ఎప్పుడు శాసించే కీలకమండలమైనా సీతంపేట పై ప్రత్యేక దృష్టిసారిస్తే తెదేపా గెలుపు నల్లేరు మీద నడకే.అయితే ఇటీవల పరిస్థితులు చూస్తే సీతంపేట మండలంలో గతంతో పోల్చితే తెదేపా పార్టీ కొంతవరకు బలంగానే కనిపిస్తోంది.పాత క్యాడర్‌ను కలుపుకొని పోతు కొత్తగా వచ్చిన యువతను మరింతగా ప్రోత్సహిస్తే తెదేపా విజయవకాశాలు మెరుగుపడతాయి.అలాకాకుండా ఎవరికి వారే యమునాతీరే అనే చందంగా వ్యవహరిస్తే మాత్రం ఈ సార్వత్రిక ఎన్నికల్లో కూడ పాలకొండ నియోజకవర్గంలో తెదేపా ఓటమి చవిచూడక తప్పదనే చెప్పాలి.ఇకనైనా పార్టీ క్యాడర్‌ను అంతా సమన్వయం చేస్తు గెలుపుకు బాటలు వేసుకుంటు ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రెవెన్యూ యంత్రాంగానికి కనీసం సెక్యూరిటీ లేకుండా పోయింది...

**విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



రెవెన్యూ యంత్రాంగానికి కనీసం సెక్యూరిటీ లేకుండా పోయిందని విజయనగరం మండలం విఆర్ఓల సంఘం నాయకుడు బాబి ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటి రోజున విశాఖ జిల్లా చిన్నగదిలిలో విధి నిర్వహణ చేసి ప్రభుత్వం ఆదేశించిన మేరకు విజయనగరం జిల్లా బొండపల్లి మండలానికి వచ్చిన తహశీల్దార్ శనపల రమణయ్యను తన గృహ సముదాయంలో అత్యంత దారుణంగా చంపివేయడం సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉందని విఆర్ఓ సంఘ నాయకుడు బాబి పేర్కొన్నారు. ఆయన అకాల మరణాన్ని చింతిస్తూ సోమవారం విఆర్ఓలంతా నల్లబ్యాడ్జిలతో విధులకు హాజరయ్యారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ విషయంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేకపోతే సామాన్యులకు ఏ భద్రత ఉంటుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇదే విధానం కొనసాగితే భవిష్యత్‌లో ఉద్యోగులంతా విధి నిర్వహణ చేపట్టడం కష్ట తరమన్నారు. తక్షణమే నిందితుడును అరెస్టు చేసి రమణయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ రామునాయుడు, రాజు, రవి, రాజారావు, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు విక్రయం



కంచిలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

కంచిలి మండల కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన ఉత్పత్తులను సోమవారం స్టాల్స్ ఏర్పాటు చేసి విక్రయించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలు సంపూర్ణ ఆరోగ్యకరంగా ఉంటాయని మండల యాంకర్ శివానందం చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ మాదిన రామారావు, టి.వి.రమణ, కంచిలి మండల ఎల్‌టు మరియు అంపురం యూనిట్ ఐసిఆర్‌పిఎస్ పుష్ప, రేవతి, రోహిణి, భవాని, మీన హాజరు కావడం జరిగింది.

## బాలబాలికల అనాథ శరణాలయంకు వితరణ

కంచిలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త




పాతపట్నంలో ఉన్న లవ్లీ చిల్డ్రన్ బాలబాలికల అనాథ శరణాలయంకు సోమవారం సీతయ్య ఫౌండేషన్, ఇచ్ఛాపురం మండలం పేటూరు గ్రామానికి చెందిన మృత్యుంజయ ఫౌండేషన్ సంస్థలు సందర్శించి చిన్నారుల సేవార్థం నిత్యావసర వస్తువులు, బట్టలు, దుప్పట్లు, చాపలు వితరణగా అందజేశారు. తల్లిదండ్రులు కోల్పోయి అనాథ ఆశ్రమంలో బాల్యం గడుపుతున్న చిన్నారులకు సహాయం అందించడం సంతోషం వ్యక్త చేస్తూ అనాథ పిల్లల అలనా పాలన చూస్తూ సేవలో తరిస్తున్న లవ్లీ చిల్డ్రన్ ఆర్ఫన్ హోం సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ వితరణలో భాగస్వామ్యం పంచుకున్న మృత్యుంజయ ఫౌండేషన్ మిత్రులకు సీతయ్య ఫౌండేషన్ నిర్వాహకులు గుల్ల రమేష్, మోహనరావు సోదరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అమ్మకాలు



కొత్తూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక మండల రెవెన్యూ కార్యాలయ ఆవరణలో ఏపీ సీఎన్ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు నిర్వహించారు. ఈ మేరకు స్టాల్ వద్దకు మండలానికి కొత్తగా విధుల్లో చేరిన మండల తహశీల్దార్ ప్రసాదరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి స్టాల్ వద్ద కొనుగోళ్లను చూసి ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బందిని అభినందించారు. అనంతరం స్టాల్‌లో చిరుధాన్యాలు కొనుగోలు చేసినట్లు సిబ్బంది తెలిపారు. అనంతరం ఆయన సిబ్బందిని, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఏ ఊరు నుంచి వచ్చాయి అనే సమాచారం అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రతి సోమవారం ఇలానే స్టాల్స్ ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. స్టాల్‌లో బెల్లం, కొర్ర, సామలతో పాటుగా రాగి, వంగ, బెండ, ఆనప, టమాట, పాలకూర, పొడవు చిక్కుడు, రెడ్‌రైస్, బ్లాక్ రైస్ వంటి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు జరిగాయి. కార్యక్రమానికి తహశీల్దార్ ప్రసాదరావు, మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ, సోమరాజపురం సర్పంచ్ మధు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు పెంటయ్య, చిన్నమ్మి, ఐసిఆర్‌పిలు ముఖలింగం తదితరులు హాజరయ్యారు.

## పభుత్వ అవసరాల కోసం కేటాయించిన స్థలంలో పట్టాలు మంజూరు చేయడం అన్యాయం

కొత్తూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కడుము పంచాయతీ, కడుము కాలనీలో సర్వే నెంబరు 28/3లో ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించిన స్థలంలో రెవెన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేయడం అన్యాయమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ అన్నారు. సోమవారం కొత్తూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ ప్రసాదరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో సర్వే నెంబరు 28/3 సర్వే నెంబర్ గల భూమి ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించిన స్థలంలో నేడు బడి, గుడి, వాటర్ షెడ్ ఉందని, ఆస్థలంలో నేడు పట్టాలు ఇవ్వడం సరికాదని ఆయన అన్నారు. ఆ స్థలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆటస్థలంగా, గ్రామ ప్రజలు గ్రామంలో జరిగే కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారని అందువలన రెవెన్యూ అధికారులు మరోసారి పునఃపరిశీలన చేసి పట్టాలు తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోవిందరావు, ఇందువదన, లక్ష్మి, రమణ, చిన్నారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాగునీటిని పొదుపుగా వాడండి



బూర్జ, జనవరి 5 ప్రభాతవార్త

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు కూడా తాగునీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సర్పంచ్ కొరికాన వెంకట శివసాయి సీతారామరాజు అన్నారు. సోమవారం ఏ.పీ.పేట పంచాయతీ పరిధిలో ఉన్న గోపిదేవిపేట గ్రామంలో జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇంటింటా కుళాయిలపై ఆయన గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రతి ఇంటికి, పాఠశాలకు, అంగన్వాడీ కేంద్రం వద్ద దేవాలయాల వద్ద, కుళాయిలు ఏర్పాటు చేశారా లేదా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా అర్హత ఉన్న ప్రాంతంలో ఎవరికైనా కుళాయి అవసరమైతే ముందే గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులు దృష్టికి తీసుకు వస్తే వెంటనే ఆ ప్రాంతంలో కుళాయిలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గోపిదేవిపేట, అనంతగిరిపేట వంటి గ్రామాలు కొండల్లో, అటవీ ప్రాంతానికి అతి చేరువలో ఉన్నాయని రానున్న వేసవి కాలంలో భూగర్భ జలాలు అడుగంటిపోయే పరిస్థితి నెలకొంటుందని అర్థం చేసుకుని చాలా జాగ్రత్తగా వాడుకోవాలని ఆయన కోరారు. భవిష్యత్తులో తాగునీటి ఎద్దడి రాకుండా చూసుకోవల్సిన బాధ్యత మనలోనే ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.డబ్ల్యు.ఎస్. ఏఈ నాయుడు, ఐఈసి జిల్లా కోఆర్డినేటర్ మురళీమోహన్, ఐఎస్ఎ జిల్లా కోఆర్డినేటర్ నాయుడు, పంచాయతీ కార్యదర్శి పద్మ, వాలంటీర్ కృష్ణ స్థానికులు ఉన్నారు.

## డీజీపురంలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం డీజీపురం జెడ్పీ హైస్కూల్‌లో 74 మంది 8వ తరగతి విద్యార్థులకు సోమవారం హెచ్ఎం కోత చైతన్య ఆధ్వర్యంలో ట్యాబ్స్ పంపిణీ చేశారు. ఈ మేరకు వైస్ ఎంపీపీ ప్రతినిధి పొందల రామకృష్ణ, డీజీపురం, వడ్డితాండ్ర సర్పంచ్‌లు మార్పు అశోక్, అట్టాడ తిరుపతిరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఒక్కో ట్యాబ్‌కు 30వేలు వెచ్చించి అందిస్తున్న ఈ ట్యాబ్‌లతో బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, విజయలక్ష్మి, కృష్ణవేణి, రోజా తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం బోరుభద్రలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకునే 56 మంది విద్యార్థులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పలకలు, నోట్‌బుక్స్, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు విద్యార్థులతో కొంతసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వైకుంఠరావు, గోవిందరావు, భవాని, చైర్మన్ జ్యోతి, జనసేన పార్టీ నాయకులు కూరకుల యాదవ్, వైఎస్సార్ సీపీ మండల యువత అధ్యక్షులు ముద్దపు ఆనందరావు, జనసేన అధికార ప్రతినిధి మెట్ట అవినాష్, పసుపురెడ్డి సోమేష్, చింతాడ రేవంత్, గిరిబాబు, జి.వి. రాజు పాల్గొన్నారు.

## తెదేపా, జనసేన ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ



కొత్తూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

తెదేపా జనసేన ఆధ్వర్యంలో కొత్తూరులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం సోమవారం జరిగింది. మండలంలోని స్థానిక మేజర్ పంచాయతీలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ ఆధ్వర్యంలో గ్రామంలో గల అన్ని వీదుల్లో ప్రతి ఇంటికి వెళ్లి బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మినీ మేనిఫెస్టోను తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. భావితరాలకు భవిష్యత్తు తరాల యువతకు, మహిళలకు, రైతులకు ఇస్తున్న హామీలను ప్రతి వీధిలో ప్రతి ఇంటికి వెళ్లి తెలియపర్చి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్, కొత్తూరు మండల క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీజ్ఞానజ్యోతి స్కూల్‌లో ఐఐటి అవగాహన సదస్సు

నరసన్నపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



స్థానిక శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌లో జరిగిన ఐఐటి అవగాహన సదస్సు కార్యక్రమం నందు విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ముఖాముఖి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దీక్ష జూనియర్ కాలేజ్ ఎన్ఎడి వైజాగ్ బి.బి.వి. ఫణికుమార్ ఎంఎస్సీ ఫిజిక్స్, ఐఐటి జేఈఈ ఫ్యాకల్టీ మరియు ఫిజియో మెట్రిక్ స్పెషలిస్ట్ హెచ్ఆర్ మరియు అకడమిక్ కన్సల్టెంట్ ప్రకాష్, సూర్య ఎంబిఎ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఐఐటి అవగాహన సదస్సు కార్యక్రమంలో పలు సూచనలు మరియు సలహాలు ఇచ్చి విద్యార్థులకు భవిష్యత్తులో ఐఐటి ఏ విధంగా దోహదపడుతుందో చెప్పడం జరిగింది. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తూ, ఉపాధ్యాయులతో కలిసి పని చేస్తున్న యాజమాన్యం కలిగి ఉండడం తన పాఠశాల ప్రత్యేకతగా తాము విద్యార్థుల విషయంలో అనేక విజయాలు సాధిస్తున్నామని యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీజ్ఞానజ్యోతి స్కూల్ మేనేజ్‌మెంట్ అయిన బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యన్నారాయణ, పాగోటి లక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తూరు కళాశాలలో బుద్ధుని విగ్రహానికి పూర్వ విద్యార్థులచే ప్రథమ వార్షికోత్సవం



కొత్తూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

కొత్తూరు కళాశాలలో బుద్ధుని విగ్రహానికి పూర్వ విద్యార్థులచే ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం సోమవారం జరిగింది. కార్యక్రమంలో కళాశాలలో ప్రిన్సిపాల్ రవికుమార్, హెచ్ఎం గోవిందరావు సమక్షంలో వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి గౌతమ బుద్ధుని అనుసరించాలని, కోపం విడనాడాలని, సత్యమార్గంలో ప్రయాణించాల్సిన అవసరం ఉందని చెప్పారు. హెచ్ఎం మాట్లాడుతూ బుద్ధుడు మానవ జాతి అహింస మార్గంలో నడువమని, పిల్లలు బుద్ధుని సూక్తులు అలవర్చుకుని సన్మార్గంలో మంచి నడవడిక అవలంభించాలని కోరారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవాడ వెళ్లి పింఛన్ అందించిన వలంటీర్ సింధు

రణస్థలం/లావేరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



గ్రామ వలంటీర్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పని చేసూ_త ప్రజల మన్ననలు పొందుతున్నారు. వీధి నిర్వహణలో సేవా దృక్పథంతో వ్యవహరిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు. ఈ క్రమంలోనే లావేరు మండలం, గుమడాంపంచాయతీలోని నాగంపాలేం గ్రామానికి చెందిన వృద్ధుడు యాలాల ఆదినారాయణ, యాలాల నారాయణమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడలో తన కుమారుల దగ్గర ఉంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న వలంటీర్ సింధు తన సొంత ఖర్చులతో అక్కడకు చేరుకొని వృద్ధాప్యపు పింఛన్, అభయహస్తం పింఛన్ సొమ్మును వారిరువురికి ఆదివారం అందజేసింది. వలంటీర్ వారి వద్దకు వచ్చి పింఛన్ అందించడంతో వారు ఎంతో సంతోషించారు. వలంటీర్ సంధును గ్రామసులు అభినందించారు.

## భిర్లంగివాసుల దశాబ్దాల కల నెరవేరిన వేళ



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

మండలంలో భిర్లంగి రోడ్డు మీదుగా ప్రధాన గ్రామాలున్నాయి. ఒకప్పుడు ఎమ్మెల్యేలు, ఎంపీపీలుగా పని చేసిన ప్రజాప్రతినిధులు ఈ ప్రాంతం నుంచి వచ్చిన వారే. అటువంటి గ్రామానికి హైటెక్‌యుగంలో కూడా కనీస బస్సు సౌకర్యం లేకపోవడం ఘోరం. ఎట్టకేలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ చొరవతో ఇచ్ఛాపురం నుంచి భిర్లంగి మీదుగా కొళిగాం వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ప్రారంభించారు. పలాస డిపో పల్లెవెలుగు బస్సును రత్తకన్న, భిర్లంగి, తోటూరు, సైదాలపుట్టుగ మీదుగా పాయితారి, కీర్తిపురం, కొళిగాం వరకు సర్వీసు నడపనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, మండల పార్టీ అధ్యక్షులు పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్లు ఆశి పురుషోత్తంరెడ్డి, సాలిన ఢిల్లీ, బాకి లక్ష్మినారాయణ, కారంగి త్రినాథ్, సంతోష్ మండల్, లోపింటి దీనబంధు, రాంపత్ని చిట్టిబాబు, చిరంజీవి, దూపాన వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన అవసరం

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



రోడ్డు భద్రతపై అవగాహన అవసరమని కరాపాడు టోల్‌ప్లాజా ప్రాజెక్ట్ మేనేజర్ చండిల్‌కుమార్ అన్నారు. పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ వివికెవి ప్రసాద్, ప్లాజా మేనేజర్ వి.వి.రమణారావు, సేఫ్టీ మేనేజర్ కిరణ్‌కుమార్, సంజయ్, ఉప్పల రవి, చిన్ని, రవికుమార్, హెచ్ఎం లత, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు జాతీయ పురస్కారాలు ప్రధానం



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

టి.బరంపురం గ్రామానికి చెందిన కళాకారులు తిప్పన ధనుంజయరెడ్డి, మున్సిపాలిటీకి చెందిన పెదిని ధనవతిరెడ్డిలకు జాతీయ పురస్కారాలు అందజేశారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో హనుమకొండ జెడ్పీ చైర్‌పర్సన్ ఎం.సుధీర్‌కుమార్ చేతుల మీదుగా పురస్కారం అందజేశారు. వీరిని ఎంపీపీ బోర పుష్ప, సర్పంచ్ త్రినాథ్‌రెడ్డి తదితరులు అభినందించారు.

## సక్రమంగా పౌష్టికాహారం పంపిణీ చేయాలి

వీరఘట్టం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయాలని ఎసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి బి.సిమ్మాలమ్మ, అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. సోమవారం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సమయపాలన పాటించి విధిగా కేంద్రాలు తెరవాలని, ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. జనన మరణాలు యొక్క వివరాలు రికార్డులో పొందుపర్చుకోవాలని, ప్రజల నుంచి ఏ విధమైన ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు జె.జ్ఞానమ్మ, ఎస్.రాజేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## ఆసుపత్రి ప్రారంభంలో అసంతృప్తుల అలక

ప్రభాతవార్త-ఇచ్ఛాపురం



ఈదుపురం రూరల్ పిహెచ్‌సి ప్రారంభం కాస్త వివాదంగా మారింది. 1.84 కోట్ల రూపాయల నిధులతో ఆసుపత్రిని నిర్మించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, పిఎసిఎస్ చైర్మన్ నర్తు నరే ంద్రయాదవ్‌లను ఆహ్వానించారు. నరేంద్రయాదవ్‌ను ఒక మార్గంలో ఊరేగింపుగా తీసుకు వచ్చారు. జెడ్పీ చైర్‌పర్సన్, ఎంఎల్‌సిలను ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మలు మరో మార్గం గుండా తీసుకు వచ్చారు. రెండు ర్యాలీలను ఒకే చోట కలిపి తీసుకు వెళ్లకుండా వేర్వేరుగా తీసుకెళ్లడం తన స్వగ్రామంలో ప్రారంభోత్సవానికి తనను అతిథిగా పిలుస్తూ వేరు చేయడం పట్ల నరేంద్ర ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల కొన్ని కార్యక్రమాలకు అసంతృపి_్తతో దూరంగా ఉంటున్న కార్యకర్తలు, నాయకులు తమకు ప్రారంభోత్సవ బాధ్యత అప్పగించి ఉంటే పరిసర గ్రామాల ప్రజలందరితో భారీ కార్యక్రమం నిర్వహించి ఉండేవాళ్లమని వాగ్వివాదం చేశారు. ఎమ్మెల్సీ రామారావు నరేంద్రను స్వయంగా ఆహ్వానించినప్పటికి ప్రారంభోత్సవానికి రాకుండా అలకబూనారు. దీంతో ఆసుపత్రి ప్రారంభం చేపట్టారు. ఇదే విషయమై సర్పంచ్ నర్తు వరప్రసాద్, ఎంపీటీసీ ప్రతినిధి నర్తు ప్రేమ్‌కుమార్‌లు అసంతృప్తిగా ఉన్నప్పటికి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొత్తం ఆసుపత్రిలో ఉన్న గదులను ప్రారంభించకుండానే మధ్యలో నిష్క్రమించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, దున న్న గురుమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బలివాడ ప్రకాశరావు పట్నాయక్, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



ప్రభాతవార్త-ఇచ్ఛాపురం

ఆటో డ్రైవర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని టౌన్ ఎస్సై వెన్ను సత్యన్నారాయణ హెచ్చరించారు. ఆయన బాధ్యతలు స్వీకరించాక యూనియన్ కార్యాలయంలో ఆటో కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. రోడ్డు ప్రమాదాలకు తరచూ ఆటోలు కారణంగా మారుతున్నాయని వివరించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు గురించి వివరించారు. నూతన చట్టం ప్రకారం మోటార్ వాహనాల చలానాలు, ఈ-చలానాలు గురించి వివరించారు. రోడ్డు భద్రతపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు ద్విచక్ర వాహనాల తనిఖీ చేపట్టారు. అలాగే పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పరపటి కోటిరెడ్డి, బుల్లు బాడిత్య, వాసు, రమేష్‌లు, టౌన్ ఎస్సై సత్యన్నారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఇచ్ఛాపురం రూరల్ ఎస్సైగా లక్ష్మణరావు



ప్రభాతవార్త-ఇచ్ఛాపురం

స్థానిక రూరల్ ఎస్సైగా ఎన్.లక్ష్మణరావు బాధ్యతలు స్వీకరించారు. ఆయన శ్రీకాకుళం టూటౌన్ స్టేషన్‌నుంచి బదిలీపై వచ్చి విధుల్లో చేరారు. ఇక్కడ పని చేసిన ఎస్సై వి.రమేష్ సిఐగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్లారు.

## సమస్యలు పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలి



**ఎస్‌టియు జిల్లా శాఖ వినతి**

ఆముదాలవలస, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలను పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని అటువంటి పార్టీలకే మద్ధతు ఉంటుందని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి, పడాల తమ్మినాయుడులు టీడీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ విప్ కూన రవికుమార్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం సోమవారం పార్టీ క్యాంపు కార్యాలయంలో అందించారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలు సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని జీఓ 117 రద్దు 12వ పిఆర్‌సి అమలు, ఐఆర్ 30శాతం ఇవ్వాలని మున్సిపల్ ఉపాధ్యాయులకు సర్వీస్ నిబంధనలు రూపొందించి బదిలీలు పదోన్నతులు చేపట్టాలని ప్రతి నెల 1వ తేదీన ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు జీతాలు జమ చేయాలని, ప్లస్ టు పాఠశాలలో పిజిటి ఉపాధ్యాయులకు రెండు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, 11వ పిఆర్‌సి డి.ఎ, ఎపిజిఎల్ఐ, ఎస్ఎల్ పెండింగ్ బకాయిలు చెల్లించాలని, 1998 ఉపాధ్యాయులకు పదవి విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలి. కేజీబీవీ ఉపాధ్యాయులకు ఎంటిఎస్ అమలు చేయాలని, తదితర ఉపాధ్యాయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అంశాలను పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చమని కోరుతూ జిల్లా టీడీపీ అధ్యక్షులు కూన రవికుమార్‌కు వినతిపత్రం అందించారు. ఎస్‌టియు శ్రీకాకుళం జిల్లా శాఖ పక్షాన వినతి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.వి.రమణమూర్తి, పడాల తమ్మినాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు జి.శ్రీనివాస్, గార మండల అధ్యక్షులు మొయ్యి తేజ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

రేగిడి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మండలం ఖండ్యాం గ్రామంలో ఆయుష్ కమిషనర్ ఎల్.రాజేంద్రకుమార్, ఐఆర్ఎస్ సలహా మేరకు ఆయుష్ వైద్యాధికారి ఎం.సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. ఈ మేరకు వైద్యాధికారి సునీల్‌కుమార్ మాట్లాడుతూ తనిఖీలు చేసి ఆయుర్వేద మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఆయుర్వేద వైద్యశాలకు పూర్తిస్థాయిలో అన్ని రకాల మందులు వచ్చిన సందర్భంగా ఈ వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వాత రోగాలు, కీళ్లవాతము, సందివాతము, ఉదరరోగాలు, చర్మరోగాలు, నరాల బలహీనతలు, స్త్రీ రోగాలకు ఆయుర్వేద తదితర మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్ శైలజ, గ్రామ పెద్దలు గొలివి జగ్గునాయుడు, బూసి ప్రసాద్, తంగి ప్రసాద్, పోతల సింహాచలం, అప్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ చేతుల మీదుగా బహుమతి ప్రధానం

సంతకవిటి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



సంతకవిటి మండలంలోని బొద్దూరు జెడ్పీహెచ్ఎస్‌లో అంతర్జాతీయ భాగవత ఆణిముత్యాల పోటీల్లో మొదటి స్థానం పొందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొద్దూరు 6వ తరగతి విద్యార్థి డి.నవీన్‌కు 5116 రూపాయలు పదవ తరగతి విద్యార్థిని ఎస్.శ్రావణికు 1116 బహుమతిని మండల విద్యాశాఖాధికారి భాస్కరరావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు దామోదరరావు, లక్ష్మి భాను, సత్యన్నారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులకు తర్ఫీదు నిచ్చిన తెలుగు ఉపాధ్యాయులు పి.కృష్ణను మెమెంటోతో సత్కరించారు.

## మహాశివుని సేవ చేయుటకు అవకాశం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

మండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలోని పంచదామ క్షేత్రంలో మార్చి నెల 7, 8 తేదీల్లో జరుగు మహాశివరాత్రి సందర్భంగా సేవకులుగా ఆ మహాశివునికి సేవలను అందించుటకు పురుషులకు, స్త్రీలకు అవకాశం కల్పించబడునని పంచదామ క్షేత్ర ప్రధాన నిర్వాహకుడు ఉప్పాడ కనకరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సేవ చేయదలచినవారు శ్రీపంచదామ క్షేత్రం చిన్నహరిశ్చంద్రపురం వారిని సంప్రదించగలరన్నారు. సెల్ నెంబర్ 6302807802.



# రెండోటెస్టులో టీమిండియా విక్టరీ

## 106 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఓటమి

**విశాఖపట్టణం:** తొలిటెస్టులో ఆతిథ్య భారత్‌ను 28 పరుగుల తేడాతో ఓడించిన ఇంగ్లండ్ రెండో మ్యాచ్‌లోభారత్‌ముందు తలొగ్గింది. 399 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగి 292 పరుగులకే ఆలౌట్ అయింది దీనితో భారత్ 106 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఫలితంగాసిరీస్‌లో తొలివిజయం నమోదుచేసింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు మ్యాచ్‌లు ముగిసేసరికి 1-1తో సమంగా నిలిచింది. ఈమ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియాను 255 పరుగులకే ఆలౌట్‌చేసిన ఇంగ్లండ్ 400 లోపు లక్ష్యం ఛేదించాల్సి వచినచంది. మూడో రోజు ఆటముగిసే సమయానికి 67/1తో నిలిచింది. చివరి రెండురోజుల్లో ఇంగ్లండ్ విజయానికి 332 పరుగులు అవసరం అవుతాయి. ఇప్పటి వరకూ భారత గడ్డపై ఏజట్టుకూడా టెస్టుల్లో 387 పరుగులకు మించి లక్ష్యం ఛేదించలేదు. అయితే బజ్‌బాల్ టీమ్‌గా ఉన్న ఇంగ్లీష్‌జట్టు తనదైన రోజున అనూహ్య ఫలితాన్ని రాబట్టారు. దీనితో 399 రుగుల లక్ష్యం నిలతిపినా భారత్ కచ్చితంగా గెలుస్తుందని చెప్పలేనిపరిస్థితి. ఇంగ్లండ్ కాకుండా వేరేజట్టు ఏదైనా మనదే విజయమని ధీమాగా చెప్పేవాళ్లు కానీ అక్కడ ఇంగ్లండ్ కావడంతో చెప్పలేనిపరిస్థితి ఉంది. ఇంగ్లండ్ కూడా పెద్దగా పోరాడకుండానే మ్యాచ్‌ను వదిలేసింది. కీలక సమయాల్లో వికెట్లు కోల్పోయి విజయానికి దూరమయింది. నైట్ వాచ్‌మెన్ రెహాన్ అహ్మద్ 23 ఔట్ కావడంతో నాలుగోరోజు భారత్‌కు తొలి వికెట్ దకినకంది. ఆ తర్వాత ఓలీపోప్ 23, జోరూట్ 16లు సైతం త్వరగానే ఔట్ అయానయరు. జానీ బెయిర్‌స్టో 26 కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. కానీ బెన్‌స్టోక్స్ ఉండటంతో ఆజట్టువిజయంపైఆశలు పెంచుకుంది. శ్రేయస్ అయ్యర్ విసిరిన అద్భుతమైన త్రోకుబెన్‌స్టోక్స్ రనౌట్ అయ్యాడు. దీనితో భారత విజయం ఖాయమైంది. చివరిలో బెన్‌ఫోక్స్ 36, టామ్ హార్లీ36 నిలబడి టీమిండియా విజయం కొంతమేర జాప్యంచేసారు. చివరకు ఇంగ్లండ్ 292 పరుగులకు ఆలౌట్ అయింది. 106 పరుగుల తేడాతో గెలిచిన భారత్ సిరీస్‌ను 1-1తో సమం చేసింది. భారత బౌలర్లలో జస్‌ప్రీత్‌బుమ్రా మూడు, రవిచంద్రన్ అశ్విన్ మూడు వికెట్లు తీస్తే ముకేష్‌కుమార్ కుల్దీప్‌యాదవ్, అక్షర్‌పటేల్‌లు తలా ఒక వికెట్ తీసారు. జట్లుస్కోర్లపరంగాచూస్తే టీమిండియా తొలి ఇన్నింగ్స్ 396 ఆలౌట్, ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 253 ఆలౌట్ కాగా టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 255 ఆలౌట్, ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 292 పరుగులకు ఆలౌట్ అయింది. మూడో టెస్టు ఈనెల 15నుంచి రాజ్‌కోట్ వేదికగా జరుగుతుంది. 3,4,5 టెస్టులకోసం టీమిండియా తన జట్టునుప్రకటించాల్సి ఉంది.

## బుమ్రా మాకు ఛాంపియన్ ప్లేయర్: రోహిత్‌శర్మ

**విశాఖపట్టణం:** ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో భారత్ విజయం సాధించిన తర్వాత రోహిత్ మాట్లాడుతూ బుమ్రా మంచి ప్రదర్శన చేసాడని, ఆతడు మాకు ఛాంపియన్ ప్లేయర్ అని అన్నాడు. ఇలాంటి



మ్యాచ్‌ల్లో గెలిచినపుడు జట్టుమొత్తం ప్రదర్శననూ చూడాలి. మేంబ్యాటింగ్‌లో రాణించామని, మ్యాచ్‌గెలవడం అంత సులువేమీ కాదని, మా బౌలర్లు మెరుగుపడాలని కోరుకున్నట్లు తెలిపారు. వారు ఉత్తమంగా రాణించారని, పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉందని, చాలామందికి మంచి స్టార్ట్ లభించినా పెద్దస్కోర్లుగా మలచలేకపోయారు. వారంతా కుర్రాళ్లు నేర్చుకుంటారని భావిస్తున్నట్లు తెలిపాడు. వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ముఖ్యమన్నాడు. ఇలాంటి యువ ఆటగాళ్లతోకూడిన జట్టునుచూస్తే గర్వంగా ఉందని, వారుస్వేచ్ఛగా ఎలాంటి ఒత్తిడిలేకుండా ఆడాలని అన్నాడు. రెండేళ్లుగా ఇంగ్లండ్ మంచి క్రికెట్‌తో ఉందని, సులువైన సిరీస్‌కాదనికూడా తనకు తెలుసునని, మరో మూడు టెస్టులున్నందున వాటిపై ఫోకస్‌పెట్టామని రోహిత్ చెప్పాడు. ఈ మొత్తం మ్యాచ్‌లో మా జట్టులో ఆండర్సన్, భారత్‌జట్టులో బుమ్రాలు అద్భుతమైన బౌలర్లు అని ఇంగ్లండ్‌కెప్టెన్ బెన్‌స్టోక్స్ అన్నాడు. కాగా భారత్‌కు విశాఖ మైదానం అచ్చొచ్చింది. ఇప్పటివరకూ మూడు టెస్టులు జరిగితే అన్నింటా విజయాలునమోదుచేసింది. 2019లో దక్షిణాఫ్రికాపై 203 పరుగులతోను, 2016లో ఇదే ఇంగ్లండ్‌పై 246 పరుగులతేడాతో విజయాలు సాధించింది.



## మూడు టెస్టులకోసం చేర్పులు కూర్పులు!

**న్యూఢిల్లీ:** వైజాగ్ టెస్టులో టీమిండియా విజయం సాధించి సిరీస్‌సమంచేసుకున్న రోహిత్‌సేన మిగిలిన మూడు టెస్టులపై ఫోకస్ పెంచింది. ఈ మూడు మ్యాచ్‌లకు బిసిసిఐ టీమిండియా జట్టును ప్రకటించాల్సి ఉంది. ఓవైపు కీలకమైన స్టార్ ఆటగాళ్లకు గాయాల బెడద, మరోవైపు ఫామ్‌లేమినేపథ్యంలో జట్టు ఎంపిక కూర్పుపై ఆసక్తి నెలకొంది. వ్యక్తిగత కారణాలతోరెండుటెస్టులకు అందుబాటులోలేని బ్యాటర్ విరాట్‌కోహ్లీమిగిలిన మ్యాచ్‌లకు వస్తాడన్నది అనుమానంగానే ఉంది. కోహ్లీ తండ్రికాబోతున్నందున కుటుంబంతో ఎక్కువ సమయం గడపాలనే ఈనిర్ణయం తీసుకున్నట్లు ఆతడి సన్నిహితుడు ఏబీడివిలియర్స్ చెప్పారు. కెఎల్‌రాహుల్, జడేజా, షమీలు గాయాలవల్ల జట్టుకు దూరం అయ్యారు. గాయంతో షమీ తొలిరెండు టెస్టులకు రాలేదు. ఎప్పుడు వచ్చేదీ స్పష్టతలేదు. తొలిటెస్టు ఆడిన జడేజా, రాహుల్ సిరీస్ మొత్తానికీ దూరమయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. పనిభారం నిర్వహణలో భాగంగారెండోటెస్టుకు విశ్రాంతినిచ్చిన సిరాజ్‌ను ఈమూడు టెస్టులకు ఎంపికచేస్తారా అన్నది చూడాలి. ఇక శుభ్‌మన్‌గిల్‌రెండో టెస్టు రెండో ఇన్నింగ్‌లో అద్భుతంగా ఆడాడు. తనపై వచ్చే విమర్శలకు చెక్‌పెట్టాడు. మరోవైపు శ్రేయస్ నిరాశపరిచాడు. యువ ఆటగాళ్లమధ్యనే తీవ్రపోటీ ఉంది. అయ్యర్‌ను తర్వాత కొనసాగిస్తారా అన్నదిచూడాలి. రెండోటెస్టులో గిల్ గాయపడటం జట్టు మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. చూపుడు వేలుకు గాయం వల్ల ఆతడిస్థానంలో సర్ఫరాజ్‌ఖాన్ మైదానానికి వచ్చాడు. గాయంతీవ్రతపైనే ఆతడు ఆడేదీలేనిది తెలియాల్సి ఉంది. ఒక వేళ శ్రేయస్ అయ్యర్‌ణు పకనకనపెట్టాల్సి వస్తే జట్టులో సర్ఫరాజ్‌ను తీసుకునే అవకాశం ఉంది. అయితేప్రస్తుతం ఉన్న స్క్వాడ్‌లో అదనపు బ్యాటర్‌లేడు. స్పిన్ ఆల్‌రౌండర్ల విషయంలో ఇబ్బంది లేకపోయినా పేస్ విషయంలో జట్టు ఆందోళన చెందాల్సి న పరిస్థితి వచినచంది. తొలిటెస్టులో ఆకట్టుకోని సిరాజ్‌ను రెండో టెస్టులో పకనకనపెట్టారు. ఆతనిస్థానంలో వచ్చిన ముకేష్‌కుమార్ ధారాళంగా పరుగులిచ్చాడు. టెయిలెండర్ వికెట్‌తప్ప ఇంకేమీ రాలేదు. దీనితో బుమ్రాపైనే ఎక్కువ భారం పడుతోంది. అందువల్ల సిరాజ్ బదులు స్క్వాడ్‌లోకి వచ్చిన ఆవేశ్‌ఖాన్ కొనసాగుతాడా లేక పూర్తిగా కొత్త పేసర్లను తెస్తారా అన్నదిచూడాలి.

## టెస్ట్ ఛాంపియన్‌షిప్ పట్టికలో రెండోస్థానంలో భారత్

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ పాయింట్లపట్టికలో టీమిండియా రెండోస్థానానికి చేరింది. విశాఖలో ఇంగ్లండ్‌తోజరిగిన రెండో టెస్టులో ఘనవిజయం తర్వాత భారత్‌స్థానం మెరుగైంది. ఈవిజయంతో రోహిత్‌సేన డబ్ల్యుటిసిలో 52.77 పాయింట్లశాతంతో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌ను దాటేయడం విశేషం. ఈ మూడు జట్ల విన్నింగ్ పర్సంటేజ్ 50శాతంగా ఉంది. ఇంగ్లండ్‌తో రెండో టెస్టుకుముందు ఐదోస్థానంలో టీమిండియా ఉంటే ఇపుడు ఆస్ట్రేలియా తర్వాత రెండోస్థానంలో కొనసాగుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా డబ్ల్యుటిసి పాయింట్లలో విన్నింగ్ పర్సంటేజ్ 55శాతంగా ఉంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25లో ఆసీస్ ఇప్పటివరకూ పది మ్యాచ్‌లు ఆడగా ఆరుగెలిచి మూడు ఓడిపోయింది. మరొకిటి డ్రాగా ముగిస్తే 66 పాయింట్లతో 55శాతంతో మొదటిస్థానంలోనిలిచింది. రెండోస్థానంలోఉన్న టీమిండియా ఆరుమ్యాచ్‌ల్లో గెలిచి రెండు ఓడిపోయింది ఒకటి డ్రాగా ముగియగా మొత్తం 38 పాయింట్లు 52.77 శాతం విజయంతో రెండోస్థానంలో ఉంది. బంగ్లాదేశ్, న్యూజిలాండ్, దక్షిణానరఫికా అన్నీ కూడా రెండు మ్యాచ్‌లు చొప్పున ఆడి ఒకటి గెలిచి మరోటి ఓడిపోయాయి. 12 పాయింట్లు 50నశాతంతో వరుసగా 3,4,5 స్థానాల్లో నిలిచాయి. ఇక ఏడు మ్యాచ్‌లకు గాను మూడు గెలిచి మూడుఓడిపోయి ఒకటి డ్రాచేసుకున్న ఇంగ్లండ్ టీమ్ 21 పాయింట్లతో 25శాతంతో ఎనిమిదోస్థానంలో ఉండటం గమనార్హం. పాకిస్థాన్ ఆరు, వెస్టిండీస్ ఏడుస్థానాల్లో ఉండగా శ్రీలంక తొమ్మిదవ స్థానంలో ఉంది. వన్డేల్లో, టి20 క్రికెట్‌లో ప్రపంచకప్ ఉన్నట్లే టెస్ట్‌క్రికెట్‌లోకూడా అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్వహించే టోర్నీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్. టెస్ట్‌క్రికెట్‌లో దీనిని ప్రపంచకప్‌అనే భావిసానతరు. ఐసిసి 2019లో తొలిసారి ప్రయోగాత్మకంగా టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌కు శ్రీకారంచుడితే ఒక టీమ్ రెండేళ్లకాలంలో కొన్ని జట్లతో సిరీస్‌లు ఆడుతోంది. దీంతో సిరీస్ పాయింట్లను బట్టి టాప్ రెండు జట్లకు ఫైనల్ నిర్వహించి విజేతను నిర్ణయిస్తారు. మొదటి టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ 2021లో జరిగితే టీమిండియాపై గెలిచి న్యూజిలాండ్ తొలతిసారి డబ్లునయటిసి ఛాంపియన్‌గా నిలిచింది. 2021-23 రెండో టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌లోనూ భారత్‌ఫైనల్ చేరగా ఇక్కడ ఆసీస్ ఈసారి గదను దక్కించుకుంది. ఇపుడు 2023-25 సీజన్‌కుగాను వచ్చే ఏడాది టాప్ రెండు జట్లు ఫైనల్ ఆడతాయి. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో మిగతా మూడు మ్యాచ్‌ల్లో గెలిస్తే ఇండియా అగ్రస్థానానికి చేరే ఛాన్స్ ఉంది.



## రీఎంట్రీలో వినేశ్ ఫొగట్ గోల్డ్!

**న్యూఢిల్లీ:** భారత స్టార్‌రెజ్లర్ రెండుసార్లుప్రపంచ చాంపియన్‌షిప్‌లో కాంస్యపతక విజేత వినేశ్‌ఫొగట్ రీఎంట్రీలో బేష్ అనిపించింది. రాజస్థాన్‌లోని జైపూర్ వేదికగా అడ్‌హాక్‌క మిటీ నిర్వహిస్తున్న సీనియర్ నేషనల్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్స్‌లోపసిడిపతకం సాధించింది. ఈటోర్నీలో భాగంగా మహిళల 55కిలోల విభాగంలో ఆమె 4-0తేడాతో మధ్యప్రదేశ్‌కు చెందిన రెజ్లర్ జ్యోతిని ఓడించింది. 26 ఏళ్ల వినేశ్ రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్‌బోర్డు తరపున ప్రాతినిధ్యం వహిస్తోంది. ఆమె 16 నెలలపాటు రెజ్లింగ్‌కు దూరంగా ఉంది. గత ఏడాది భారత రెజ్లింగ్‌సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌పై లైంగిక ఆరోపణలపై ఆయన్ను పదవినుంచి తప్పించాలనిరాజీలేని పోరాటం చేసిన రెజ్లర్లకు వినేశ్‌కూడా మద్దతిచ్చింది. గత ఏడాది సెప్టెంబరు అక్టోబరు మధ్య జరిగిన ఆసియా క్రీడల్లో ఫొగట్ పాల్గొనలేదు. మోకాలి గాయం కారణంగా వినేశ్ 2023 ఆసియా నరకీడలనుంచి తప్పుకుంది. వినేశ్ చివరిసారిగా 2022లో బెల్‌గ్రేడ్ వేదికగా ముగిసిన ప్రపంచ ఛాంపియన్స్‌లో పాల్గొంది. ఆ తర్వాత బరిలోకి దిగడం ఇదేప్రథమం కావడం గమనార్హం.

# వెయ్యిమార్కు దాటేసిన ఎల్‌ఐసి!

**ముంబై, ఫిబ్రవరి 5:** ప్రభుత్వ రంగంలోని జీవితబీమాసంస్థ షేర్లు వారం ప్రారంభంలో భారీ ఎత్తున పెరిగాయి. తొమ్మిది శాతం వృద్ధిని సాధించి షేరు ధర వెయ్యిరూపాయలకు పెరిగింది. దేశీయ బీమా సంస్థ తాజా గా కొత్త స్కీంను కూడా ప్రకటించింది. మంగళవారం నుంచి అందుబాటులోకి ఉంటుందని, యూనిట్ లింక్డ్ స్కీం అని వెల్లడించింది. దేశీయ మార్కెట్‌కోసం ఈ ప్లాన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఎల్ఐసి స్టాక్ 8.81 శాతం పెరిగి రికార్డుస్థాయికి చేరుకుంది. సోమవారం ఒక్కరోజే 1027.85 రూపాయలుగా నడిచింది. స్టాక్‌ఇప్పటివరకూ ఈ ఏడాదిలో 18శాతం పెరిగింది. ఎల్ఐసిలో అమలుచేస్తున్న డిజిటల్ పరివర్తనం వల్లనే శరవేగంగా వృద్ధిని సాధిస్తోందని పెట్టుబడుల ఉపసంహరణశాఖ కార్యదర్శి తుహిన్ కాంత పాండే ప్రకటించారు. అసెట్‌మేనేజ్‌మెంట్‌లో



కూడా ఎల్ఐసి ఆస్తులపరంగా స్థిరంగా ఉందని లాభదాయక షేర్లుగా ఇన్వెస్టర్లు భావించేదిశగా ఎల్ఐసి గణనీయంగా కృషిచేస్తోందన్నారు. కొన్నిస్కీంలను నిలిపివేయడం, కొన్ని ఎక్కువ వృద్ధిఉన్నప్పటికీ వాటిని నిలిపివేయడం, మరికొన్ని రిటైల్ స్కీంలను ప్రకటించడం ద్వారా ఎల్ఐసి శరవేగంగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. ఎల్ఐసి ఈ వారంలోనే తన త్రైమాసిక ఫలితాలను వెల్లడించనున్నది. బోర్డు తాత్కాలిక డివిడెండ్‌కూడా అదే రోజు ప్రకటిస్తుంది. ఆర్థికఫలితాలు ఆర్థిక పరిపుష్టిపై ఎల్ఐసి ఇన్వెస్టర్ల కాల్ తీసుకోనుంది. అదేరోజు వివిధ ఫండ్ సంస్థలు, సంస్థాగత ఇన్వెస్టర్లు, బ్రోకరేజీ సంస్థలు కూడా ఈ గ్రూప్‌కాల్‌లో పాల్గొంటాయి. ఎల్ఐసిలో ఇటీవలే ఇద్దరు డైరెక్టర్లు సూపరాన్యుయేట్ అయ్యారు. వారిలో ఒకరు ప్రమీలా శేఖర్, మరొకరు మాలికా ప్రసాద్‌లున్నారని సంస్థ వెల్లడించింది. ఒక్కరోజులోనే ఎల్ఐసి షేర్లు తొమ్మిదిశాతం పెరగడంతో ఇన్వెస్టర్లలో ఉత్సాహం పెరిగింది. భారీ కొనుగోళ్లు జరిగాయి. సంస్థ ఆర్థికసుస్థిరత, నిర్వహణతీరుతెన్నులపై ట్రేడర్లలో విశ్వాసాన్ని చూరగొన్న ఎల్ఐసి ఈ దిశగా మరింతగా ఆర్థిక పరిపుష్టికోసం ప్రయత్నిస్తోంది. అంతేకాకుండా ప్రతినెలా కొన్ని కొత్తకొత్త ప్లాన్లు విడుదలచేస్తూ సామాన్య మధ్య తరగతికిసైతం అందుబాటులో ఉండేవిధంగా పథకాలను ప్రకటిస్తోంది. అందువల్లనే దేశీయ, విదేశీ ఇన్వెస్టర్లలో ఎల్ఐసి పట్ల ఆసక్తిపెరుగుతున్నట్లు అంచనా. శుక్రవారం కంపెనీ తన త్రైమాసిక ఆర్థికఫలితాలను ప్రకటించనున్న క్రమంలోషేర్లు భారీఎత్తున పెరగడంపై ఇన్వెస్టర్లలో జోష్ పెరిగింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 5:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, చివరికి అమ్మకాల ఒత్తిడితో ఆరంభ లాభాలను కోల్పోయాయి. రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను వెనక్కి లాగాయి. సెన్సెక్స్ 350కిపైగా పాయింట్లు కోల్పోగా, నిఫ్టీ 21,800 పాయింట్ల స్థాయిని కోల్పోయింది. ఉదయం 72,269.12 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్, రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొంది. ఇంట్రాడేలో 71,602.14-72,385.93 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 354.21 పాయింట్ల నష్టంతో 71,731.42 వద్ద ముగిసింది. నిఫ్టీ 82.10 పాయింట్లు పెరిగి 21,771.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.06గా ఉంది. సెన్సెక్స్ బజాజ్ ఫైనాన్స్, భారతీఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతి సుజుకి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టాటా మోటార్స్, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లోముగిసాయి. ఆసియా మార్కెట్లు చాలా వరకు నష్టాల్లోనే



ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 77.09డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, ఔన్సు బంగారం ధర 2039 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి కొత్త మైలురాయికి చేరింది. పబ్లిక్ ఇష్యూ తర్వాత కంపెనీ షేర్లు తొలిసారి రూ.1000 మార్క్‌కు చేరింది. ఓ దశలో 8.8 శాతం లాభంతో రూ.1028 కొత్త గరిష్టానికి చేరింది. చివరికి ఎన్ఎస్ఇలో 5.32శాతం లాభంతో రూ.995.75 వద్ద ముగిసింది. లిస్టింగ్‌కు వచ్చిన తర్వాత తొలిసారి ఎల్ఐసి, జనవరి 23న ఐపిఒ ధరను దాటింది. మరోవైపు పేటిఎం షేర్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగింది.



## 'జీ' విలీనంపై అంతర్జాతీయ ట్రిబ్యునల్‌కు సోనీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** తమతో విలీన ఒప్పందం రద్దు విషయంలో ఎన్‌సిఎల్‌టిని ఆశ్రయించకుండా జీ ఎంటర్‌టైన్‌మెంట్‌ను నిలువరించేందుకు సింగపూర్ మధ్యవర్తిత్వ కేంద్రం నిరాకరించడం తమను నిరాశ పరిచిందని సోనీ గ్రూప్ తెలిపింది. దీన్ని అంతర్జాతీయ ట్రిబ్యునల్‌లో సవాల్ చేస్తామని పేర్కొంది. ఈ విషయంలో తామే గెలుస్తామని విశ్వాసం వ్యక్తం చేసింది. ఒప్పందాన్ని రద్దుచేసుకునే హక్కు తమకు ఉందని, జీ ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి కూడా పరిహారం కోరతామని సోనీ చెప్పింది. జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్‌తో తమ భారత అనుబంధ సంస్థ కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ కుదుర్చుకున్న 10 బిలియన్ డాలర్ల అంటే సుమారు రూ.83వేల కోట్ల విలీన ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు జపాన్‌కు చెందిన సోనీ గ్రూప్ ప్రకటించిన విషయం విదితమే. ఈ ఒప్పందం రద్దుపై జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎన్‌సిఎల్‌టిని ఆశ్రయించింది. సోనీతో కుదిరిన ఒప్పందాన్ని పునరుద్ధరించేలా ఆదేశించాలని కోరింది. మరోవైపు విలీన ఒప్పందాన్ని సకాలంలో అమలు చేయడంలో జీగ్రూప్ విఫలమైందని సోనీ ఆరోపించింది. ఈ విషయంలో నిబంధనల ప్రకారం, పరిహారం కింద దాదాపు రూ.748.5 కోట్లు ఇప్పించాలని సింగపూర్ మధ్యవర్తిత్వ కేంద్రాన్ని ఆశ్రయించింది. ఎన్‌సిఎల్‌టికి వెళ్లకుండా జీ గ్రూప్‌ను నిలువరించాలని కోరింది. దీనిపై తీర్పు వెలువరించిన ఎస్ఐఎసి, ఈ అంశం తమ పరిధిలోకి రాదని తెలిపింది. ఆ సమయంలో ఎన్‌సిఎల్‌టిని ఆశ్రయించిన జీ ఒప్పందాన్ని అమలుచేయడంతోపాటు సోనీ కోరిన పరిహారాన్ని సవాల్ చేసింది. 'జీ'పిటిషన్‌ను స్వీకరించిన ఎన్‌సిఎల్‌టి సోనీకి నోటీసులు జారీ చేసింది. తిరిగిమార్చిలో దీనిపై విచారణ జరుపుతామని తెలిపింది.

## మెగాథెర్మ్ ఇండక్షన్ లిస్టింగ్ భేష్

**ముంబై, ఫిబ్రవరి 5:** మెగాథెర్మ్ ఇండక్షన్ కంపెనీ ఐపిఒ లిస్టింగ్ సోమవారం స్టాక్ మార్కెట్లో ప్రకంపనలు సృష్టించింది. స్టాక్ మార్కెట్లో జాబితా అయ్యే సమయంలో ఐపిఒ 83 శాతం ప్రీమియం రేటు రూ.198 వద్ద జాబితా చేయబడింది. లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు 5శాతం ఎగువ సర్క్యూట్‌కు చేరాయి. లిస్టింగ్ తర్వాత స్టాక్ మరింతగా పెరిగి రూ.207.90 రేటును అందుకుంది. వాస్తవానికి కంపెనీ తన ఐపిఒ కోసం ఇష్యూ ధరను రూ.100నుంచి రూ.108గా నిర్ణయించిన విషయం విదితమే. కంపెనీ షేర్లలో పెట్టుబడి పెట్టేందుకు చివరి అవకాశం జనవరి 25-31 వరకు కంపెనీ అందించింది. ఐపిఒ తన మూడు రోజుల సబ్‌స్క్రిప్షన్ సమయంలో 250 కంటే ఎక్కువ సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమైన చివరి రోజు ఐపిఒ 196.11 రెట్లు సబ్‌స్క్రయిబ్ చేయబడింది. రిటైల్ విభాగం రోజులో 200 కంటే ఎక్కువ సార్లు సభ్యత్వాన్ని పొందింది. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా మార్కెట్ల నుంచి రూ.53.91 కోట్లను విజయవంతంగా సమీకరించింది. ఇందుకోసం కంపెనీ మొత్తంగా 49.92 లక్షల తాజా షేర్లను జారీచేసింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఈ ఎస్ఎంఇ ఐపిఒలో పాల్గొనాలంటే లాట్




పరిమాణాన్ని 1200 షేర్లుగా కంపెనీ నిర్ణయించింది. గత ఆర్థిక సంవత్సరం కంపెనీ నికర లాభం రూ.1,400.41 కోట్లుగా నమోదైంది. కంపెనీ ఆదాయం గణనీయమైన వృద్ధిని సాధించింది.

## ఆర్‌బిఐ గవర్నర్‌గా రాజన్ విఫలం: కేంద్ర ఆర్థిక మంత్రి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ రాజకీయాల్లోకి వస్తున్నారంటూ ఇటీవలప్రచారం జరిగింది. ఓ పార్టీ తరపున ఎంపీగా పోటీచేస్తున్నారని మీడియాలో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి. సెంట్రల్ బ్యాంకు గవర్నర్‌గా తన బాధ్యతలను నిర్వర్తించడంలో రాఘురామ్ రాజన్ విఫలమయ్యారని నిర్మలా సీతారామన్ తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో దేశ బ్యాంకింగ్ వ్యవస్థ సంక్షోభంలో పడిందన్నారు. ఓ పక్క బ్యాంకులు ఇబ్బందుల్లో ఉంటే, ఆ సమయంలో నియంత్రణ సంస్థ ఆర్‌బిఐ పక్క చూపు చూసినట్లు పేర్కొన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను గాడిలో పెట్టడంపై ఆయన శ్రద్ధ చూపలేద న్నారు. రాజన్ బ్యాంకింగ్ రంగంపై కాకుండా మరెక్కడో దృష్టిపెట్టారని ఆర్థిక మంత్రి ఆరోపించారు. బాహ్య ఒత్తిడిని ఎదుర్కొనేందుకు బ్యాంకులు కృషి చేస్తున్నాయని, ఈ విషయంలో వాటిని గైడ్ చేస్తూ నిబంధనల గురించి తెలియ చేయాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు. ఇది చేయడంలో ఆయన విఫలమయ్యారంటూ ఓ ప్రైవేట్ ఛానెల్‌తో జరిగిన ఇంట రాక్షన్‌లో చెప్పుకొచ్చారు. ఆయన మాట్లాడే ప్రతిసారీ ఆర్థికవేత్తగానా లేదా టోపీధరించిన రాజకీయ నాయకుడిగా మాట్లాడుతున్నారా అనేది మొదట స్పష్టం చేయాలన్నారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే 9 నుంచి



10శాతంవృద్ధిని లక్ష్యంగాపెట్టుకోవాలని రఘురామ్‌రాజన్ కొద్ది రోజుల క్రితంసూచించారు. దానిపై నిర్మలా సీతారామన్ ఇలా కౌంటర్ ఇచ్చినట్లు ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.

# వాణిజ్యం

## పేటిఎం షేర్లలో భారీ పతనం

**ముంబై, ఫిబ్రవరి 5:** పేటిఎం షేర్ రోజురోజుకు దారుణంగా పడిపోతుంది. వరుసగా నాలుగు రోజుల్లో దాదాపు 45శాతం నష్టాలపాలయింది. ఒక్కరోజే 10శాతం కంపెనీ షేర్లు నష్టపోయాయి. ఈ రోజు 48.70పాయింట్లు నష్టపోయి ప్రస్తుతం షేర్ ధర రూ.438.50 వద్దకు చేరింది. ఐదురోజులకింద ఈధర రూ.760.65గా ఉండేది. వినియోగదారుల నుంచి డిపాజిట్లు స్వీకరించకుండా పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఆంక్షలు విధించిన విషయం విదితమే. 'పేటిఎం పేమెంట్స్ బ్యాంకు 2024 ఫిబ్రవరి 29 తర్వాత నుంచి డిపాజిట్లను స్వీకరించకూడదు. వినియోగదార్ల ఖాతాలు, ప్రీపెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్‌లు, వాలెట్‌లు, ఫాస్ట్‌ట్యాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డులు తదితరాల్లో క్రెడిట్ లావాదేవీలు లేదా టాప్‌అప్‌లు కూడా అప్పటి నుంచి చేయకూడదు' అని ఆర్‌బిఐ తెలిపింది. పిపిబిఎల్ నిర్ణయం తీసుకుంది. సంస్థ కొన్ని నిబంధనలు ఉల్లంఘించిందని, పర్యవేక్షణ లోపాలు ఉన్నాయని ఆడిట్‌లో తేలినందునే ఆర్‌బిఐ చర్యలు చేపట్టినట్లు తెలిసింది.

## ఎయిర్‌టెల్ లాభాలు రూ.2442 కోట్లు

**ముంబయి, ఫిబ్రవరి 5:** ప్రైవేటు టెలికాం సంస్థ భారతి ఎయిర్‌టెల్ మూడోత్రైమాసికంలో నికర లాభాలు 54శాతం పెరిగి 2442 కోట్లకు చేరాయి. సగటు వినియోగదారుడు నెలకు ఎయిర్‌టెల్‌పై 208 వరకూ ఖర్చుచేస్తున్నట్లు తెలుస్తోంది. ఎయిర్‌టెల్ రాబడులు కూడా ఆరు శాతం పెరిగి 37,900కోట్లకు చేరాయి. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో 1588 కోట్లు సాధించిన లాభాలు ఈసారి 2442 కోట్లకు పెరిగాయి. అలాగే రాబడులుకూడా 35,804కోట్లనుంచి 37,900 కోట్ల రూపాయలకు పెరిగాయి. రాబడులపరంగా కొంతమేర ఆఫ్రికా ఖండంలోని దేశాల్లో కరెన్సీ మార్పుల వల్ల కూడా కొంత ప్రభావితం అయినట్లు కంపెనీ వివరించింది. బిఎస్ఇలో ఎయిర్‌టెల్ షేర్లు మూడుశాతం దిగువన అంటే 1113.1 రూపాయలుగా ట్రేడ్ అయ్యాయి. మొత్తంగా చూస్తే కంపెనీ నికర రుణం 1.42 లక్షల కోట్లకు తగ్గింది. అంతకు ముందు ఏడాది ఇదే కాలంలో 1.54 లక్షల కోట్లుగా ఉంది. భారత్ ఎయిర్‌టెల్ రాబడులు 11.4శాతం పెరిగి 27,811 కోట్లుగా ఉన్నట్లు కంపెనీ వివరించింది. ఇప్పటి వరకూ తమకు 34.56 కోట్ల మంది కస్టమర్లు ఉండగా 4జి, 5జి డేటా కస్టమర్లు 24.5కోట్లకు పెరిగారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.